
డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ
"డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" పరిధిలో
క్రొత్తగా మరో 809 వైద్య చికిత్సలు..!
ఇప్పటికే ఉన్న 2,446 చికిత్సలతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా
ఇక నుండి 3,255 చికిత్సలకు ఉచితంగా వైద్యం..!
నిన్ననే లాంఛనంగా ప్రారంభించిన
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ
మన ప్రభుత్వం అధికారంలోకి
వచ్చిన తర్వాత గత ప్రభుత్వ
బకాయిలు రూ. 680 కోట్లతో కలిపి
ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు
కేవలం 3 ఏళ్లలోనే
రూ. 7,338 కోట్లు చెల్లించింది..!



epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 268, పేజీలు : 12 వెల : 6.50


పేదవాడికి కూడా పెద్ద వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న తపనతో ఇప్పటికే వైద్య రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన జగనన్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య సేవల్లో వేస్తున్న మరో ముందడుగు..

"డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" పరిధిలో క్రొత్తగా మరో 809 వైద్య చికిత్సలు..!

ఇప్పటికే ఉన్న 2,446 చికిత్సలతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా

# ఇక నుండి 3,255 చికిత్సలకు ఉచితంగా వైద్యం..!

నిన్ననే లాంఛనంగా ప్రారంభించిన గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

# డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

పేదవాడికి కూడా పెద్ద వైద్యం..

104 కాల్ సెంటర్ ద్వారా ఆరోగ్యశ్రీ పూర్తి సమాచారం అందుబాటులో..

- వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన అన్ని చికిత్సలు డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చేట్లుగా తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్న జగనన్న ప్రభుత్వం..
- వార్షిక ఆదాయ పరిమితి 5 లక్షలకు పెంపుతో రాష్ట్రంలోని దాదాపు 95 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ సేవలు.. 1,41,23,843 కుటుంబాలకు లబ్ధి జరుగుతోంది...
- దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి కరోనా, బ్లాక్ ఫంగస్, మిస్-సి వంటి జబ్బులు..
- అన్ని రకాల క్యాన్సర్లూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి.. పరిమితి లేకుండా ఎంత ఖర్చైనా ఉచితంగానే చికిత్స..



- దాదాపు 12 లక్షలకు పైగా ఖర్చయ్యే బై లేటరల్ కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఆధునిక సర్జరీలు కూడా పూర్తి ఉచితంగా..
- ఆసుపత్రుల్లో జవాబుదారీతనం పెంచేలా ఆరోగ్యశ్రీ చికిత్స అనంతరం పేషెంట్ డిశ్చార్జ్ సమయంలో ఆసుపత్రుల్లో వారికి అందిన సేవల నాణ్యతపై ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాతనే ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులు..
- రోగులకు సాధికారత కల్పిస్తూ, ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులను రోగుల ఖాతాల్లో జమ చేసి వారి ఖాతాల నుండి నేరుగా ఆసుపత్రులకు చెల్లించే ఏర్పాటు..

**వైఎస్సార్ ఆరోగ్య ఆసరా :** దేశంలో ఎక్కడా లేని విధంగా "ఆరోగ్యశ్రీ"లో చికిత్స తీసుకొని ఇంటికి వెళ్లిన తర్వాత సైతం వారు పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" ద్వారా రోజుకు రూ. 225ల చొప్పున నెలకు రూ. 5,000 లు, రెండు నెలలైతే రూ.10,000లు అలా ఎన్ని రోజులైనా డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్య ఆసరా భృతి అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన జగనన్న ప్రభుత్వం. ఇప్పటివరకు 13,09,344 మందికి రూ. 821.49 కోట్ల భృతి అందజేసిన జగనన్న ప్రభుత్వం..

పేదవారికి కూడా ఆధునిక వైద్యం ఉచితంగా అందించాలన్న సమున్నత లక్ష్యంతో.. 2007లో మహా నేత, దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆయన మానస పుత్రిక "ఆరోగ్యశ్రీ" పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పరిస్థితిని చక్కదిద్ది "ఆరోగ్యశ్రీ"ని పునరుజ్జీవింప చేయడంతో పాటు 3,255 చికిత్సలను "ఆరోగ్యశ్రీ"లో చేర్చి, "ఆరోగ్య ఆసరా" ను కూడా దానికి జత చేస్తూ పేదలకు ఆపన్నహస్తం అందిస్తోంది..

## తేడా గమనించండి..

### గత ప్రభుత్వం..

1. గతంలో అరకొరగా ఆరోగ్యశ్రీ సేవలు.. అవీ సమయానికి ఆసుపత్రులకు డబ్బులు ఇవ్వక నీరుగార్చే కార్యక్రమం.. ఆరోగ్య ఆసరా లాంటి పథకం లేనేలేదు.. ఆరోగ్యశ్రీ,104,108 పథకాలకు చేసిన వ్యయం ఏడాదికి సగటున కేవలం రూ.1,100 కోట్లు మాత్రమే..
2. కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ.. రోజుల తరబడి నిరీక్షణ..
3. పేదవారికేదైనా పెద్ద జబ్బు వస్తే అటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందక, ఇటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేక, ప్రాణం మీదకొస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి..!! పేరుకు 919 ఆసుపత్రుల్లో 1059 వైద్య చికిత్సలకు ఆరోగ్యశ్రీ అందిస్తున్నామని చెప్పినా, అందించిన సేవలు అతి స్వల్పం..
4. నెట్ వర్క్ ఆసుపత్రులకు నెలల తరబడి బిల్లులు చెల్లించక పోవడంతో ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం అందించేందుకు ఆసుపత్రుల నిరాసక్తత.. గత ప్రభుత్వం నెట్‌వర్క్ ఆసుపత్రులకు సంవత్సరం పైగా చెల్లించకుండా పెట్టిన బకాయిలు 2019 నాటికి రూ. 680 కోట్లు..
5. శిథిలావస్థలో ఆస్పత్రి భవనాలు.. పాడైపోయిన వైద్య పరికరాలు.. కొత్త ఆస్పత్రుల ఊసే లేదు.. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు లేక కునారిల్లిన వైద్య వ్యవస్థ..
6. నాసిరకం మందులు.. అవి కూడా అరకొరగానే ఆస్పత్రుల్లో అందుబాటు..
7. అతి స్వల్పంగా, అదీ అతి కొద్దిమొత్తంలో ఆరోగ్య పెన్షన్లు.. అవీ తమ వారికే.. అందులోనూ వివక్ష, లంచాలు, పారదర్శకత లేమి..
8. వైద్య శాఖలో విపరీతంగా ఖాళీలు..
9. అతి స్వల్పంగా అంబులెన్స్ సేవలు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్నా గంటల తరబడి అంబులెన్స్ కోసం వేచి ఉండాల్సిన దుస్థితి..
10. గతంలో ఏ చిన్న జబ్బు వచ్చినా వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు సైతం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ కి వెళ్లాల్సిన దుస్థితి.. తీరా అక్కడికి వెళితే డాక్టర్లు అందుబాటులో ఉంటారో లేదో తెలియని దిక్కుమాలిన స్థితి..

### మన ప్రభుత్వం..

1. వార్షిక ఆదాయ పరిమితి 5 లక్షలకు పెంపుతో రాష్ట్రంలోని దాదాపు 95 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ సేవలు.. 1,41,23,843 కుటుంబాలకు లబ్ధి.. మన ప్రభుత్వం "డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ"కి రూ. 2,900 కోట్లు, "డా. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా"కు రూ. 400 కోట్లు, 104, 108 కు రూ. 300 కోట్లు కలిపి **ఏడాదికి చేస్తున్న ఖర్చు రూ. 3,600 కోట్లు.. అంటే గత ప్రభుత్వం ఏడాదికి చేసిన ఖర్చుకు దాదాపు 3 రెట్లు అధికం..!**
2. దరఖాస్తు చేసుకున్న 20 రోజుల లోపే లబ్ధిదారుల గడప వద్దనే గ్రామ/వార్డు సచివాలయాలు, వాలంటీర్లు, ఏఎన్ఎంల ద్వారా క్యూఆర్ కోడ్ తో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు..
3. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా **2,228 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 3,255 చికిత్సలకు ఉచితంగా వైద్యం..** రూ.1,000 ఖర్చు దాటిన అన్ని చికిత్సలు ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకువచ్చేలా చురుగ్గా చర్యలు.. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలలోని 202 కార్పొరేట్ ఆసుపత్రులలో, 17 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఉచిత చికిత్సలు అందుబాటులో..
4. క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపు.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ బకాయిలు రూ. 680 కోట్లతో కలిపి **కేవలం 3 ఏళ్లలోనే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ. 7,338 కోట్లు** చెల్లించింది..!
5. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చే **'నాడు-నేడు'** పథకంలో భాగంగా రాష్ట్రంలోని గ్రామ /వార్డు సచివాలయాల పరిధిలో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు / 560 అర్బన్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం, 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 53 ఏరియా ఆసుపత్రులు, 12 జిల్లా ఆసుపత్రులు, 175 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి.. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఉండేలా, కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం.. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు.. కొత్తగా మూడు క్యాన్సర్, ఒక కిడ్నీ స్పెషాలిటీ ఆసుపత్రులు.. ITDA పరిధిలో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం..
6. **అన్ని మందులు WHO/GMP ప్రమాణాలు కలిగినవి మాత్రమే** ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండేటట్లు చర్యలు..
7. లెప్రసీ, పక్షవాతం, డయాలసిస్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. 3,000/- నుండి రూ.10,000/- వరకు పెన్షన్లు.. పారదర్శకంగా, లంచాలు, వివక్షకు తావులేకుండా అర్హులైన అందరికీ ప్రతి నెల మొదటి తారీఖునే ఠంఛనుగా వాలంటీర్ల ద్వారా పెన్షన్లు..
8. ఇప్పటికే **46,530 పోస్టుల్లో వైద్య సిబ్బంది నియామకం..** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ ఒక్కపోస్టూ ఖాళీగా ఉండకూడదన్న తపనతో అక్కడక్కడా మిగిలిపోయిన కొన్ని ఖాళీల భర్తీకి కూడా ఇటీవలే వాక్-ఇన్- ఇంటర్వ్యూలు నిర్వహించి 329 మంది స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ వైద్యులను నియమించాం.. నిరంతర వాక్-ఇన్- ఇంటర్వ్యూల ద్వారా మిగిలిపోయిన ఆ అతి కొన్ని ఖాళీల భర్తీకి చురుగ్గా చర్యలు..

   మన ప్రభుత్వం వైద్యరంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, వైద్య సిబ్బంది, స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల నియామకాల కారణంగా **2019 నాటికి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న 970 పీజీ సీట్లకు అదనంగా మరో 953 సీట్లు అందుబాటులో..** దాదాపు రెట్టింపు కానున్న సీట్ల సంఖ్య..
9. తీవ్ర నిర్లక్ష్యానికి గురైన 104 మరియు 108 సర్వీసుల విభాగాలకు జీవం పోస్తూ అధునాతన వసతులతో కొత్తగా 1128 వాహనాలు.. అధునాతన వసతులతో పూర్తి ఎయిర్ కండిషన్‌తో కొత్తగా 500 డా॥ వైఎస్సార్ తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాలు..
10. మన ప్రభుత్వంలో మన గ్రామంలోనే వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, మన గడప వద్దనే వైద్యం అందేలా **ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్..** ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు.. ఉగాది నుండి పూర్తి స్థాయిలో..

**ఇది ప్రాణం విలువ తెలిసిన నాయకత్వం.. ఇది బ్రతికించే ప్రభుత్వం..**

శ్రీమతి విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాలో పాదయాత్ర సందర్భంగా లంబాడా నాయకులతో భేటీ అయిన రాహుల్

# అన్ని వర్గాల ఐక్యతతోనే దేశ వికాసం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు28:** దేశ వికాసం కోసం అన్ని వర్గాలు ఐక్యత ద్వారా చారిత్ర పాత్రను పోషించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని కేంద్ర జౌళి, పరిశ్రమలు, వాణిజ్య, పౌరసరఫరాలు శాఖల మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. అన్ని వర్గాలు, అన్ని జాతులు ఐక్యతను చాటుతూ దేశాన్ని మరింత పటిష్ఠం చేయాలని పిలుపునిచ్చారు. దేశం ఎప్పటికైనా వందశాతం విశ్వగురు అని పేర్కొన్నారు. ఆల్ భారత వైశ్ మహా సమ్మేళన్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ హోటల్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన దివాలీ మిలన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత వైశ్ సమ్మాజ్ జాతీయ అధ్యక్షుడు,మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార వర్గాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దేశంలోని 50శాతం ప్రజలకు కౌశాలయ సమస్య ఉందని, 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆ సమస్యను తీర్చేందుకు 12 కోట్ల కౌశాలయాలను నిర్మించి చేశామని చెప్పారు.ఇప్పుడున్న యువతరం దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రధాని నరేంద్రమోదీ దేశ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తీరు ఎంతో అభినందనీయమన్నారు.

**కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం వల్లే భారత్ వెలుగుల విస్తరణ: డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ**

కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఉన్నందు వల్లే భారత్ వెలుగులు విస్తరిస్తున్నాయని అఖిల భారత వైశ్ సమ్మాజ్ జాతీయ అధ్యక్షుడు,మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ పేర్కొన్నారు. దేశ ఐక్యతను పెంపొందించేందుకు కేంద్రం చేస్తున్న యత్నాలు అభినందనీయమన్నారు. నరేంద్రమోదీ నాయకత్వం తీరు ఎంతో దీర్ఘదృష్టిగా ఉందని, వచ్చే ఎన్నికల్లో 440 సీట్లు సాధించడం ద్వారా బలమైన కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని మరిన్ని చారిత్రక నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వైశ్ సమాజాన్ని రాజకీయంగా కూడా ప్రోత్సహించాలని కోరారు. దేశాన్ని ఎంతో ప్రేమించే వైశ్ సమాజానికి ఎంతో ఆదరణ ఉంటుందని, వారు చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అందరితోనూ బాగుంటారని పేర్కొన్నారు. భారత్ అఖండ భారత్ కావాలని వైశ్ సమాజం కోరుకుంటోందని, దేశానికి పాకిస్తాన్, చైనా సృష్టించే సమస్యలను ఎదుర్కోవడం క్షణాల్లో పని చెప్పారు. ఈ మిలన్ కార్యక్రమ నిర్వాహకులు అల భారత వైశ్ మహా సమ్మేళన్ అగ్ర నాయకులు గోపాల్‌మోర్,భద్రి విశాల్ బన్సల్ అధ్యక్షత వహించగా, సురేష్ కుమార్ అగర్వాల్ సమన్వయం చేశారు.

# పాదయాత్రపై హైకోర్టులో ముగిసిన విచారణ: తీర్పు రిజర్వు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతుల అరసవల్లికి పాదయాత్రకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై ఏపీ హైకోర్టులో విచారణ ముగిసింది. రైతులు,ప్రభుత్వ తరుపు న్యాయవాదుల వాదన విన్న తరువాత శుక్రవారం ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.పాదయాత్రలో 600ల మందే పాల్గొంటామని విచారణ సందర్భంగా రైతుల తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.మధ్యలో ఎవరైనా వైదొలిగితే, ఇతరులను అనుమతించాలని కోరారు. మధ్యలో వచ్చే వారి వివరాలను పోలీసులకు అందిస్తామని తెలిపారు.సంఘీభావం తెలిపేందుకు వచ్చే వారు పాదయాత్రకు ముందు,వెనుక ఉండేలా అనుమతించాలని విజ్ఞప్తి చేసారు.హైకోర్టు నిబంధనలను రైతులు పాటించడం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తన వాదనలు విన్పించారు.గుర్తింపు కార్డులు చూపాలని పోలీసులు వారిని కోరారని తెలిపారు.హైకోర్టు ఆదేశాలను అనుసరించి మాత్రమే పోలీసులు వ్యవహరించారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు.పాదయాత్రకు సంబంధించిన అంశాలను పెట్టి రాజకీయపరమైన నినాదాలు చేస్తున్నారన్నారు.ఇరు పక్షాల వాదన విన్న తరువాత హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసినట్లు ప్రకటించింది.

# ఆరోగ్యశ్రీలోకి మరిన్ని చికిత్సలు

≫ అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. రూ.16000 కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ పైలెట్‌ప్రాజెక్ట్‌గా అమలు చేస్తునా న్నమన్నారు.వచ్చే మార్చి నాటికి రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. విలేజీ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు. గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచామన్నారు.నాకే కాదు,ప్రధాని స్థానంలో ఉన్న వారు సైతం మన ప్రభుత్వాస్పత్రికి వస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతానన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ప్రభుత్వాస్పత్రికి వెళ్ళవచ్చునన్నారు. ఇప్పుడున్న ఎన్‌ఈబీఎల్ ల్యాబులు నాలుగు నుంచి ఆరుకు పెంచామన్నారు,.మూడు ప్రాంతీయ డ్రగ్ స్టోర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసామన్నారు. ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉనా న్నయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు.కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి, వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదువేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారరా ష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలతో కలిపి మొత ్తం 27 మెడికల్ కాలేజీల్లోను క్యాన్సర్ నివారణరు రెండేసీ చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు. వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాలన్నారు.ు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు,ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు,నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు.ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు.సహజ ప్రసవమైనా,సిజేరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ సమీక్షా సమావేశానికి వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు,ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్,ఏపీ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ అండ్ ఎండీ డి,మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్, వైద్యఆరోగ్య శాఖ డీజీ డ్రగ్స్ రవిశంకర్ తదితరులు

# విశాఖలో టెన్షన్..టెన్షన్

≫ అనుమతించడంలేదు. అదే సమయంలో విశాఖలోని తెదేపా కార్యాలయంతో పాటు ఆ పార్టీ నేతల ఇళ్ల వద్ద నిఘా పెంచారు. నేతలు బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. పెద్దఎత్తున పోలీసులతో ఆయా నేతల ఇళ్ల వద్ద పహారా కాస్తున్నారు. తెదేపా కార్యాలయం వద్ద 100 మందికిపైగా పోలీసులను మోహరించారు. కార్యాలయం ముందు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలపై ఆంక్షలు విధించారు. అవసరమైతే అరెస్ట్‌లకు 3 భారీ వాహనాలను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ రామారావు, తెదేపా నేత పల్లా శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పలువురు తెదేపా కార్పొరేటర్లు గృహ నిర్బంధంలో ఉన్నారు. తెలుగుదేశం నాయకుడు బండారు అప్పలనాయుడును పోలీసులు స్టేషన్‌కు తరలించారు. మేనత్త ఆస్పత్రిలో ఉందని చెప్పినా వినకుండా తీసుకెళ్లారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత, భైరెడ్డి పోతన్నరెడ్డి తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.



శుక్రవారం లడాఖ్‌లో 75 బిఆర్‌ఒ ప్రాజెక్టుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# అధికార భాషాసంఘం అధ్యక్షునిగా పి.విజయబాబు

≫ఇటీవల యార్ల గడ్డ లక్ష్మీప్రసాద్ అధికార భాషా సంఘానికి రాజీనామా చేసారు.దాంతో ఈ పదవిలో నందమూరి లక్ష్మీపార్వతిని నియమిస్తున్నారనే ప్రచారం జరిగింది.అయితే సీఎం జగన్ అనుహ్యంగా విజయబాబును అధికార భాషాసంఘ అధ్యక్షునిగా నియమించారు.ఆయన నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతి వ్యవహారాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ్ ఉత్తర్వులు జారీ చేసారు. విజయబాబుకు విద్యార్థి దశనుంచి రాజకీయ నేపథ్యం ఉంది. విజయవాడలో ఆయన విద్యార్థి దశలో ఎన్ఎస్‌యుఐ నాయకునిగా మంచి గుర్తింపును పొందారు.

# వచ్చే 12న శంకుస్థాపన

≫శ్రీకారం చుట్టారని, నేడు ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పూర్తి సామర్థ్యంతో దాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. అరగుండు గంజాయి పాత్రుడు గొలుసులు తెంపుకుని మళ్లీ మొరుగుతున్నాడని మండిపడ్డారు. తెలుగు దొంగల పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లక్ష కోట్ల భూ ఆక్రమణలు జరిగాయని అన్న అయ్యన్న దమ్ముంటే వాటి సంగతి బయటపెట్టాలని డిమాండ్ చేశారు.అయ్యన్న పిచ్చి కూతలే నిన్ను ఓడించాయని అయినా సిగ్గు రాలేదని అయ్యన్న పాత్రుడుపై మండిపడ్డారు. కాకినాడలో ఐఐఎఫ్టీ తాత్కాలిక క్యాంపస్ ప్రారంభించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. క్యాంపస్ శాశ్వత భవనం యుద్ధ ప్రాతిపదికన పూర్తి తగినంత నిధులుతక్షణమే కేటాయించాలని కోరారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు

≫ విఆర్ఒ సర్టిఫికెట్ ఆధారంగానే 6 కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేయడంతో కలెక్టర్ విఆర్ఒ పీరయ్యను సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేసి ప్రస్తుతం కడప, అన్నమయ్య జిల్లాల్లో పనిచేస్తున్న ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లపై జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజికి నివేదిక పంపినట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రభుత్వ భూములను ఆక్రమించడమే కాకుండా తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయడంపై జిల్లా యంత్రాంగం సీరియస్‌గా వ్యవహరిస్తోంది.

## వారం - వర్జ్యం

**29-10-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
చవితి ఉ.09-57; జ్యేష్ఠ ఉ.11-37
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:28/10/22 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:158 | DAY - KUIL SERIES Dr No:158 |
| 1st Prize Rs.100000/- 259186 | 1st Prize Rs.100000/- 553623 |
| 2nd Prize Rs.7000/- 86740 | 2nd Prize Rs.7000/- 98166 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36728 53396 56401 61670 63270 | 07945 14369 17662 20435 21349 |
| 64334 71847 74575 78069 94424 | 21579 49582 65827 76021 82387 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0365 1524 2738 4185 4779 5039 5887 | 0299 0556 0930 1198 3269 6014 6234 |
| 5938 6086 9046 | 7495 8056 8835 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1186 1255 2259 2397 2427 3400 5396 | 2672 2880 3519 4228 5221 6093 6949 |
| 7676 7755 8757 | 7771 8382 9316 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1530 2611 4088 5847 6857 8333 | 0014 1052 2660 4075 5762 7200 9271 |
| 0046 1633 2786 4110 5906 6863 8623 | 0103 1081 2845 4191 5830 7316 9411 |
| 0251 1826 2822 4127 5928 6875 8712 | 0177 1333 2890 4364 6011 7597 9482 |
| 0344 1840 2969 4314 6144 7072 8764 | 0226 1346 2991 4530 6051 7641 9680 |
| 0469 1870 2979 4319 6180 7074 8840 | 0335 1613 3214 4557 6103 7687 9734 |
| 0472 1941 3073 4341 6229 7148 8873 | 0410 1637 3409 4619 6308 7763 9745 |
| 0576 1947 3187 4639 6335 7266 9121 | 0411 1738 3435 4690 6374 7846 9759 |
| 0705 1968 3188 4981 6422 7444 9432 | 0446 1746 3511 4809 6409 7858 9826 |
| 0870 2131 3242 5119 6431 7672 9479 | 0468 2093 3602 4884 6444 8602 9834 |
| 0953 2205 3568 5267 6434 7724 9770 | 0635 2148 3675 4921 6717 8716 9946 |
| 1235 2339 3588 5352 6613 7810 | 0756 2214 3746 4952 6810 8736 |
| 1277 2370 3645 5519 6626 8036 | 0791 2236 3782 5328 6820 8849 |
| 1430 2425 3788 5624 6632 8148 | 0817 2307 3881 5345 6844 9002 |
| 1443 2484 3921 5742 6671 8250 | 0873 2363 3903 5424 7018 9025 |
| 1455 2517 3963 5760 6702 8255 | 1001 2394 3963 5727 7121 9166 |

| ROSA DEER GOLD FRIDAY DrawDate on:28/10/22 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:158 | DAY - DEER SERIES Dr No:158 |
| 1st Prize Rs.100000/- 819549 | 1st Prize Rs.100000/- 689994 |
| 2nd Prize Rs.7000/- 50586 | 2nd Prize Rs.7000/- 95318 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11660 23624 25633 49904 59655 | 16545 23952 38601 39284 44180 |
| 60937 69674 79826 79971 85810 | 46979 62597 65115 77619 94432 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0279 0850 3204 3259 3813 3892 7148 | 1169 1183 2719 2825 3569 3988 4681 |
| 7358 8611 9697 | 4993 6780 7015 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0801 1176 1778 2117 2173 3069 3798 | 0145 0883 1990 3231 3810 4001 6354 |
| 7231 8280 9403 | 6829 7231 7578 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0320 1865 3252 4451 5994 8111 9217 | 0014 1575 3764 4855 6982 8081 9389 |
| 0610 1885 3309 4600 6134 8139 9348 | 0069 1833 3778 4886 7001 8136 9430 |
| 0740 1987 3381 4792 6151 8186 9472 | 0091 1954 4137 4994 7134 8295 9488 |
| 0863 2122 3516 4866 6169 8243 9700 | 0164 1974 4226 5489 7197 8466 9606 |
| 1232 2130 3536 4911 6431 8258 9811 | 0191 2097 4264 5491 7503 8570 9678 |
| 1266 2172 3550 5057 6839 8419 9874 | 0527 2413 4305 5566 7515 8654 9709 |
| 1321 2209 3573 5117 6850 8468 9880 | 0664 2486 4352 5620 7571 8940 9723 |
| 1329 2295 3574 5268 6948 8496 9897 | 0887 2561 4365 5743 7605 8947 9764 |
| 1344 2409 3615 5298 7432 8554 9983 | 0911 2638 4485 6020 7666 8976 9932 |
| 1372 2634 3702 5351 7475 8666 9990 | 1097 2696 4513 6333 7712 9011 9968 |
| 1381 2637 4013 5383 7488 8813 | 1209 2867 4523 6423 7789 9233 |
| 1403 2694 4032 5521 7590 8956 | 1213 3014 4538 6548 7881 9239 |
| 1462 2718 4083 5590 7656 9096 | 1226 3038 4738 6552 7985 9354 |
| 1534 2921 4356 5726 7853 9110 | 1289 3425 4790 6822 7992 9372 |
| 1810 3209 4364 5858 7899 9202 | 1453 3575 4820 6916 7996 9377 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:28/10/22 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:158 | DAY - VAIRAM SERIES Dr No:17 |
| 1st Prize Rs.100000/- 485317 | 1st Prize Rs.50000/- 358462 |
| 2nd Prize Rs.7000/- 56963 | 2nd Prize Rs.7000/- 03279 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13121 24901 25823 28964 35607 | 29391 35905 39290 45605 49122 |
| 39890 74092 78853 84303 98590 | 54032 61950 63242 66766 83909 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0798 0834 1779 2636 6465 7329 7585 | 0173 0878 1735 3801 4744 4791 6537 |
| 8522 9214 9605 | 7172 7561 9149 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0091 1033 1129 2031 2664 3849 5194 | 0256 0497 4133 5359 6261 6375 7484 |
| 6955 7779 9904 | 7862 8832 9757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 0970 1848 4444 5955 7245 8982 | 0220 2067 3537 5649 6945 7815 9096 |
| 0133 1029 2057 4502 5996 7356 9089 | 0235 2285 3555 5772 6992 7851 9103 |
| 0179 1277 2464 4620 6009 7463 9272 | 0238 2682 3620 5940 7014 8008 9314 |
| 0217 1288 2963 4832 6046 7593 9278 | 0314 2740 3767 5992 7044 8033 9326 |
| 0308 1356 3070 4856 6138 7594 9292 | 0689 2797 3803 6049 7156 8117 9420 |
| 0408 1371 3118 4933 6372 7816 9369 | 0717 2885 3836 6129 7244 8184 9489 |
| 0414 1389 3134 5174 6520 7879 9532 | 0751 2910 4058 6156 7390 8300 9776 |
| 0565 1424 3140 5255 6595 7948 9621 | 1026 2919 4085 6246 7425 8398 9808 |
| 0602 1425 3284 5281 6694 7958 9688 | 1314 3109 4108 6262 7462 8444 9817 |
| 0680 1434 3659 5354 6711 8264 9915 | 1458 3119 4231 6335 7522 8556 9896 |
| 0727 1457 3727 5654 6734 8610 | 1610 3178 4344 6370 7623 8618 |
| 0774 1638 3741 5664 6967 8665 | 1702 3260 4935 6492 7771 8829 |
| 0840 1659 4006 5781 7042 8718 | 1734 3310 5330 6624 7774 8879 |
| 0918 1805 4220 5903 7114 8898 | 1810 3356 5384 6653 7794 8979 |
| 0956 1817 4425 5911 7169 8919 | 1952 3470 5520 6912 7808 9047 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:28/10/22 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:158 | DAY - MANI SERIES Dr No:17 |
| 1st Prize Rs.50000/- 584726 | 1st Prize Rs.50000/- 987509 |
| 2nd Prize Rs.7000/- 14298 | 2nd Prize Rs.7000/- 03606 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00090 11388 47559 55437 59890 | 12967 15372 37615 42579 53276 |
| 62891 65166 66504 84922 88601 | 63795 64783 91033 91699 95356 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0425 1136 1260 3305 4740 6418 6805 | 0225 0473 1710 3685 5209 6189 6502 |
| 7619 8006 9279 | 7699 7746 9189 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0223 0341 0862 4501 5538 6295 7007 | 1009 1530 5022 5621 6387 6671 9155 |
| 7153 9067 9524 | 9352 9389 9555 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1265 2323 3517 5177 7314 9192 | 0270 1820 3454 4977 6069 7712 9093 |
| 0076 1342 2358 3535 5253 7435 9312 | 0329 2077 3501 4979 6095 7725 9154 |
| 0188 1470 2477 3581 5571 7459 9352 | 0588 2128 3676 5048 6194 7744 9240 |
| 0239 1490 2568 3640 5719 7598 9377 | 0610 2131 3725 5062 6203 7762 9275 |
| 0254 1491 2675 3645 6297 7657 9602 | 0658 2190 3968 5165 6483 8032 9536 |
| 0296 1549 2683 3921 6315 8197 9631 | 0668 2238 3990 5302 6501 8089 9575 |
| 0370 1551 2732 3958 6333 8345 9733 | 0857 2479 4077 5453 6622 8107 9601 |
| 0415 1682 2788 4335 6347 8363 9859 | 1093 2568 4157 5520 6639 8601 9648 |
| 0480 1781 2807 4434 6365 8586 9986 | 1113 3056 4281 5603 6794 8693 9679 |
| 0500 1913 2821 4617 6444 8771 9991 | 1215 3190 4412 5629 6860 8811 9731 |
| 0503 2088 3005 4718 6915 8848 | 1267 3198 4607 5658 6866 8841 |
| 0775 2146 3138 4760 6955 8850 | 1371 3255 4616 5775 7018 8904 |
| 0860 2254 3201 4832 6956 9043 | 1444 3301 4737 5910 7135 8953 |
| 0959 2270 3285 4936 7033 9081 | 1727 3344 4955 5916 7346 9004 |
| 1176 2290 3383 5112 7145 9093 | 1780 3422 4962 5990 7679 9052 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:28/10/22 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:158 | DAY - VISHNU SERIES Dr No:158 |
| 1st Prize Rs.50000/- 732812 | 1st Prize Rs.50000/- 732407 |
| 2nd Prize Rs.7000/- 45319 | 2nd Prize Rs.7000/- 65711 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04241 05622 12415 12435 14909 | 07041 16089 26606 28906 63084 |
| 23841 28764 53490 68624 70768 | 64020 79746 82728 89034 98753 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1080 1503 2189 3003 3369 5537 6088 | 0736 2166 2449 3046 3136 6054 6309 |
| 6846 7853 9850 | 7900 8533 9051 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1427 1721 2927 3901 5571 6176 6924 | 1244 1968 2275 2458 3996 4964 6422 |
| 7495 8581 8640 | 6468 7074 7968 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0160 1066 2875 4009 5714 7569 8971 | 0032 1544 2905 4478 5727 7741 9146 |
| 0172 1125 3022 4020 5736 7575 9102 | 0200 1582 2987 4509 5837 7901 9186 |
| 0227 1213 3040 4106 5852 7701 9136 | 0322 1641 3226 4838 5851 7983 9256 |
| 0478 1378 3059 4182 5936 7856 9176 | 0355 1675 3243 5029 6097 8009 9431 |
| 0493 1410 3117 4213 5993 7904 9219 | 0377 1810 3273 5046 6398 8124 9474 |
| 0575 1522 3200 4439 6124 7980 9281 | 0536 1839 3316 5088 6411 8168 9573 |
| 0682 1598 3322 4464 6133 8112 9344 | 0564 1960 3534 5251 6566 8219 9668 |
| 0691 2166 3391 4492 6165 8133 9647 | 0598 2074 3580 5370 6576 8499 9812 |
| 0711 2280 3442 4530 6279 8200 9654 | 0651 2134 3704 5408 6657 8570 9879 |
| 0738 2331 3467 4557 6747 8229 9807 | 0678 2182 3823 5471 6670 8592 9958 |
| 0835 2431 3641 4620 6808 8456 | 0791 2364 3882 5473 6813 8675 |
| 0881 2646 3649 4705 6854 8539 | 0844 2606 3945 5545 6885 8727 |
| 0949 2811 3663 4816 7055 8549 | 1108 2736 4233 5578 6887 8773 |
| 1020 2828 3704 5156 7133 8634 | 1430 2775 4332 5634 7527 9007 |
| 1051 2848 3970 5216 7383 8687 | 1441 2816 4424 5646 7564 9093 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:28/10/22 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:158 | DAY - LION SERIES Dr No:17 |
| 1st Prize Rs.50000/- 436303 | 1st Prize Rs.50000/- 824155 |
| 2nd Prize Rs.7000/- 69192 | 2nd Prize Rs.7000/- 24556 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14544 25635 36715 47932 58321 | 13447 24297 35707 46421 46915 |
| 69831 71236 71422 82140 93542 | 57842 68689 79602 81748 92349 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2486 2977 3647 4978 5353 6971 7786 | 0628 1207 2345 2579 3267 4466 5289 |
| 7909 8437 9269 | 8115 8365 9677 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1122 3793 4865 5074 5811 5854 6197 | 0268 0382 1610 5356 6103 6778 6846 |
| 6514 7144 9642 | 9000 9076 9899 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0256 1304 2512 4426 5610 6865 9540 | 0091 2087 3880 5491 6431 7991 9511 |
| 0260 1316 2707 4495 5633 7054 9564 | 0183 2144 3906 5633 6464 8359 9584 |
| 0328 1350 2811 4802 5672 7076 9565 | 0234 2161 4146 5812 6508 8364 9585 |
| 0375 1462 2938 4852 6083 7394 9637 | 0417 2328 4523 5863 6540 8390 9620 |
| 0403 1544 2972 4921 6101 7674 9677 | 0418 2394 4701 5864 6551 8581 9689 |
| 0613 1557 2989 4957 6333 7696 9683 | 0570 2507 4763 5911 6591 8601 9690 |
| 0640 1794 3023 5147 6400 7901 9813 | 0866 2755 4793 5964 6779 8628 9731 |
| 0685 1844 3370 5205 6432 7966 9815 | 0933 2847 4836 5988 6814 8674 9806 |
| 0687 1887 3908 5208 6433 8004 9899 | 1049 2957 4903 6000 6840 8759 9823 |
| 0713 1966 3956 5272 6508 8305 9984 | 1055 3188 4959 6012 7242 8817 9891 |
| 0764 2037 3968 5469 6534 8343 | 1191 3402 5043 6058 7301 9101 |
| 0856 2127 4005 5488 6666 8392 | 1337 3446 5045 6129 7308 9145 |
| 0933 2225 4068 5508 6789 9373 | 1340 3499 5152 6183 7504 9199 |
| 1047 2286 4077 5516 6790 9461 | 1574 3599 5255 6189 7815 9404 |
| 1156 2465 4351 5598 6841 9475 | 1897 3640 5467 6373 7845 9471 |

# సుపరిపాలన ద్వారా ప్రజలకు మెరుగైన జీవనం

≫మోపలేని రుణభారాన్ని పెంచుతున్నాయన్నారు. కుహనా సంక్షేమ పథకాలు ప్రజల అభివృద్ధి చెందకుండా బానిసలుగా ఓటు బ్యాంకుగా మారుస్తున్నాయన్నారు. రుణాలు ద్వారా సేకరించే మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకే ఉపయోగించాలన్నారు. రానున్న ఎన్నికల అభివృద్ధి సంక్షేమ పథకాల రాజకీయ హామీలు మధ్య పరీక్షవంటివన్నారు. కేంద్రమాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సంక్షేమం-సుపరిపాలన స్వర్గీయ నందమూరి తారకరామారావుతోనే ఆంధ్రప్రదేశ్‌లో ఊపిరిపోసుకుందన్నారు. ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంఘ సంస్కర్తగా ఎన్‌టిఆర్ రాజకీయాలలో సంస్కరణలను తీసుకువచ్చారని తెలిపారు. పేదలకు రెండురూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు మహిళలకు ఆస్తిహక్కు, రిజర్వేషన్‌లు ఎన్‌టిఆర్ ప్రజలకోసం ఎంతగా తపనపడేవారో తెలియజేస్తామన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను ఏడాదిపాటు ఆయనకు నచ్చిన కళలతో ప్రతినెల ఒక్కొక్క జిల్లాలో నిర్వహించదలచామన్నారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, సింబోసిస్స్ ఓ నరేష్‌కుమార్, ఇండియన్ స్కూల్ ఆఫ బిజినెస్ డీన్ మదన్ పిల్లుట్ల హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్‌ప్రతిమ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అలాగే సమాజ సేవలు అందిస్తున్న పలువురిని సన్మానించారు.

# కారుణ్య నియామకాలు

≫ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల ఆధారంగా కారుణ్య నియామకాలను చేపట్టనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ విషయంలో కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ప్రొబేషన్ సమయంలో మరణించిన గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల కుటుంబాల్లో కారుణ్య నియామకాలకు అనుమతించడం పట్ల ఆ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# విఐపి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పు!

≫ బసచేసి ఉదయం వేళ తిరుమలకు చేరుకోవాలని టిటిడి విజ్ఞప్తి. ప్రస్తుతం విఐపి బ్రేక్‌దర్శనాల సమయాన్ని డిసెంబర్ 1నుంచి మార్పుచేస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి శుక్రవారం తిరుమలలో మీడియప్రతి నిధులకు వివరించారు. పీఠాధిపతులు, మఠాధిపతులు తిరుమలకు వచ్చిన రోజుల్లో విఐపిబ్రేక్ దర్శన సమయాల్లో మార్పులు ఉంటాయన్నారు. శుక్రవారం స్వామివారికి అభిషేకం జరిగి, శ్రీవారి అలంకరణ పూర్తయిన తరువాత విఐపి బ్రేక్ ముగిసిన తరువాత సామాన్యభక్తులకు దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.

**డిసెంబర్ 1నుంచి శ్రీవాణిబ్రేక్ టిక్కెట్లు మాధవంలోనే:** తిరుమలలో గదుల కొరత కారణంగా సామాన్యభక్తులకు వసతి కల్పించాలనే ఉద్దేశ్యంతో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుతీసు కువస్తున్నట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు అమలుకానున్న బ్రేక్ దర్శనాల ప్రయోగాత్మక సమయం మార్పు నిర్ణయం వల్ల ఏరోజుకారోజు తిరుమలకు చేరుకుని స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం ఉందని, తిరుమలలో గదులపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేవి డిసెంబర్ 1 నుంచి తిరుపతి మాధవం నిలయంలో కౌంటర్ ఏర్పాటుచేసి మంజూరుచేయనున్నట్లు ఇఓ వెల్లడించారు. ప్రస్తుతం తిరుమలలో రోజువారీగా విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఉదయం వేళ వారంలో మూడు, నాలుగురోజులు వేర్వేరు సమయాల్లో అమలవుతుండటం, డిసెంబర్ 1నుంచి అన్ని సర్దుకుంటాయి. రోజూ ఉదయం వేళ విఐపి బ్రేక్ సమయాలను పూర్తిగా సామాన్యభక్తులకు కేటాయించడం జరుగు తుందని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. కాగా తిరుమలలో పీస్‌రేట్ క్షురకులు విధులు వదలిపెట్టి కల్యాణకట్ట వద్ద నిరసన తెలపడం పెద్ద తప్పుఅని, చట్ట ఉల్లంఘన చర్యకు పాల్పడ్డారని ఇఓ తెలిపారు. భక్తులకు సేవలందించే విభాగాల్లో ఉద్యోగులు నిరసనలు, ధర్నాలు చేయకూడదని అన్నారు. క్షురకులకు సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ మీడియా సమావేశంలో డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, పేష్కార్ శ్రీహరి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన మెడికల్ పిజి సీట్లు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో పీజీ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగనున్నాయి.2019 వరకు రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో పీజీ కోరు ్సలో సీట్ల సంఖ్య 970 వరకు మాత్రమే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మూడేళ్ళల్లో పీజీ సీట్ల సంఖ్య అనుహ్యం పెరిగింది.సీఎం జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న చర్యలు కారణంగా పీజీ సీట్లు రెట్టింపు అవుతున్నాయి.2022లో మరో 207సీట్లు పెరిగినట్లు వైద్య విద్యాశాఖాధికారులు తెలిపారు. ఇప్పటివరకు పెరిగిన సీట్ల సంఖ్య 953 వరకు ఉంది.గతంతో పోల్చుకుంటే అదనంగా 746మంది పీజీసీట్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఇదే సందర్భంలో సీఎం జగన్ చొరవతో రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 1254అసిస్టెంట్ ప్రొపెసర్లుని నియమించారు.106 ప్రొపెసర్ పోస్టులను కొత్తగా ఏర్పాటు చేసారు.312 అసోసియేట్ పోపెసర్ పోస్టులను,832 అసిస్టెంట్ ప్రొపెసరు పోస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వీటన్నింటిని భర్తీచేసేందుకు వాక్‌ఇన్ ఇంటర్వ్యూ వంటి పద్ధతులను అవలంభిస్తోంది.రాష్ట్రంలోకొత్తగా నిర్మాణం అవుతున్న మెడికల్ కాలేజీ బోధనవసరాలకు అవసరమైన బోధన సిబ్బంది పెరిగిన పీజీ కోర్సు సీట్లు పెంచడం ద్వారా జరుగుతుందని ఏపీ సీఎం జగన్ భావిస్తున్నారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగంలో పనిఒత్తిడి అధికం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఊహించని వార్తలు వింటారు.

**కన్య:** దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.

**తుల:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి/స్థానచలనం.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. ప్రయాణం లాభిస్తుంది.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు బాగుంటాయి.

**మకరం:** తొందరపాటు నిర్ణయాలు మంచిది కాదు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.47కోట్లు
మరణాలు-65.89 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2199
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 77
మృతులు -0

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 268, పేజీలు : 12 వెల : 6.50

జి-20 సదస్సులో మోడీ, రిషి భేటీ

దక్షిణ ఫిలిప్పీన్స్‌లో వరదల బీభత్సం 9లో

# ఆరోగ్యశ్రీలోకి మరిన్ని చికిత్సలు


ఆరోగ్యశ్రీపరిధిలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన సేవలను ప్రారంభిస్తున్న సిఎం జగన్

## అదనంగా 809 వైద్యసేవలు
## కొత్త సేవలను ప్రారంభించిన సిఎం జగన్
## పైలట్ ప్రాజెక్ట్‌గా 'ఫ్యామిలీ డాక్టర్' వచ్చే మార్చి నాటికి రాష్ట్రమంతా అమలు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.కొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం,విశ్వాసం కలిగిందన్నారు.మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నారు.శుక్రవారం వైద్యఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు.ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్స సంఖ్య 1059గా ఉంది.జనవరి 2020లో 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వైద్యం ఖర్చు రూ.1000లకు మించితే ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో చెల్లింపుకు నిర్ణయించారు.జూలై2020లో 2200లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా 54 క్యాన్సర్ చికిత్స ప్రోసీజర్లను చేర్చారు. నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. బోన్ మ్యారోతో పాటు 235ప్రోసీజర్లు చేర్చారు.మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలకు పెంచారు.వీటిల్లో 10 కోవిడ్ ప్రోసీజర్లు చేర్చారు. 2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా 809 వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. నూతనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన వైద్యసేవలను సీఎం జగన్ తన కార్యాలయంలో కంప్యూటర్‌మీటను నొక్కి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమన మాట్లాడతూ కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు.అనుభవం,సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు.శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని ≫2


శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన 'దివాలీ మిలన్' కార్యక్రమంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో మాజీ ఎంపి డా.గిరీష్‌కుమార్ సంఘీ

## అన్ని వర్గాల ఐక్యతతోనే దేశ వికాసం 2లో

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

కేంద్రంలో సుస్థిర ప్రభుత్వంవల్లే భారత్ వెలుగు

విస్తరణ: మాజీ ఎంపి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

## అధికార భాషాసంఘం అధ్యక్షునిగా పి.విజయబాబు



**విజయవాడ, అక్టోబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షునిగా సీనియర్ పాత్రికేయుడు,ఏపీ సమాచార శాఖ మాజీ కమిషనర్ పి.విజయబాబు నియమితులయ్యారు.ఈ పదవిలో ఆయన రెండేళ్లు కొనసాగుతారు. విజయవాడకు చెందిన విజయబాబు సుదీర్ఘకాలం పాత్రికేయ రంగంలో పనిచేసారు. ఒక దిన పత్రికకు సంపాదకునిగా ఉన్న సమయంలో ఆయన ఏపీ సమాచారశాఖ కమిషనర్‌గా నియమితులై ఆ పదవిలో సుదీర్ఘకాలం కొనసాగారు. రాష్ట్రం నుంచి తెలంగాణ వేర్పాటయిన తరువాత స్థానిక రాజకీయ పరిణామాలపై నిర్మాణాత్మక విశ్లేషణ చేస్తున్నారు. ఏపీ మేధో సంఘునాయకునిగాను గుర్తింపును పొందారు. తెలుగుభాష పట్ల అపార ప్రేమాభిమానం ఉన్న విజయబాబు భాషప్రయోజిత అంశాల అమలుకు కృషి చేసారు.పాలన వ్యవస్థలోను, న్యాయవ్యవస్థలోను తెలుగు వినియోగానికి సంబంధించి ఆయన అపార కృషిని చేసారు. ≫2

## విశాఖ రైల్వేజోన్‌కు వచ్చే 12న శంకుస్థాపన



ఎంపి విజయసాయి

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం విశాఖ రైల్వేజోన్ నెరవేరే సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను ఆయన వెల్లడించారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు ప్రధాని నరేంద్ర మోడీ,సీఎం జగన్మోహన్‌రెడ్డితో కలిసి నవంబర్ 12న శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. దీంతోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని అన్నారు. నవంబర్ 11, 12 తేదీల్లో విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ 3వ యూనిట్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారన్నారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్‌కు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ 2008లో ≫2

## కారుణ్య నియామకాలు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రొబేషన్ సమయంలో విధి నిర్వహణలో మరణించిన గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక అవకాశాలను ప్రభుత్వం కల్పించింది.ఆ మేరకు తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి గ్రామ,వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల కుటుంబాలు విధుల్లో ఉండి మరణిస్తే వారి కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగ అవకాశం అదే విభాగంలో కల్పిస్తోంది.ప్రభుత్వం ఈ తాజా నిర్ణయాన్ని పలు ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ప్రభుత్వం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గ్రామ, వార్డు ≫2

# విఐపి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పు!

- డిసెంబర్ 1 నుంచి అమలు
- శ్రీవాణిబ్రేక్ దర్శనాల భక్తులకు తిరుపతిలోనే వసతి



**తిరుమల, అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజురోజుకూ రెట్టింపవుతున్న సామాన్యభక్తులకు సత్వరం మరింత సంతృప్తికరంగా సేవలందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకుంటున్న కార్యాచరణలో ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పుచేయడంపై తర్జనభర్జనలు పడుతున్నారు. తొలుత ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమలు చేయాలని సూచాయప్రాయంగా నిర్ణయించినా,ఆ సమయంలో కల్యాణోత్సవసేవకు హాజరయ్యే గృహ స్థభక్తులను అనుమతించాల్సి ఉన్నందున అవాంతరాలు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో విఐపి బ్రేక్ దర్శనాలను డిసెంబర్ 1వతేదీ నుంచి ప్రయోగాత్మకంగా ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు అమలుచేయాలని తాజాగా శుక్రవారం టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి నిర్ణయించారు. ప్రయోగాత్మకంగా అమలుచేసే ఈ దర్శనాల సమయం ఆచరణలో కూడా మళ్ళీ మార్పులుచేసే అవకాశం లేకపోలేదనే చర్చ కూడా మొదలైంది. ఇప్పటికే తిరుమలకొండకు చేరుకుంటున్న సామాన్యభక్తులు సరాసరి 60వేలమంది నుంచి 70వేలమంది వరకు ఉంటున్నారు. ఇక విఐపి బ్రేక్‌దర్శనాలు (శుక్రవారం మినహాయించి)మిగిలిన రోజుల్లో దాదాపు 2వేల టిక్కెట్లు వరకు ఉంటున్నాయి. విఐపి బ్రేక్‌దర్శనాల సమయంకంటే ముందుగానే తిరుమలకు చేరుకుని గదులు పొంది మరుసటిరోజు మధ్యాహ్నం 12,1గంట ప్రాంతంలో ఖాళీచేస్తుండటంతో సామాన్యభక్తులకు వసతి ఇబ్బందులు ఎదురవుతున్నాయనేది టిటిడి వర్గాల వాదన. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1వతేదీ నుంచి ఆన్‌లైన్‌లోగాక ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా విఐపి బ్రేక్ టిక్కెట్లు పొందనున్న భక్తులకు తిరుపతి మాధవం విశ్రాంతి నిలయం(శ్రీనివాసం ఆవరణలో ఉన్న)లో గదులు కేటాయింపుకు నిర్ణయించారు. అలాగే విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు పొందిన భక్తులు కూడా వీలైనంతవరకు తిరుపతిలోనే ≫2

# విశాఖలో టెన్షన్..టెన్షన్

## పోలీసుల వలయంలో రుషికొండ
## ఎక్కడికక్కడ టిడిపి నేతల అరెస్టులు, గృహనిర్బంధాలు
## రుషికొండ నుంచి బీచ్ రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను మూసివేసిన వైనం


శుక్రవారం రుషికొండ వెళ్లే టిడిపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తెల్లవారునుంచే టీడీపీ నేతలు అరెస్ట్‌లతో పరిస్థితి టెన్షన్ టెన్షన్‌గా మారింది. ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాట పేరుతో విశాఖ రుషికొండపై అక్రమ నిర్మాణాలపై టిడిపి నిరసనకు పిలుపునిచ్చింది. సందర్భన నిమిత్తం తెలుగుదేశం తలపెట్టిన పోరుబాటపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నేతలెవ్వరూ విశాఖరాకుండా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగానే గృహ నిర్బంధాలు చేశారు. విశాఖలో ఉన్న నాయకుల కదలికలపైనే నిఘా ఉంచి. వారు తమ కనుసన్నల్లోనే ఉండేలా చర్యలు చేపట్టారు. కీలక నేతలు చాలామందిని హౌస్ అరెస్ట్ చేశారు. కొందరిని బలవంతంగా స్టేషన్లకు తరలించారు. పోలీసులతో టిడిపి శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా కనిపించింది. పోలీసుల చర్యలను నిలదీసిన టీడీపి శ్రేణులు రుషికొండలో తవ్వకాలు, అక్రమ కట్టడాలు, దసపల్లా భూములు, పేదల స్థలాల ఆక్రమణ వంటి అంశాలపై పోరాటం చేస్తున్న తమపై పోలీసులు దాడులు చేయడం ఏంటని టీడీపీ శ్రేణులు పోలీసులను నిలదీశారు. విశాఖలోని మొత్తం ఆరు చోట్ల నిరసనకు టీడీపీ పిలుపునిచ్చింది. దీంతో విశాఖ సహా ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు నిరసనల్లో పాల్గొనకుండా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖలోని తెలుగుదేశం నాయకుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు పలువురు టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి పార్టీ కార్యాలయంతో పాటు రుషికొండ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రుషికొండకు వెళ్లేమార్గాల్లో పోలీస్ చెకింగ్‌లు ఏర్పాటు చేశారు. గాయత్రి గీతం విద్యాసంస్థలు సెలవు ప్రకటించారు. విద్యార్థులను కూడా అటు వైపుగా వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రుషికొండ నుంచి బీచ్ రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను పూర్తిగా మూసివేశారు. పోలీసుల వల యంలో రుషికొండ..విశాఖలోనిరుషికొండ పోలీసులవలయంలోకి వెళ్లిపోయింది. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌రోడ్‌లో ఎవరిని ≫2

# అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు

## తాళ్లపాక భూకంభకోణం కేసు
## రూ.6కోట్ల 24 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తొలగింపు
## విఆర్ఓ సస్పెన్షన్
## అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాలు


భూ అక్రమార్కులు అమ్మిన తాళ్లపాకలోని ప్రభుత్వ భూమి ఇదే

**రాజంపేట అర్బన్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుని జన్మస్థలి తాళ్లపాకలో 'వార్త' దినపత్రిక వెలుగులోకి తీసుకొచ్చిన భూకుంభకోణంపై జిల్లా అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సీరియస్‌గా స్పందించి అక్రమాలపై విచారణకు ఆదేశించారు. ఓ గ్రామ రెవెన్యూ అధికారిని సస్పెన్షన్ చేశారు. 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్‌లను రద్దు చేస్తూ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తాళ్లపాక భూకుంభకోణంలో అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశారు. వివరాల్లోకి వెళితే 'వార్త' దినపత్రికలో సెప్టెంబరు 21న ప్రధాన సంచికలో 'రూ.6 కోట్ల సర్కారీ భూములు స్వాహా, రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్, రాజంపేట కార్యాలయంలో 28 డాక్యుమెంట్‌లు రిజిస్ట్రేషన్, విఆర్ఓ సంతకం ఫోర్జరి' శీర్షికన వార్త వెలువడింది. దీనిపై జిల్లా కలెక్టర్ గిరీషా విచారణకు ఆదేశించారు. రాజంపేట తహశీల్దారు సుబ్రమణ్యం రెడ్డి తాళ్లపాక సర్వేనంబరులోని 1076లో 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన విషయం వాస్తవమేనని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపారు. వార్త కథనం ఆధారంగా జిల్లా కలెక్టర్ తిరుపతి జిల్లా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి, రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై నివేదిక తెప్పించుకొన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ప్రభుత్వ ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా రిజిస్ట్రేషన్‌శాఖలో జరిగిన అవకతవకలపై అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్యకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గురువారం రాజంపేట తహశీల్దారుకు ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్‌లను రద్దు చేసేలా రాజంపేట సబ్‌రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట తహశీల్దారు సుబ్రమణ్యంరెడ్డి కలెక్టర్ నివేదికను సబ్‌రిజిస్ట్రార్‌కు అందజేశారు. దీంతో రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను రద్దు చేశారు. ఈ విషయాన్ని తహశీల్దారు సుబ్రమణ్యంరెడ్డి వార్తకు ధ్రువీకరించారు. కాగా ఈ భూకుంభకోణంలో వార్త దిన పత్రికలో వెలువడిన కథనాల ఆధారంగా షేక్ మౌలానా, షేక్ మస్తాన్, షేక్ మహబూబ్ బాషాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో తాళ్లపాక విఆర్ఓ పీరయ్య ఇచ్చినట్లుగా చెబుతూ రేణిగుంట, రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందజేసిన విఆర్ఓ పీరయ్య సర్టిఫికెట్ ఇచ్చినట్లు బయటపడింది.అయితే తన సంతకం ఫోర్జరి చేశారని విఆర్ఓ పీరయ్య రాజం పేట తహశీల్దారుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే ≫2

## రాష్ట్రంలో పెరిగిన మెడికల్ పిజి సీట్లు 2లో


శుక్రవారం విశాఖలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

# సుపరిపాలన ద్వారా ప్రజలకు మెరుగైన జీవనం

## ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
## ఉచిత పథకాల విషయంలో పార్టీలు న్యాయం చేయగలవా? అనేది ప్రజలు ఆలోచించాలి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 28, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు సంక్షేమం-సుపరిపాలన అనే అంశంపై ఎన్టిఆర్ స్మారక ఉపన్యాసం చేశారు. అభివృద్ధిలో ముందెన్నడు వివిధ పథకాలను అమలుచేస్తోందని ఆమె తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అటల్ పెన్షన్ యోజన ద్వారా బీమా మొత్తాన్ని అందించగలిగామని అలాగే వివిధ వర్గాల ప్రజలకు కావలసిన రాయితీలు అందించామని తెలిపారు. పాతకాలం నాటి 1500కు పైగా చట్టాలు దుర్వినియోగం కాకుండా రద్దు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన ద్వారా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఉచిత పథకాలు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందు పరచే సమ యంలో అంత నిధులు ఆ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వం భరించ గలిగే స్థితిలో ఉందా లేక అప్పులతో సంక్షేమ పథకాలు అమలుచేసే ఆలోచన చేస్తోందా ప్రజలు గమనించాలన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపుదారుల ప్రతి రూపాయిని ఆలోచించి ప్రజాప్రయోజనాలకే ఖర్చు చేస్తుందని తెలిపారు. లోకసత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్‌నారాయణ్ మాట్లాడుతూ స్వర్గీయ నందరమూరి తారకరామారావు దీర్ఘకాలిక ప్రయోజనాలతో నాడు సంక్షేమ పథకాలు అమలు చేసారని ప్రజల భాగస్వామ్యం సాధికారికత ద్వారా పథకాలు విజయవంతం కావాలని భావించేవారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు ఓట్లు దండుకోవడానికే సంక్షేమ పథకాలు అప్పుచేసి మరి అమలుచేయడం విచారకరమన్నారు. ప్రభుత్వాలు తాము చేయాల్సిన పనులనుపూర్తిగా మరిచిపోయి వృధా ఖర్చుఎక్కువ చేయడంతోపాటు ప్రజలపై ≫2

వార్త

మనుషులకు ఉన్నట్లే రాజ్యాలకు కూడా శైశవ దశ, యౌవనం, వృద్ధాప్యం, మరణం ఉంటాయి.

-లాండర్

# పెరిగిపోతున్న 'అదృశ్యాలు'!

దేశంలో పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులపట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా వెల్లు బుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్ర తను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆఘ మేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక ఇటీవల చిన్నపిల్లలు పెద్ద ఎత్తున తప్పిపోతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు సమాచారం. 2020లో దేశవ్యాప్తంగా దాదాపు లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో మూడువేల ఏడువందలకుపైగా అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మూడువేల మూడువందల వరకు తప్పిపోయినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే ప్రతి మే నెల25న తప్పిపోయిన చిన్నారుల అంతర్జాతీయ దినంగా జరుపుకుంటున్నారు. ఇలా పిల్లలు తప్పిపోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నగరాలకు వలస వచ్చి పనివెతుక్కోవడంలో పిల్లల భద్రత పట్ల నిరుపేదలు అంతగా శ్రద్ధ చూపలేకపోతున్నారు. మరికొందరు క్లిష్టపరిస్థితుల్లో ఇల్లు విడిచివెళ్లడం, మరికొన్ని సందర్భాల్లో అక్రమ రవాణా దారుల బారినపడడం, అపహరణలు, అల్లర్లు, కుటుంబ కలహాలు తదితర కారణాలతో భయపడి కొందరు పిల్లలు పారిపోతున్నారు. ఇలాంటి వారం దరిని తప్పిపోయిన చిన్నారులుగానే పరిగణిస్తారు. ఇక పిల్లలను అపహరించి అక్రమంగా రవాణా చేసే ముఠాలు కూడా అంతకంతకు పెరిగిపోతున్నాయి. తప్పిపోయిన పిల్లల కేసులకు సంబంధించి ప్రామాణిక, విధివిధానాలు రూపొందించాలని దాదాపు దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు ఆదేశించింది. జువైనల్ జస్టిస్ చట్టం 2015వంటి చట్టాలు బాధిత చిన్నారుల సంరక్షణకు కొంతమేరకు తోడ్పాటు ఇస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ పరంగా కూడా ట్రాక్‌చైల్డ్, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు తప్పిపోయిన పిల్లల స్థితిగతులు గుర్తించేందుకు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు తప్పిపోయిన పిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. పిల్లలను తల్లి దండ్రుల చెంతకు చేర్చేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేక యాప్‌ను రూపొందించి కృషి చేస్తున్నారు. ఇక చిన్నపిల్లలే కాదు ఎంతోమంది పెద్దలు కూడా ఆకస్మికంగా అదృశ్యమైపోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమి జరగదని మరొకపక్క నమ్మకం పెరిగిపోతున్నది. ఇది పోలీసులకు ఇబ్బందికరమైన పరిస్థితే. అదృశ్యమైన కుటుంబ సభ్యులు కూడా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడిలో ఆ బాధను మరిచిపోతుంటారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. ఇక కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు తదితరులు అయితే వర్ధంతి కార్యక్రమాల పేరుతో సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైపోతే, నెలలతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. ఇక పిల్లలు అయితే ఆ తల్లిదండ్రుల గర్భశోకం తీర్చలేనిది, మాటలకు అందదు. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికిఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? ఎప్పటికైనా తిరిగి వస్తారో, రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగురాష్ట్రాల్లో కూడా యేటా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండా పోతున్నది. కుటుంబ సభ్యులు గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. అందుకు ఎంతో డబ్బు ఖర్చు అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో అందులోనూ తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేస్తారనే భయంతో ఫిర్యాదులు కూడా చేయడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు



### ట్రస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేకపోయినందుకు, ప్రస్తుత పాలకులకు భిన్నంగా బ్రిటన్ ప్రధాని లిజ్‌ట్రస్ కేవలం నలభైఐదు రోజులకే పదవికి రాజీనామా చేయడం మానవతావాదులనుఆలోచింపచేసింది. ఎన్నికలముందు అలవికాని హామీలను అమలుచేయలేమని తెలిసినాఓటర్ల బలహీనతలను అడ్డుపెట్టుకొని అధికార పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరే రాజకీయ నాయకులు 'ట్రస్'ను ఆదర్శంగా తీసుకోవలసిన అవశ్యకత ఎంతైనాఉంది. విదేశీబ్యాంకుల్లోఉన్న మననల్లధనం తీసుకువస్తాం, ఆదాయపు పన్ను పరిమితి ఐదు లక్షలకు పెంపు, ఏటా కోటి ఉద్యోగాలంటూ కేంద్రం, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల పూరింపు, మద్యపాన నిషేధం అమలు వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంప్రజలను మోసగించడం కేంద్ర, రాష్ట్రాలకు ఆనవాయితీగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం, వివిధరాష్ట్రాలు ట్రస్‌నిఆదర్శంగా తీసుకోవాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### దాడులను అరికట్టాలి

ప్రపంచంలో అత్యధిక సురక్షిత దేశాలలో ఒకటిగా పేరు పొందిన కెనడా దేశంలో ఇటీవల భారతీయులపై హిందువు ఆలయాలపై జరుగుతున్న వరుస దాడులు అక్కడి ప్రవాస భారతీయులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఇటీవల స్వామినారాయణ మందిరంపై జరిగిన దాడిలో 20మంది భారతీయులు గాయపడిన ఘటనతో ఈ దాడుల తీవ్రత తెలుస్తోంది. గత ఆరునెలల్లో జరిగినదాడులలో ఖలిస్థాన్ ఉగ్రవాదుల హస్తం ఉందని రుజువులు లభించినా అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించి ఊరుకుంటే సరిపోదు. తక్షణం అక్కడి ప్రభుత్వంతో సంప్రదించి భారతీయుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకునేలా చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించుకోవాలి

ఈ మధ్యకాలంలో కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఎవరైనావారిని వారించబోతే దాడులకు తెగబడుతున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించేవాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో వాళ్లుఎంత మానసిక క్షోభని అనుభవిస్తారో ఒక్కసారి ఆలోచిస్తే ఇటువంటి తప్పు చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణా, హైదరాబాద్

### జనరిక్ మందులను వాడాలి

దైనందిన జీవితంలోమందుల వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. రోజువారీమందులువాడే దీర్ఘకాలిక రోగాలు పెరుగుతున్నాయి. మందుల ధరాభారం రోగుల కుటుంబాల ఆర్థికస్థితిగతులను మార్చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ ధరకు లభించే జనరిక్ మందులు సాధారణ మందులు లానే పనిచేస్తాయని చెప్పే వైద్యులు కరవయ్యారు. కంపెనీలు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి బ్రాండెడ్ మందులు మాత్రమే వాడాల్సిందిగా రోగులను ప్రేరేపిస్తున్నారు. ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు బ్రాండెడ్ మందులు కొని జనాలు జేబులు గుల్లచేసుకుంటున్నారు. జన్ ఔషధ్ కేంద్రాల పనితీరు మెరుగుపరిచి ప్రతీ మండల కేంద్రంలో కనీసం ఒక జనరిక్ మందుల దుకాణం ఉండేలా చర్యలుతీసుకోవాలి. ప్రైవేట్ ఆస్పత్రికి అనుసంధానంగా ఏర్పాటు చేసుకుంటున్న ప్రతీ మందుల దుకాణంలో జనరిక్ మందులు అందుబాటులో ఉంచి ఇక్కడ జనరిక్ మందులు లభ్యమగును అని బోర్డు కూడా ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### ఉద్యోగులకు న్యాయం జరిగేనా?

సిపిఎస్ విధానం అనేదిఉద్యోగుల జీవితంలో చాలా మెసపూరితమైంది. 2003 డిఎస్సీకి ఇది శాపంగా మారింది. ఆరోజు విడుదలైన నోటిఫికేషన్‌లో సిపిఎస్ విధానం గురించి అందులోలేదు. ఉపాధ్యాయుల స్వార్థాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయ నాయకులు ఆడిన ఆటలో సమిధులయ్యారు 2003 డిఎస్సీ ఉద్యోగులు. ఏయే రాష్ట్రాలు 2004 కంటే ముందు ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇచ్చి,పరీక్షలు నిర్వహించినా ఫలితాలు ప్రకటించి రాజకీయ కారణాలచే ఆలస్యమై నియామకాలు జరగనప్పుడు వారందరికీ పాత పెన్షన్ వర్తింపచేయాలని మనదేశ అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రాలను ఆదేశించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దానికనుగుణంగా ఉద్యోగులసమాచారాన్ని సేకరించినా నేటికీ ఇంకా రాష్ట్రప్రభుత్వాలు ఈవిషయాన్ని పట్టించుకోకుండా కాలయాపన చేస్తోంది.

-సి.శేఖర్, పాలమూరు

### సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెల సకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్నపరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయోతెలియని అయోమయం. ప్రభుత్వం స్పందించి జీతాలు 1వతేదీన ఇచ్చేలా చర్యలు చేపట్టాలి.

-యాదవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్ధిపేట

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రహసనంగా మారుతున్న ప్రజాస్వామ్యం!

**పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్లుగా ఉంది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు,మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలియకపోలేదు. రాజ్యం వీరభోజ్యం అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలు తు.చ తప్పకుండా అమలు చేస్తున్నారేమోననిపిస్తున్నది. ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మరెన్ని అడ్డదారులు తొక్కైనా మద్యం పారించో, డబ్బులు వెదజల్లో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలన్ని ప్రదర్శించి విజయలక్ష్మిని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులేకాదు నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను శృతిమించి పరాకాష్టకు చేరుకోవడం ఆవేదనేకాదు ఆందోళన కలుగుతున్నది. తెలంగాణలో గురువారం జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సెగలు, పొగలు గ్రామాలను చుట్టుముట్టేశాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపద మొక్కులు మొక్కుతున్నారు. ఆ ఉప ఎన్నికలో పంపిణీ చేస్తున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. అసలు ఇది ప్రజాస్వామ్యమా?పైసల స్వామ్యమా! అనే అనుమానం కలుగుతున్నది. కొందరు చోటామోటా నాయకులను వారివారి స్థాయిలను బట్టి ధర నిర్ణయించి కొనుగోలు చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. బుజ్జగింపుల పర్వంలోనే కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు వార్తలు అందుతున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా రికార్డు సృష్టించబోతున్నట్టు చెపుతున్నారు. ఇప్పటికే ఇరువైకోట్ల రూపాయల నగదుకు పైగా పట్టుబడింది. వెదజల్లుతున్న దాంట్లో ఇదిఅత్యంత స్వల్పంగా చెబుతున్నారు. మద్యం, మాంసం అమ్మకాలు మూడు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. అక్కడ అయిదువందలు,రెండువేలనోట్లు తప్ప వంద,రెండువందల నోట్లు కన్పించడంలేదు. చిల్లరకు కొరత ఏర్పడింది. నోట్లకట్టలు విప్పినంత సేపు కూడా ఉండడం లేదని ఓ నాయకుడు వాపోతున్నాడు. ఎన్నికల ప్రక్రియపూర్తి అయ్యేసరికి దాదాపు అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదువందల కోట్ల రూపాయలు వెచ్చించవచ్చని అంచనా. ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెడుతున్నా ఇవేమీ ఆగడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా ఏమాత్రం భయ భక్తులు లేకుండాపోయాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటం, వీటన్నింటికంటే ప్రధానంగా కొందరు పోలీసు అధికారులతో సహా సీనియర్ అధికారులు మరికొందరు రాజకీయనేతలతో మమేకం కావడమే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనేఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగాతెలంగాణ రాష్ట్రంలో మొత్తంపదహారువందల నలభై తొమ్మిది కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఇరవై శాతానికి మించి దాటలేదు. ప్రతి ఎన్నికల సందర్భాల్లో ఇదే పునరావృతం అవుతున్నది. చట్టాల్లో కొన్ని లోపాలు ఉన్నమాట వాస్తవమే కావచ్చు. మారిన కాలానుగుణంగా చట్టాలను కూడా మార్చాల్సిన అవసరం ఉంది. ఉన్న చట్టాలను ఏమాత్రం అమలు చేస్తున్నారు? సభలు నిర్వహించాలంటే ఇప్పుడు ఖర్చు కోట్లల్లోకి చేరింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో బుధవారం రాత్రి నలుగురు ఎమ్మెల్యేలను కొనేందుకు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు వెచ్చించేందకు సిద్ధమైన బాగోతం ఒకటి వెలుగుచూసింది. అయితే ఇందులో నిజానిజాలు తేలాల్సి ఉంది. వీటన్నింటికంటే మించి లోపభూయిష్టంగా ఉన్న ఫిరాయింపుల చట్టాన్ని సమగ్రంగా మార్చాల్సిన అవసరం ఉంది. మూకుమ్మడిగా

### ఒక్క మాట

కాని, ఒకరిద్దరుగా పార్టీమారినా అంతకు ముందున్న పార్టీ ద్వారా ఎన్నికైనా, లభించిన పదవులన్నింటికి రాజీనామా చేయాలి. అంతే కాదు ఐదేళ్ల కాలపరిమితికి ఎన్నికైన పదవికి మధ్యలో రాజీనామా చేస్తే ఆ నేతను ఐదేళ్లో, పదేళ్లో ఏపదవికి పోటీచేయడానికి వీల్లేకుండా అనర్హత వేసే విధంగా చట్టం రూపొందించాలి. ఆ ఉప ఎన్నిక నిర్వహణకు అయ్యే ఖర్చు ఆయన వద్ద నుండే వసూలు చేయాలి. అంతేకాదు పార్టీ ఫిరాయింపులలో స్పీకర్ నిర్ణయం కీలకంగా మారింది. అందులో కూడా మార్పులు తీసుకురావాలి. ఇలాంటి కఠినతరమైన చట్టాలు తేస్తే తప్ప ఈ కప్పదాట్లను నిరోధించలేం. ప్రస్తుతం వెలుగుచూసిన ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం పరిశీలిస్తే రాజకీయాల్లో నైతిక విలువలు ఎంతటి పతనావస్థకు చేరుకున్నాయో అర్థంఅవుతాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దర్యాప్తులో డొల్లతనం, పోలీసువ్యవస్థ సామర్థ్యం ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఎందరో న్యాయనిపుణులున్నారు, సలహాదారులు న్నారు. నేరం రుజువు చేయలేకపోతే పోయారు. అందుకు ఎన్నో కారణాలుండవచ్చు. విచారణలో జాప్యం, సాక్ష్యాలు సహకరించకపోవడం, కొన్ని సందర్భాల్లో ఫిర్యాదుదారుడే నిందితులతో రాజీపడడం లాంటి కారణాలు ఎన్నో ఉండవచ్చు. రిమాండ్ రిపోర్టే చట్ట పరిధిలో లేకపోతే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి.? లోపం ఎక్కడ ఉంది? ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణ కేసులో నిందితులను రిమాండ్‌కు పంపడానికి న్యాయమూర్తి నిరాకరించారంటే ఎంత అస్తవ్యస్తంగా రిమాండ్ రిపోర్టు తయారు చేశారో అర్థం అవుతుంది. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే ఇంత బాహాటంగా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ అటు ఓటర్ల, ఇటు నాయకుల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతుంటే ఎలక్షన్ కమిషన్ ఏంచేస్తుందనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఒక్క మునుగోడేకాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా అదేపరిస్థితి. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి. కానీ వాటిని రాను రాను ఇలా ఖరీదైన వ్యాపారంగా మార్చివేశారు. సంపన్నుల గుత్త సొత్తుగా రూపాంతరం చెందాయి. ఓట్లకు, నేతలకు వెలకట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. అందుకే మన పెద్దలు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలో చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ప్రచారం ఎలా చేయాలి? ఎంత ఖర్చుపెట్టాలి? ఎన్నివాహనాలు వాడాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? తదితర విషయాలు స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఇంత పకడ్బందీగా నియమావళి ఉందన్న విషయం చాలా కాలం వరకు దేశంలో అధికశాతం ప్రజలకు తెలియదు. కానీ చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు ప్రాముఖ్యత వచ్చింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా, నీతి నిజాయితీతో నిర్భయంగా వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంత పకడ్బందీగా చేయవచ్చునో ఆయన మాటలతో కాకుండా చేతల్లో చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు అయితే పగటిపూటే కలలు తెప్పించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి. ఏతప్పు చేస్తే ఏమూల నుండి కనిపెట్టిచర్యలకు ఒడిగడతారో అనే భయం అభ్యర్థులతోపాటు వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోకపోతే తమ ఉద్యోగాలకే ముప్పు వస్తుందనే భయం అధికారులకు కూడా కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ నేతలపై చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు వెనుకాడలేదు. అయితే శేషన్ తర్వాత అంత తీవ్రస్థాయిలో వ్యవహరించలేకపోయినా క్రమేపీ తగ్గుతూ పాత పరిస్థితిని తెచ్చిపెట్టారేమోననిపిస్తున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాజకీయ వ్యవస్థమీదనే విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థపై అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ●

# నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలలు

కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పాఠశాలల ఖాతాల్లో నిల్వ ఉన్న నిధులను విద్యాశాఖ వెనక్కి తీసుకోవడంతో ప్రధానోపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల ఖాతాల్లో ఉన్న నిధులను గత విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ చివరిలో విద్యాశాఖ వాపసు తీసుకుంది. వీటిని వినియోగించుకునే అవకాశం లేకపోవడంతో వెనక్కుపంపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో విద్యాశాఖ అధికారులు రూ.వందల కోట్ల నిధులు వాపసు చేశారు. అధిక ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత నిధులు నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. పాఠశాలలు ప్రారంభమై సుమారు ఐదు నెలలు అవుతున్నా నిధుల కేటాయింపు విషయంపై స్పష్టత రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులు బడి నిర్వహణపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని జిల్లాల్లో వేలాది ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలున్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో లక్షలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బడుల నిర్వహణకు ప్రతియేటా రెండు విడతల్లో ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుంది. అన్నిజిల్లాలో రెండు సంవత్సరాలకు సంబంధించిన నిధులు వినియోగించని పాఠశాలలకు గ్రాంటు మొత్తాలు ఖాతాలో పడి ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంది. బ్యాంకుల్లో నిల్వఉన్న నగదు మొత్తానికి వడ్డీకూడా జమచేస్తారు. ఈ లెక్కన అన్ని జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు కలిపి రూ.వందల కోట్లు ఉన్నట్లు సమగ్రశిక్ష అధికారులు గుర్తించారు. ఏళ్లగా నిధులు ఉన్నా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా అధిక పాఠశాలలో వినియోగానికి నోచుకోలేదు. కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీచైర్మన్లు, సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయనీ ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు ఉన్న పాఠశాలలకు గ్రాంటువిడుదల చేస్తుంది. ఒకటి నుంచి 30లోపు విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 12,500. 31 నుంచి 250 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 25వేలు. 251 నుంచి 500 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 50వేలు. 501 నుంచి 750 వరకు ఉన్న పాఠశాలలకు రూ. 75వేలు. 751కి పైబడి విద్యార్థులున్న పాఠశాలలకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం గ్రాంటు విడుదల చేస్తుంది. ప్రతి విద్యాసంవత్సరం నవంబరు మాసంలో మొదటి విడత, మార్చి మాసంతో రెండవ విడత గ్రాంటు మంజూరు అవుతుంది. ప్రభుత్వం ప్రతియేడాది విడుదల చేసినగ్రాంటును వినియోగించుకోవడానికి అవసరమైన మార్గదర్శకాలను సూచించింది. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అవసరమైన చాక్‌పీసులు, డస్టర్లు, రిజిస్టర్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లెక్కల జిరాక్సులు, రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర జాతీయ దినోత్సవాల సందర్భంగా ఉత్సవాలు నిర్వహణకు, పాఠశాలకు అవసరమైన సందర్భాల్లో సున్నాలు వేయడం, చిన్న చిన్న మరమ్మతులకు సంబంధిత గ్రాంటునుంచి నిధులు వినియోగించుకునే అవకాశాలున్నాయి. విద్యాసంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడంతో కొన్ని పాఠశాలల్లో ఖర్చు చేయలేకపోతున్నారు. నిధులు వచ్చిన తర్వాత తీసుకోవచ్చులే అని ముందుగా ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు. నిధులువచ్చిన తర్వాతవాటిని తీసుకోవాలని అనుకుంటే కొందరు ఎస్ఎంసి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాఠశాల నిర్వహణకు అవసరమైన నిధులవ్యయం ప్రధానోపాధ్యాయులకు కష్టతరంగా మారుతోంది. దీనికితోడు ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో గల పాఠశాలగ్రాంటు నిర్వహణ బ్యాంకు ఖాతాలకు ప్రధానోపాధ్యాయుల, ఎస్ఎంసి చైర్మన్లు రద్దు చేసుకున్నారు. కొత్త ఖాతాలను తెరవడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఎక్కువగా కెనరా బ్యాంకులో ఈసారి ఖాతాలు తెరిచారు. ప్రభుత్వపాఠశాలల నిర్వహణకు అవసరమైన గ్రాంటు సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి. గ్రాంటు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల నిర్వహణ కష్టతరంగామారుతోంది. చిన్న చిన్న సమస్యలకు నిధులవ్యయం తలనొప్పిగా తయారైంది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం గ్రాంటుమంజూరు చేయలేదు. అనేక జిల్లాల్లోని పాఠశాలల్లో గత యేడాది కెనరా బ్యాంకులో ప్రధానోపాధ్యాయులు, యస్ఎంసి చైర్మన్‌తో సంయుక్తంగా ఖాతా తెరవడానికి ఫొటోస్, అప్లికేషన్స్ సమర్పించారు. డబ్బులు మాత్రం జమకాలేదు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జేబులనుండి సొంత డబ్బులుఖర్చుపెడుతూ ఉన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో బ్యాంక్ అకౌంట్ తెరచిన వారి అకౌంట్‌లో డబ్బులు జమచేయాలి. ●

# గవర్నర్ వ్యవస్థ కేంద్రం చేతిలో కీలుబొమ్మ?

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

భారత రాజ్యాంగం ప్రకారం గవర్నర్ వ్యవస్థ కేవలం నామమాత్రపు అధికారాలు గల అలంకార ప్రాయమైన పదవి మాత్రమే. ముఖ్యమంత్రి అధ్యక్షతనగల మంత్రి మండలి సలహాల ప్రకారమే గవర్నర్ నడుచుకోవాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఇతర శాసనసభ సభ్యులు ప్రజల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు. వారు ఉభయ సభల్లో ప్రజల సంక్షేమానికి ఉద్దేశించి బిల్లులను ప్రవేశపెట్టి, చర్చలుజరిపి మెజారిటీ సభ్యుల ఆమోదంతో పాస్ చేసిన వాటిని గవర్నర్ సంతకం కోసం పంపినప్పుడు, వాటిని గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించవలసిందే. ఏమైనా సందేహాలు వుంటే గవర్నర్ వాటిని నివృత్తి చేసుకోవచ్చు. లేదా తగిన సూచనలతో తిరిగి పునర్ విచారణ జరపమని శాసనసభకు తిప్పి పంపవచ్చు. సవరణలతో గానీ లేదా యధాతథంగా గానీ తిరిగి బిల్లును శాసనసభ ఆమోదిస్తే విధిగా గవర్నర్ ఆమోదం తెలపవలసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా ఉండవలసిన ఉన్నత రాజ్యాంగంపదవి తరచుగా ఇలా వివాదాస్పదం కావడం శోచనీయం. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన చట్టం రాజ్యాంగ బద్ధంగా లేకపోతే కోర్టులు అవి చెల్లవని తీర్పులు ఇస్తాయి. అంతేగానీ గవర్నరు రాష్ట్ర ప్రభుత్వ బిల్లులపై తీర్పులు చెప్పడం తన విధికాదు. గవర్నర్ నేరుగా రాష్ట్రపతికి బాధ్యత వహిస్తాడు. అంతేకానీ కేంద్ర హోంమంత్రికో, ప్రధానమంత్రికో బాధ్యత వహించడు. కానీ ప్రస్తుత గవర్నర్లు పూర్వాశ్రమంలో తమ రాజకీయ పార్టీకి చెందిన వారే కావడంతో వారు స్వతంత్రంగా, స్వేచ్ఛగా పార్టీ విధేయతతో సంబంధం లేకుండా వ్యవహరించలేకపోతున్నారు. అందుకే గవర్నర్లు కేంద్ర హోం మంత్రిని, ప్రధానమంత్రిని కలిసి తగిన సూచనలతో, సలహాలతో నడుచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ పార్టీ ప్రయోజనాల కోసం గవర్నరు వ్యవస్థను ప్రభుత్వ ఏజెంట్లుగా వాడుకుంటుంది. గవర్నర్ల నియామకం రాజకీయ పార్టీలకు అతీతంగా జరగాలి. ఆయా రంగాలలో సమాజ సేవకులను, మేధావులను, శాస్త్రవేత్తలను నియమించాలి. వారు నిష్పాక్షికంగా, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ఉన్నత వ్యక్తిత్వంతో రాష్ట్ర ప్రథమ పౌరుడిగా నడుచుకోవాలని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలోనే సూచనలు చేసింది. గవర్నర్లు రాజకీయ పునరావాసం కోసం, వృద్ధనాయకులను తమ ఏజెంట్లుగా కేంద్రం నియమిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దనోరుతో పెడబొబ్బలు పెడుతూ గవర్నరు ఏకపక్ష నిర్ణయాలను విమర్శించిన



చిన వారే తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే గవర్నరు వ్యవస్థను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో గల రాష్ట్రాలను ఇబ్బందులు పెడుతున్నారు. తాజాగా కేరళలో ఎల్.డి.యఫ్.ప్రభుత్వం రూపొందించిన శాసన సభ ఆమోదించిన 'విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు'పైసంతకం చేయకుండా, పునర్ సమీక్ష కోసం సభకు తిరిగి పంపకుండా తీవ్ర జాప్యం చేయడం, పైగా తన చర్యను ప్రశ్నిస్తే గవర్నర్ ఆరీఫ్ మహ్మద్‌ఖాన్ మంత్రులపై చర్య తీసుకుంటానని బెదిరిస్తున్నారు. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయనకు అలాంటి అధికారం లేదు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ విషయం తెలియదా? తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ శాసనసభ ఆమోదించిన 8 బిల్లులు సంతకం పెట్టకుండా గత ఆరువారాలుగా పెండింగ్‌లో పెట్టడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గతంలో కూడా తాను తలచుకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టగలనని, తనకు విస్తృత అధికారాలు ఉన్నాయని వ్యాఖ్యానించడం 'ఇగో'ల సమస్యగా కనపడుతుంది. 1983లో ఆనాడు ఎన్టీరామారావును పదవి నుండి తొలగించి గవర్నర్ రామ్‌లాల్ అబాసుపాలు అయ్యాడు. అలాగే 2005లో బీహార్‌లో 'బూటాసింగ్' జార్ఖండ్‌లో 'సిబ్తెరజీ' తమకు లేని అధికారాలను ఊహించుకొని గవర్నర్ వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. అలాగే గత కొంతకాలంగా గోవా, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, కర్ణాటక, మేఘాలయ, బీహార్ గవర్నర్లు తీసుకున్న నిర్ణయాల పట్ల అనేక విమర్శలు వచ్చాయి. పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీకి ఆనాటి గవర్నర్ 'జగదీప్ ధన్ ఖడ్' వివాదాలు అందరికీ తెలిసిందే. నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు గవర్నర్ 'భగత్‌సింగ్ కోశ్యారీ' మధ్య తలెత్తిన వివాదం గవర్నరు పనితీరుపై విమర్శలువచ్చాయి. ఇప్పుడు తమిళనాడు, పంజాబ్ ముఖ్యమంత్రులు కూడా ఆయా రాష్ట్రాల గవర్నర్లతో నిత్య వివాదాలతో మునిగితేలుతున్నారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో కీలక పాత్ర వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నరు రాజ్యాంగబద్ధంగా నడుచుకొంటేనే ప్రజాస్వామ్యం గౌరవంగా మనగలుగుతుంది. గతంలో గవర్నర్ వ్యవస్థ పనితీరుపై అనేక సంస్థలు అనేక విలువైన సూచనలను చేశాయి. వాటిని ఆచరణలో పెట్టడంమంచిది. ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు విధిగా ప్రొటోకాల్ పాటించాలి. గవర్నరుకు ఇవ్వవలసిన గౌరవాన్నిచ్చితీరాలి. రాజ్యాంగపరమైన మర్యాదను, విధి, విధానాలను పాటించాలి. ముఖ్యమంత్రి రాష్ట్రపాలనకు సంబంధించిన రిపోర్టులను తప్పక గడువులోగా సమర్పించాలి. పదవులు, హోదాలు శాశ్వతం కాదు. పరస్పర గౌరవం, మానవతాసంబంధాలు ఎవరైనా పాటించాల్సిందే. ●

# గుంటూరు వార్త

## సామాన్యులకు ఉపయోగపడేలా సైన్స్ అండ్ టెక్నాలజీని తీర్చిదిద్దాలి

### - మీడియా కార్యశాలలో ఏఎన్‌యు వీసి రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు28, ప్రభాతవార్త: రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న విజ్ఞాన శాస్త్రంపై విద్యార్థులు కనీస అవగాహన పెంచుకోవాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. ఏఎన్‌యు జర్నలిజం విభాగం, స్కోప్ తెలుగు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా తెలుగు రాష్ట్రాలలో విజ్ఞాన శాస్త్ర ప్రచారం, ప్రింట్, ఎలక్ట్రానిక్ సమాచార మాధ్యమాల పాత్ర అనే అంశంపై రెండు రోజుల కార్యశాల శుక్రవారం వర్సిటీలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్



మాట్లాడుతూ దేశాభివృద్ధిలో సైన్స్ ప్రాధాన్యత గణనీయంగా ఉందని సామాన్య ప్రజానీకానికి ఉపయోగపడేలా సైన్స్ అండ్ టెక్నాలజీని తీర్చిదిద్దగలిగితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సైన్స్ తెలియకపోతే ఎప్పటికీ అభివృద్ధి లేదని పేర్కొన్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరు విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.న్యూఢిల్లీలోని విజ్ఞాన్ ప్రసాద్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ డా|| టీ.వి.వెంకటేశ్వరన్ మాట్లాడుతూ స్కోప్ అనే ప్రాజెక్ట్ ద్వారా సమాజంలో అనేక విజ్ఞాన భాషా అంశాలపై కార్యశాలలు నిర్వహిస్తున్నదన్నారు. స్కోప్ తెలుగు కోఆర్డినేటర్ ఆచార్య ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రాన్ని ప్రజలకు ప్రచారం చేసే బాధ్యత మీడియాపై ఉందని అన్నారు. ఆదిమ మానవుడు నుంచి ఆధునిక మానవుడి వరకు పరిణీతి చెందడంలో శాస్త్ర సాంకేతిక రంగాలు ముఖ్య పాత్ర పోషించాయని వివరించారు. తెలుగులో పరిశోధనా పత్రాలు లేకపోవడం వల్ల చాలా వరకు ప్రజలకు విజ్ఞాన శాస్త్రంపై కనీస అవగాహన ఉండటంలేదని అన్నారు. ఈ కార్యశాలలో జర్నలిజం విభాగాధిపతి డా|| జి.అనిత మాట్లాడుతూ కార్యశాలలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలకు శ్రీకారం చుడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కోప్ తెలుగు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య కె.లక్ష్మణరెడ్డి, ఎడిటర్ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే సుచరిత



గుంటూరు, అక్టోబరు 28, ప్రభాతవార్తః నగర, శివారు ప్రాంతాల్లోని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొంటుందని వైకాపా జిల్లా అధ్యక్షులు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. నగర శివారు 41వ డివిజన్ అడవితక్కెళ్లపాడు పరిధి పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో శుక్రవారం తాగునీటి కుళాయిల ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమానికి సుచరిత ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అలాగే గుంటూరు మండలం గొర్లవారిపాలెంలో జరిగిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే సుచరిత పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు స్మితా పద్మజ, తనుబుద్దు కృష్ణారెడ్డి, జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు, వైకాపా నాయకులు పిల్లి మేరి, మెట్టు వెంకటప్పారెడ్డి, గొర్లవారిపాలెం గ్రామ సర్పంచ్ అప్పుమ్మమాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## 'భూతాప నియంత్రణ వ్యూహాలు, విధానాలను సమీక్షించుకోవాల్సిందే'

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : మానవాళి భద్రమైన భవితవ్యం కోసం ప్రపంచ దేశాలన్నీ భూతాప నియంత్రణ వ్యూహాలు,విధానాలను ఇక పున:సమీక్షించుకోవాల్సిందేనని లేని పక్షంలో భూగోళం భవిష్యత్తు బీటలు వారే ప్రమాదముందని అవగాహన సంస్థ సభ్యులు హెచ్చరించారు. చరిత్రలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఏడేళ్ళుగా నమోదవుతుండడంతో భూగోళం భవిష్యత్తే బీటలు వారుతోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ చేసిన హెచ్చరికల్ని దేశాలేవి పట్టించుకోవడం లేదని , నవంబర్ 6-18తేదీల్లో జరిగే కాప్-27 సదస్సులోనైనా సభ్యదేశాలు బాధ్యతాయుతంగా కలసికట్టుగా వ్యవహరించాలని సభ్యులు పేర్కొన్నారు.

## యార్డుకు 30వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,అక్టోబర్ 28,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 30,753 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 31,318బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 9,339 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.7,000నుంచి 26,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.17,000నుంచి 25,500 వరకు, 273 నంబర్ రకం రూ.16,000 నుంచి రూ.24,000 వరకు, 341 నంబర్ రకం రూ.11,500 నుంచి 24,500 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.15,000 నుంచి 27,500వరకు,తాలురకం రూ.5,500 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

## గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విక్టర్‌ప్రసాద్‌ను బర్తరఫ్ చేయాలి

గుంటూరు అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జెడ్పీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన రాష్ట్ర కార్యదర్శి మార్కండేయబాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో జన సైనికులు పెద్ద ఎత్తున నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా మార్కండేయబాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు కృషి చేసిన



గాంధీపై విక్టర్‌ప్రసాద్ అణుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచే టన్నారు. ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి నీచమైన మాటలు మాట్లాడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్ మాట్లాడుతూ మహాత్మాగాంధీకి కులాన్ని అంటకట్టడం ఖండించదగిందన్నారు. విక్టర్‌ప్రసాద్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తొలుత జనసైనికులు గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్తయ్య, నేతలు చింతా రాజు, కొందూరు కిషోర్, నాగమల్లేశ్వరరావు, కొత్తకోట ప్రసాద్, ఆళ్ళ హరి తదితర జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 31నుంచి 'మన గుడి' వేడుకలు

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : ఈనెల 31వ తేది నుంచి నవంబర్ 7వ తేది వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మనగుడి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యనిర్వాహకులు ఈ.అమ్మడు తెలిపారు.31వ తేది ఉదయం 6గంటలకు శివుడికి రుద్రాభిషేకం,సాయంత్రం 6గంటలకు హరికథా కార్యక్రమం,నవంబర్ 1 నుండి 7వ తేది వరకు ధార్మిక సప్తాహం,ప్రతిరోజు భజనలు,7వ తేది సామూహిక సత్యనారాయణ స్వామివ్రతం,తులసీ దానం,కార్తీక దీపోత్సవం పల్నాడు జిల్లా అచ్చంపేట శ్రీ హరిహరక్షేత్రం,పెదనందిపాడు శ్రీ సోమేశ్వర దేవాలయం,ఓంకార బ్రహ్మలింగేశ్వర స్వామి దేవాలయం నందిరాజు తోట,బాపట్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 5న ఉమ్మడి గుంటూరు జిల్లాలో 6దేవాలయ కేంద్రాల్లో మంగళకైశిక ద్వాదశి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మద్దతు ధరతో ధాన్యం సేకరణ కేంద్రాల ప్రారంభానికి చర్యలు

### -అధికారులకు జెసి రాజకుమారి ఆదేశం

**గుంటూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు ధాన్యం వచ్చే సమయానికి మద్దతు ధరకు ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించేలా వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల సంస్థ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ అధ్యక్షతన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జెసి పాల్గొన్నారు.. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ, జిల్లాలో వరిసాగు చేస్తునన ప్రాంతాల్లోని రైతులతో మాట్లాడి పంట చేతికి వచ్చే సమయానికి అక్కడ ధాన్యం సేకరణ కేంద్రాలు అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 31 లోగా సరిచేసేలా చర్యలు



ప్రారంభించటానికి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.. ఇక్రాప్ బుకింఘ్‌కు సంబంధించి రైతులు ఇకేవైసి పూర్తి అయినందున వివరాలు ప్యూరిఫికేషన్ కోసం ఇక్రాప్‌లో నమోదు అయిన పంటల వివరాలు ప్రతి ఆర్‌బికేల్లో ప్రదర్శించాలన్నారు. రైతుల నుంచి తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రబీ 2022-23లో సబ్సిడీపై సరఫరా చేస్తున్న శనగ విత్తనముల నాణ్యతపై రైతులకు అవగాహన కోసం రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జెసి రాజకుమారి విడుదల చేశారు.. జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, ఎపిఎంఐపి పీడీ సెరికల్చర్ ఎడి శశికళ, డిపిఎం రాజకుఆమరి, ఆత్మా పీడీ పి.రామాంజనేయులు, ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరావు, ఎల్‌డిఎం రాంబాబు, లాం పరిశోధనా కేంద్రం సీనియర్‌సైంటిస్ట్ విజయలక్ష్మి, పౌరసరఫరాల సంస్థ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.లక్ష్మీ, ఎపి సీడ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుబ్బయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులు ఆరోగ్య సంరక్షణపై దృష్టిసారించాలి

### - జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్

గుంటూరు క్రైం, అక్టోబరు 28, ప్రభాతవార్తః పోలీసులు విధి నిర్వహణతో పాటుగా ఆరోగ్య సంరక్షణపై దృష్టిసారించాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ కోరారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం డీపీవోలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. ఒమేగా ఆసుపత్రి, రమేష్ హాస్పటల్, అమెరికన్ అంకాలజీ వారి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జిల్లాలో నివివిధ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ గురించి వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సుప్రజ, ఏఆర్ ఏఎస్పీ కె.కోటేశ్వరరావు, డీఎస్పీ చంద్రశేఖరరావు, ఆర్ఐలు రాఘవయ్య, థామస్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు కార్యక్రమానికి సంబంధించి పనులపై ఎమ్మెల్యే గోపిరెడ్డి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పురపాలక సంఘ పరిధిలో గడపగడపకు కార్యక్రమం జరుగుతుందన్నారు. వార్డుల వారీగా ప్రతిపాదించిన పనులు, వాటి ప్రస్తుత పరిస్థితులపై వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. సచిలయానికి రూ.20 లక్షలు మంజూరు చేసిన తరుణంలో పనులు నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి అవగాహన కల్పించి గృహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, మంచినీరు, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు పట్టణాన్ని సుందరంగా ఉంచే విధంగా ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.రవీంద్ర, ఎం.ఇ. దాసరి శ్రీనివాసరావు, డి.ఇ.శ్రీనివాసరావు, వార్డు ఇన్‌ఛార్జిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన శివకేశవులకు పరమ పవిత్రమైన దీపారాధన ప్రత్యేకం.కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు రాత్రి 7గంటలకు ధ్వజస్థంభం వద్ద వెండిపాత్రలో ఆకాశదీపం



వెలిగించి విశేష పూజలు నిర్వహిస్తున్నారు.పూజానంతరం విశేష ప్రసాదాన్ని అందించి ఆకాశదీపాన్ని ధ్వజస్థంభం పైభాగంలో ఉంచారు.కార్యక్రమానికి భక్తులు శివకేశవ నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో మారుమోగింది.ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే వైవి



సత్తెనపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని ఆయన స్వగృహంలో చంద్రబాబునాయుడును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదే విధంగా చంద్రబాబునాయుడును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడు వై.వి.ఆంజనేయులతో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

## పక్షవాతం...అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయం

--తొలి నాలుగు గంటలు ఎంతో కీలకం
--ప్రతి నలుగురిలో ఒకరు బాధితులే
--ప్రతి ఆరు సెకన్లకు ఒకరు మృత్యువాత
--ముందస్తు జాగ్రత్తలు అవశ్యం

-నేడు ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవం

8

## 30న 'అవగాహన' లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతిఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం బ్రెయిన్ స్ట్రోక్,నరాల సంబంధిత వ్యాధులు,సమస్యలపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.అక్టోబర్ 30 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో ప్రముఖ న్యూరో ఫిజిషియన్ ఎస్.కుమారవేలు ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అనేక ప్రాంతాల్లో నిర్వహించబడుతున్న సభల్లో భాగంగా అవగాహన సంస్థ ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తుంది.


ఫామ్ - 17

**అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన**

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

Ph No: 0891-2957044; Email Id: drtvpatnam-dfs@nic.in

**ఓ.ఎ.నెం.2017 యొక్క 602లోని ఆర్.పి.నెం.2018 యొక్క 507**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం .... సర్టిఫికెట్ హోల్డర్/అప్లికెంట్

మరియు

**1) మెస్సర్స్ శ్రీ మాధవి రైస్ మిల్,** ప్రాతినిధ్యం వహిస్తున్న **మేనేజింగ్ పార్ట్నర్: శ్రీ పాలడుగు శేషగిరి రావు,** డి.నెం.7-85, కొల్లూరు రోడ్డు, పెదరావూరు, తెనాలి, గుంటూరు జిల్లా, **2) శ్రీ పాలడుగు శేషగిరి రావు,** తండ్రి: సుబ్బారావు, మేనేజింగ్ పార్ట్నర్, శ్రీ మాధవి రైస్ మిల్, డి.నెం.7-21/1, బ్రహ్మంగారి వీధి, పెదరావూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, **3) శ్రీమతి పాలడుగు మాధవి,** భర్త: పాలడుగు శేషగిరిరావు, పార్ట్నర్, శ్రీ మాధవి రైస్ మిల్, డి.నెం.7-21/1, బ్రహ్మంగారి వీధి, పెదరావూరు గ్రామం, తెనాలి, గుంటూరు జిల్లా, **4) శ్రీ పాలడుగు శేషగిరి రావు,** తండ్రి: జోగయ్య, పార్ట్నర్, శ్రీ మాధవి రైస్ మిల్, హెచ్. నెం.3-84, మురుగువంతెన బజార్, పెదరావూరు గ్రామం, తెనాలి, గుంటూరు జిల్లా, **5) పాలడుగు సాంబశివరావు,** తండ్రి: బ్రహ్మయ్య, పార్ట్నర్, శ్రీ మాధవి రైస్ మిల్, హెచ్.నెం.8-117, మురుగువంతెన బజారు, పెదరావూరు గ్రామం, తెనాలి, గుంటూరు జిల్లా, **6) శ్రీమతి పాలడుగు రత్నమాణిక్యమ్మ,** భర్త: సుబ్బారావు, డి.నెం.7-12, పెదరావూరు గ్రామం, తెనాలి, గుంటూరు జిల్లా. .... సర్టిఫికెట్ డెటార్స్/డిఫెండెంట్స్

ఓఎ నెం.602/2017 ప్రకారం మీరు బకాయి పడిన క్యాష్ క్రెడిట్ అకౌంట్ నకు **రూ.3,01,74,249/- + 12.15%** చొప్పున నెలసరి వడ్డీ మరియు ఎస్ఎంఇ క్రెడిట్ ప్లస్ అకౌంట్ నకు **రూ.27,99,109/- + 16.00%** చొప్పున నెలసరి వడ్డీ మరియు క్యాష్ క్రెడిట్ అడ్‌హక్ లిమిట్ అకౌంట్‌నకు **రూ.77,73,655/- + 20.10%** చొప్పున నెలసరి వడ్డీతో మొత్తం కలిపి **రూ.4,07,47,013/-** + వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికేట్ **తేది.25-09-2018**న జారీచేయబడినది మరియు దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తులను అమ్మకం చేయుటకు ఆర్డర్ జారీచేసినారు.

పైన పేర్కొన్న సర్టిఫికేట్ డెబ్టార్/ప్రతివాదులు, ఈ నోటీసు జారీచేసిన తేది నుండి 15వ రోజున లేదా ఆ తరువాత అమ్మకం ప్రకటనను రూపొందించటానికి మరియు నిబంధనను తెలియజేయడానికి నిర్ణయించటమైనదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన ఆస్తులు లేదా వాటి యొక్క ఏదేని భాగానికి అనుబంధంగా ఏవైన ఎన్‌కంబరెన్స్, ఛార్జీలు, క్లైయిమ్స్ లేదా ఏదైన లావాదేవీలు ఉన్నచో దిగువ సంతకందారుని దృష్టికి తీసుకురావలసినదిగా కోరడమైనది.

షెడ్యూల్-"బి"

**ఐటమ్ నెం.2: (రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.42/1999, తేది:05-02-1999 ప్రకారం ఆస్తి):** గుంటూరు జిల్లా, తెనాలి మండలం, పెదరావూరు గ్రామ పంచాయితీ, డి.నెం.7-12, డి.నెం.388/4లోని 201 చు||గు||లు ఇంటి స్థలం అందు గల ఎంటిసి మరియు ఆర్‌సిసి రూఫ్డ్ దాబా ఇల్లు శ్రీ పాలడుగు శేషగిరిరావు, తండ్రి: సుబ్బారావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** పాలడుగు సుబ్బారావు గారి ఇంటి గోడ, **దక్షిణం:** ఒక అడుగు వెడల్పు స్థలం తరువాత వెలగ విజయ లక్ష్మి గారి గోడ, **పడమర:** పంచాయితీ బజార్, **ఉత్తరం:** కొడాలి రామకృష్ణ గారి స్థలం. **ఐటమ్ నెం.3 (రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.43/1999, తేది:05-02-1999 ప్రకారం ఆస్తి):** గుంటూరు జిల్లా, తెనాలి మండలం, పెదరావూరు గ్రామ పంచాయితీ, డి.నెం.7-12, డి.నెం.388/4లోని 307 చు||గు||లు ఇంటి స్థలం అందు గల ఎంటిసి మరియు ఆర్‌సిసి రూఫ్డ్ దాబా ఇల్లు శ్రీ పాలడుగు శేషగిరిరావు, తండ్రి: సుబ్బారావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** కొడాలి నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలం, **దక్షిణం:** ఒక అడుగు వెడల్పు స్థలం తరువాత వెలగ విజయ లక్ష్మి గారి గోడ, **పడమర:** పాలడుగు శేషగిరిరావు గారి ఇంటి గోడ, **ఉత్తరం:** కొడాలి రామకృష్ణ గారి స్థలం.

షెడ్యూల్-సి (డి-6 యొక్క ఆస్తులు)

**1. సేల్ డీడ్ నెం.2392/1969, తేది:23.08.1969 ప్రకారం ఆస్తులు):** గుంటూరు జిల్లా, తెనాలి సబ్ రిజిస్ట్రీ, చినరావూరు గ్రామం మరియు తాలూకా, జగ్గడిగుంటపాలెం పంచాయితీ, తెనాలి మండలంలోని **ఐటమ్ నెం.1:** డివిజన్ నెం.315-4లోని ఎ.1.07 సెంట్లు లేదా 4330.14 చ||మీ||ల పల్లం భూమి. **ఐటమ్ నెం.2:** డివిజన్ నెం.315-5లోని ఎ.1.02 సెంట్లు లేదా 4127.80 చ||మీ||ల పల్లం భూమి. **ఐటమ్ నెం.3:** డివిజన్ నెం.315-8లోని ఎ.0.17 సెంట్లు పల్లం భూమి. **హద్దులు: తూర్పు:** డివిజన్ నెం.315-4లోని భూమి, **దక్షిణం:** ఐటమ్ నెం.4లోని భూమి, **పడమర:** అన్నె పరంధామయ్య గారి భూమి, **ఉత్తరం:** పాలడుగు కృష్ణమూర్తిగారి భూమి. **ఐటమ్ నెం.4:** డివిజన్ నెం.313-5లోని మొత్తం ఎ.1.88 సెంట్లులో ఎ.0.08 1/2 సెంట్లు పల్లం భూమి. **హద్దులు: తూర్పు:** కె.సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** కె.సూర్యప్రకాశరావు గారి భూమి **పడమర:** పి.వెంకటేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం:** పైన తెలిపిన ఐటమ్ నెం.3 భూమి. **ఐటమ్ నెం.5:** డివిజన్ నెం.317-1లోని ఎ.0.13 సెంట్లు లేదా 526.09 చ||మీ||ల పల్లం భూమి. **మొత్తం పైన తెలిపిన అయిదు ఐటమ్‌ల విస్తీర్ణం ఎ.01.07 సెంట్లు.ఎ.01.02 సెంట్లు.ఎ.00.17** సెంట్లు.ఎ.00.08 1/2 సెంట్లు . ఎ.00.13 సెంట్లు=ఎ.02.47 1/2 సెంట్లు.

**II. సేల్ డీడ్ నెం.2890/1979, తేది:24-09-1979 (ప్రకారం ఆస్తి)**

ఎ-షెడ్యూల్ ఆస్తి

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్ ఏరియా, తెనాలి మండలం, చినరావూరు గ్రామం, జగ్గడిగుంటపాలెం పంచాయితీలోని **ఐటెమ్ నెం.1:** డివిజన్ నెం.318-4లోని ఎ.0.64 సెంట్లు లేదా 2589.00 చ||మీ||ల భూమి వరి పంటతో కలదు.**ఐటమ్ నెం.2:** డివిజన్ నెం.318-2లోని ఎ.0.53 1/2 సెంట్ల భూమి. **హద్దులు: తూర్పు:** పంట కాలువ **దక్షిణం:** కొడాలి బుల్లెమ్మ అలియాస్ చిట్టెమ్మ గారి భూమి, **పడమర:** కొడాలి బసవ పున్నారావు గారి భూమి, **ఉత్తరం:** పాలడుగు నానా రావు గారి భూమి. పైన తెలిపిన రెండు ఐటమ్స్ **మొత్తం=ఎ.00.64 సెంట్లు + ఎ.00.53 1/2 సెంట్లు=ఎ.01.17 1/2 సెంట్లు భూమి.**

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 13 అక్టోబర్ 2022న జారీచేయబడినది).

సం/- (జి.వాసుదేవరావు,)

రికవరీ ఆఫీసర్-I, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

# రైతులకు ఇబ్బంది లేకుండా ఇ-క్రాప్ నమోదు చేయాలి

**బాపట్ల, అక్టోబర్26, ప్రభాతవార్త:** జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేసిన ఈ క్రాప్ వివరాలను తనిఖీ చేయాలని జెసి కె.శ్రీనివాసరావు అధికారులను అదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో శుక్రవారం ఈక్రాఫ్ తనీఖీలు,స్పందన అర్జీలు,గృహనివేశస్థల పట్టాలు,సచివాలయాలు,ప్రభుత్వ ప్రాదాన్యత భవనాల నిర్మాణాలు,తదితర అంశాలపై రెవిన్యూ, పంచాయితిరాజ్ అధికారులతో జాయింట కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోరైతులకు ఇబ్బ ంది లేకుండా ఈక్రాప్నమోదు చేయాలన్నారు. రాబోయేరోజుల్లో రైతు భరోసాకేంద్రాల్లో ఈ క్రాప్ వివరాలు ప్రాధమిక రికార్డుగా ఉంటుందన్నారు.జిల్లాలో ఇంటినివేశన పట్టాలు కోసంవచ్చిన అర్జీలను 90 రోజుల్లోపరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలనిఆయన అదికారులకు అదేశించారు.జిల్లాలోకోర్టు కేసుల పై తహాశీల్దార్లు తక్షణమే స్పందించాలని,జిల్లాలోని భూములు రీసర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో సర్వే రాళ్లు పాతాలన్నారు.సచివాలయాల్లో ప్రజలకు సులభతరంగా అందించాలన్నారు.ప్రభుత్వం ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగవంతం గాపూర్తి చేయాలని,గ్రామాలో పారిశుద్య కార్యక్రమాలు చెపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారికె.లక్ష్మిశివజ్యోతి,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,ఒంగోలుజెడ్పీసిఇవో జాలిరెడ్డి,గుంటూరు జడ్పీ సిఇవో శ్రీనివాసరెడ్డి,చీరాల రెవిన్యూ డివిజన్ అదికారి సరోజిని,రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి పార్ధసారది,అద్దంకి తహాశీల్దార్ సుబ్బారెడ్డి,చీరాల తహాశీల్దార్ ప్రభాకర్,సంతమాగులూరు తహాశీల్దార్ అశోకవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెసి కె.శ్రీనివాసులు

# దీక్షాపరులకు సద్ది నిర్వహించటం నా పూర్వజన్మ సుకృతం

## -మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

**బాపట్లరూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త:**
దీక్షా పరులకు సద్ది కార్యక్రమాన్నినిర్వహించటం తనపూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నానని మాజి శాసన మండలి సభ్యులు,బిజెపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.పట్టణంలోని సోమేశ్వరస్వామి దేవాలయంలో దీక్షా పరులకు అన్నం సతీష్ప్రభాకర్ అద్వర్యంలో శుక్రవారం సద్ది కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ క్యాక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న అన్నం సతీష్ స్వామివారికి పడిపూజా కార్యక్రమాన్నినిర్వహించి సద్ది కార యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా తన అధ్వర్యంలో దీక్షా పరులకు సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తనకు ఇంతటి శక్తిని అదేవుడు ప్రసాదించాడన్నారు.గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా తక్కువ మంది భక్తులు దీక్షను చెపట్టారన్నారు.దీనిప్రభావంతో స్వామి వారిని భక్తులు దర్శించుకోలేకపోయారన్నారు.అన్ని పరిస్థితిలు సజావుగా ఉండటంతో మరళా ఈ ఏడాది ఎక్కువ మంది దీక్షను చెపట్టారన్నారు.ప్రతి ఏడాది స్వామి వారి అనుగ్రహంతో తాను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు.ఈ సద్ది కార యక్రమంలో అయ్యప్పలు,దీక్షాపరులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

## -జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ సాయిమార్కొండేయరెడ్డి

**మాచర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** వైసీపీ రైతు ప్రభుత్వమని, రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంభంపాడు రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ



సందర్భంగా సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ రైతులు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈక్రాప్, ఈకేవైసీలపై ఆరా తీశారు. అనంతరం సామూహిక ఎలుకల మందు నివారణకు బ్రోమిడలియోన్ మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జగదీష్రెడ్డి, ఏవో లక్ష్మారెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్రెడ్డి,వెంకటేశ్వర్లు, ప్రతాప్, నాగలక్ష్మి, అనురాధ, వెంకటేశ్వరరెడ్డి, నాగిరెడ్డి, ఆంజనేయరెడ్డి, ఆరికట్ల శంకర్రెడ్డి పాల్గొన్నారు.

# మాలధారులకు అన్నదానం

**మాచర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీమాత అన్నపూర్ణేశ్వరి ఆలయంలో శుక్రవారం మాలధారులకు అన్నదానం నిర్వహించారు. చిల్లంచర్ల వెంకటేశ్వర్లు దంపతులు, నల్లపాటి వీరయ్య దంపతులు ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామికి పడిపూజ చేశారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. కార్తీకమాసం అసాంతం మాలధారులతోపాటు భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పందిరి బాలగురవయ్య, చిన్ని సత్యనారాయణ, పాలువాయి భాస్కర్, వీరమళ్ల నాగేశ్వరరావు, రాచమడుగు ఆంజనేయులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# ధర్మవరంలో పారిశుద్ధ్య చర్యలు

**దుర్గి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**
ధర్మవరంలో శుక్రవారం పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మురుగు కాలువల్లోని పూడికను తొలగించే కార్యక్రమాన్ని ప్రొక్లెయినర్తో చేపట్టారు. గ్రామ సర్పంచ్ గంగారపు లక్ష్మీవెంకటరెడ్డి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, పారిశుద్యం పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

# సామూహిక ఎలుకల నివారణ

**దుర్గి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** సామూహిక ఎలుకల నివారణ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డియల్డిఒ దుర్గి మండల స్పెషల్ ఆఫీసర్ గబ్రునాయక్ అన్నారు. శుక్రవారం అడిగొప్పలలో వరి పొలాల్లో సామూహిక ఎలుకల నివారణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సామూహిక ఎలుకల నివారణకు బోమోడలియాన్ మందు ఉపయోగకరంగా ఉంటుందని ఒకసారి రైతులు ఆ మందును ఉపయోగించటం వలన ఎలుకల బారి నుండి పంటలను కాపాడుకోవచ్చన్నారు. ఎలుకల నివారణకు బోడిలియాన్మందును ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. 96 గ్రాముల నూకలు, 2 గ్రాముల నూనె, 2 గ్రాముల బోడిలీాన్ఎకరాకు రెండు లేదా మూడు ప్యాకెట్లను బొరియలలో పెట్టి ఎలుకలను సామూహికంగా నిర్మూలించవచ్చునని మండల వ్యవసాయాధికారి అమీర్రెడ్డి తెలిపారు. మందు మిశ్రమ తయారి వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హాఫీజుద్దీన్, విహెచ్ఏ సాంబశివనాయక్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

**:బాపట్ల, అక్టోబర్28, ప్రభాతవార్త:**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు.పట్టణంలోని 28 వ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధే ్యయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సిఎం వైఎస్ జగన్ పథకాలను


గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి

రూపొందించారన్నారు.నవరత్నాలు అనే పదకాన్ని అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు.ప్రజా రంజకపాలనను అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థను రూపొందించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నేరుగా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు.ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని ప్రభుత్వ సంక్షేమపదకాలు అందుతున్నాయా లేదా,ఏ విధంగా అందుతున్నాయి,ఎంత మేరకు లబ్ధి చేకూరింది.అనే విషయాలను ఆయనస్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్యార్డు కమిటి మాజి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, వైసిపి పట్టణపార్టీ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు,చేజర్ల నారాయణరెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,అవుట్సోర్సి ంగ్ కమిటి రాష్ట్ర డైరెక్టర్ గోరెముచ్చు పుష్పరాజ్యం,దరియాబి,పిల్లి శేఖర్,సయ్యద్ఫీర్,మాల్యాద్రి, గునివిని శ్రీనివాసరెడ్డి,జలిరామిరెడ్డి,కోట్రా కొండలు ,నాయకులు ,కార్యకర్తలు,సచివాలయసిబ్బంది, పాల్గొన్నారు.

# ఆదమరిస్తే ..అంతే సంగతి !

**కర్లపాలెం,,అక్టోబర్28,ప్రభాతవార్త:**
కర్లపాలెం,రేపల్లె రహదారిలోని కర్లపాలెం శివారులో తుంగభద్ర కాలువ పై పెద్ద గుంట పడి ప్రమాదకరంగా ఉంది.దీనివలన వాహనదారులు బాగా ఇబ్బంది పడటంతోపాటు ఎవరైనా జారి పడితే ఇక ప్రాణాలు నీళ్ళలో కలిసిపోయినట్లే ,ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి గుంతనుపూడా ్చలని లేదంటే నిండు ప్రాణాలు నీళ్లలో కలిపోవడం ఖాయం .అంటున్నారు స్థానికులు.. అధికారులు స్పందించాలి మరి..



# 13న దగ్గుమల్లివారిపాలెం ఆది ఆంధ్ర కో అపరేటీవ్ సొసైటీ సర్వసభ్యసమావేశం

**బాపట్లరూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త:** పట్టణంలోని జిబిసి రోడ్డు హెచ్పి గ్యాస్ గోడౌన్ ప్రక్కన గల క్రిష్టియన్ భవన్లో నవంబర్ 13వ తేది సాయిత్రం 3 గంటలకు ది దగ్గుమల్లి ఆది ఆంధ్ర కో అపరేటీవ్ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటి జివో నెంబర్ 547 యొక్క సర్వసభ్యసమావేశం నిర్వహించటం జరుగుతుందని ప్రసిడెంట్ గుండాల విజయ్డేవిడ్రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో వ్యక్తిగత పట్టాలు గురించి,రిట్పిటీషన్ నెంబర్ 9715 విషయంలో సంఘ సభ్యులైన మంచాల పీటర్,దగ్గుమల్లి సుభాషరావుల రిప్లయ్ నోటీసు మరోకసారి చర్చించుటం జరుగుతుందన్నారు.అదే విధంగా సంఘ సభ్యురాలు జోగి ఎలిజబెత్తు సభ్యత్వం గురించి ,సంఘ ప్రసిడెంట్ చే తెబడు ఇతర అంశాల గురించి చర్చింటం జరుగుతుందని ఆయన తెలిపారు.

# విద్యార్థుల ప్రతిభకు 'చెకుముకి' పరీక్ష దోహదం

**కర్లపాలెం,అక్టోబర్28,ప్రభాతవార్త:**
విద్యార్థులప్రతిభకు పదును పెట్టడానికి చెకుముకి పరిక్ష ఎంతో ఉపయోగక కరమని బాపట్ల జిల్లా జన విజ్ఞానే వేధిక అధ్యక్షులు వై.భాస్కరరావు అన్నారు. మండల పరిదిలోని ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థినీ,విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్ష పేపర్లను శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక ప్రతినిది పోలీసురావు అధ్యక్షత వహించగా భాస్కరరావు ముఖ్య అతిధిగాపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు పాఠశాల స్థాయిలో జరుగుతుందని అందులో ప్రదమ,ద్వితియ స్థానాలు పోందిన విద్యార్థులకు నవంబర్ 18వ తేదిన మండల స్థాయిలోనూ,తరా ్వత జిల్లా స్థాయిలోనూ ఈ చెకుముకిటాలెంట్ టెస్టులను నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,శ్రీనివాసరావు,మాధవి,ఉదయ్,కరుణాకర్,షకీనా తదితరులు పాల్గొన్నారు.



# సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి ముగ్గురు నూతన వైద్యులు

**సత్తెనపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** స్థానిక గవర్నమెంట్ హాస్పటల్లో ముగ్గురు డాక్టర్లు శుక్రవారం ఛార్జి తీసుకున్నారు. దానిలో ముఖ్యంగా ఇద్దరు ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్లు కాగా మరొకరు గైనకాలజిస్ట్ వచ్చారు. డాక్టర్ గిరిరాజు (ఎం.డి.)జనరల్ మెడిసిన్, డాక్టర్ సరస్వతి (ఎం.డి.) జనరల్ మెడిసిన్, డాక్టర్ సుమిత్ర (ఎం.ఎస్.) ఓబిజి కొత్తగా గవర్నమెంట్ హాస్పటల్లో ఛార్జి తీసుకున్నారు. వారిని హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, సయ్యద్ కాజా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఎప్పటినుంచో ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ అవసరం ఉందని అలాంటిది ఇప్పుడు ఇద్దరు ఎం.డి.జనరల్ మెడిసిన్ డాక్టర్లు రావడం సత్తెనపల్లి హాస్పటల్ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవతో డాక్టర్లు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రంలో హాస్పిటల్స్ సూపరింటెండెంట్, వెంకట్రావు, అభివృద్ధి కమిటీ సభ్యులు, డాక్టర్లు పాల్గొన్నారు.



# సచివాలయాల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

## -తెనాలి సబ్కలెక్టర్ గీతాంజలి శర్మ

**పొన్నూరు, అక్టోబరు 28,ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదేశించారు. పాత పొన్నూరులోని హరిజనవాడ-2 సచివాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక తహాశీల్దార్కు కూడా సమాచారం లేకుండా ఆకస్మికంగా రావడంతో సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు.


సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

సచివాలయంలో సిబ్బంది నిర్వహించే విధులను అడిగి తెలుసుకొన్నారు. క్యాష్బుక్, రికార్డులకు సంబంధించిన పలు రిజిష్టర్లను ఆమె పరిశీలించారు. ఎడ్యుకేషన్ అసిస్టెంట్ను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రతి నిత్యం ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని అడిగి తెలుసుకొన్నారు. నగదు సక్రమంగా జమ అవుతుందా.?లేదా? అన్న విషయాన్ని అడిగారు. బ్యాంకులో జమ చేసిన నగదుకు సంబంధించిన రశీదు నెంబర్ను క్యాష్బుక్లో ఎంటర్ చేయాలని సూచించారు. సచివాలయంలో సిబ్బందికి సంబంధించిన నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయం ద్వారా అందించే సేవలను సచివాలయం బయట ప్రదర్శించాలన్నారు. లోపల ప్రదర్శిస్తే ప్రజలకు ఏ విధంగా తెలుస్తుందని ప్రశ్నించారు. సచివాలయ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. రికార్డులన్నీ పక్కాగా ఉండాలన్నారు. సిటిజన్ ఔట్రీచ్ ప్రోగ్రాం జరుగుతుందా..?లేదా..? అని అడిగి తెలుసుకొన్నారు. ప్రతి రోజు సాయంత్రం 3గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమం జరుగుతుందా..? అని అడిగి తెలుసుకొన్నారు. సచివాలయాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, సిబ్బంది ఉన్నారు.

# 'ఉపాధ్యాయులు శిక్షణపై అవగాహన పెంచుకోవాలి'

## -మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, అక్టోబరు 28,ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు శిక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. స్థానిక శెట్టి కోటయ్య మెమోరియల్ పాఠశాలలో



3,4,5తరగతుల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణను ఆయన శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభమైనరీతిలో పాఠ్యాంశాలు అర్ధమయ్యేటట్లు బోధించాలన్నారు. అందుకోసమే ప్రభుత ్వం ఉపాధ్యాయులు ముందుగా శిక్షణను ఇస్తుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా నిత్య విద్యార్థి అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఆట, పాటల ద్వారా విద్యార్థులకు బోధిస్తే వారు సులభంగా గ్రహిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# రేషన్ మాఫియాను ఆదాయవనరుగా చూస్తున్న వైకాపా

## -మాజీ ఎమ్మెల్యే 'ధూళిపాళ్ల' ధ్వజం

**పొన్నూరు, అక్టోబరు 28,ప్రభాతవార్త:** విలువలకు తిలోదకాలిచ్చి రేషన్ మాఫియాను పెంచి పోషిస్తూ ఆదాయవనరుగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బర్నబాస్ హత్య కేసును చేధించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అనుచరులు నన్నపనేని వీరయ్యచౌదరి,


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు

కొఠారు వెంకటరమణ పేర్లు ఎఫ్ఐఆర్లో చేర్చకపోవడం దారుణమన్నారు. బర్నబాస్ హత్యకేసులో కుటుంబ సభ్యుల ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు. వైకాపా ముఖ్య నేతలను బర్నబాస్ హత్య కేసు నుంచి తప్పించారన్నారు. కేసులో పోలీసుల పాత్ర మొదటి నుంచి అనుమానాస్పదంగానే ఉందన్నారు. బర్నబాస్ కిడ్నాప్ అయ్యాక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే బర ్నబాస్ మరణించాడన్నారు. సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు చెప్పడం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. మృతుడి ఫోన్కాల్స్, వాయిస్ రికార్డులను పోలీసులు బహిర్గతం చేయాలన్నారు. బర్నబాస్ హత్యకేసులో అధికార పార్టీ నాయకుల ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న పొన్నూరు నియోజకవర్గంలో అకృత్యాలు బాగా పెరిగాయన్నారు. రేషన్ మాఫియా, గంజాయి వ్యాపారం వైకాపా నాయకుల కనుసన్నల్లో జరుగుతుందన్నారు. బర్నబాస్ భార్య పోలీసు ఉన్నతాధికారులను కలిసి వైకాపా పెద్దల హస్తం ఉందని చెప్పినా పోలీసులు పెడచెవిన పెట్టారంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తోందో అర్థమవుతుందన్నారు. బర్నబాస్ హత్యకేసును సమగ్రంగా విచారణ చేసి అసలైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, ఆకుల సాంబశివరావు, మొవ్వా వెంకటకృష్ణ, తోట ప్రసాద్, పిన్నమనేని కోటేశ్వరరావు, పఠాన్ అహ్మద్ఖాన్, బండారు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు పిలుపు

**పొన్నూరు, అక్టోబరు 28,ప్రభాతవార్త:** 31వ తేదీన జరిగే ఎఐటియుసి ఆవిర్భావ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు కోరారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టించి పని చేసే కార్మికులకు సకల సంపదను సృష్టించే కార్మికులకు, వారి కష్టానికి తగిన ప్రతిఫల ముండాలని హక్కుల సాధనకు ఏర్పాటు చేసిన మొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అని చెప్పారు. 1920 అక్టోబరు 31న బొంబాయిలో స్థాపించారని చెప్పారు. ఈ నెల 31న 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకొంటుందన్నారు. ఆంగ్లేయులను మన దేశం నుండి తరిమివేయడానికి జరిగిన పోరాటంలో కార్మికులు ముందుండి నడిచారన్నారు. కార్మికులకు సరియై వేతనాలు, బోనస్, ఎక్స్గ్రేషియో, పనిగంటలు ఆరోజుల్లోనే ఎఐటియుసి కార్మికులకు సాధించిపెట్టిందన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పతాకావిష్కరణలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో సయ్యద్ ఖాసిం, జంపని గోవిందరాజు తదితరులున్నారు.



# బిసిలపై వైకాపా దౌర్జన్యం దుర్మార్గం

## -మాజీ ఎమ్మెల్యే జీవి ఆరోపణ

**నూజెండ్ల,అక్టోబర్28,ప్రభాతవార్త:** మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలం ఆధీనంలో గల బొడ్డు మంగమ్మ, గుమ్మ వెంకటమ్మ, ఆవుల అలివేలు, బత్తుల అంజమ్మల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇలాంటి తొలగింపులు చేయడం సరికాదన్నారు. గ్రామంలోని వేబ్రిడ్జి పేరుతో బీసీ మహిళా కుటుంబాలకు చెందిన నివేశ స్థలాన్ని ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో బాధిత మహిళా సోదరుడు బీసీసెల్ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు, కుటుంబసభ్యులు అధికారులను అడ్డగించడంతో వారిని పోలీసులు ధౌర్జన్యంగా స్టేషన్‌కు తరలించారు. ఈ తోపులాటలో గోవిందరాజులకు ఆరోగ్యం క్షీణించడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా మాజీ ఎమ్మెల్యే జీ.వీ వారిని పరామర్శించారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు మీసాల మురళియాదవ్, వంకాయలపాటి పేరయ్య, నంబుల గురునాధం, కుంటా కోటిరెడ్డి, రోడ్డా వీరాంజనేయరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, పి.వి సురేష్, షమీమ్‌ఖాన్, అంజిరెడ్డి, లగడపాటి శ్రీను తదితరులు ఉన్నారు.



# 'మానవాళి అభ్యున్నతికి హక్కులే మూలం'

**వినుకొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా గుంటూరు లూథరన్ కమ్యూనిటి హాలులో జాతీయ అధ్యక్షులు రావూరి బాలురు అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబాసిడర్లు జి. గోపి, ప్రదీప్తిలు హాజరయ్యారు. గోపి మాట్లాడుతూ మానవుల అభివృద్ధికి హక్కులే మూలమన్నారు. మానవ హక్కులను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రదీప్తి పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సర్వీసులందించిన వారికి జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటుమాల అశోక్‌బాబు, రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి దులం మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే'బొల్లా'

**వినుకొండ, అక్టోబర్28, ప్రభాతవార్త:** స్థానిక లయోల స్కూల్ నందు పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజవకర్గం ఆటల పోటీల ఎంపికలు శుక్రవారం జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో వినుకొండ నుంచి ఎక్కువ మంది పాల్గొని మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడల్లో ప్రతి ఒక్కరు రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి షకీలా, మండల ఎంపిపి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రేమిడిచర్లలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

**బొల్లాపల్లి, అక్టోబర్28, ప్రభాతవార్త:** మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో రెండవ రోజు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పధకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. పేదలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో వైకాపా ముందుకెళుతుందని ఆశీర్వదించాలని కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీకి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణీ

**నూజెండ్ల, అక్టోబర్28, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) బోయపాటి రవిబాబు అన్నారు. మండలంలోని వి. అప్పాపురం రైతు భోరోసా కేంద్రం వద్ద సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. రైతులందరూ సామూహికంగా ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందు వినియోగించడం వల్ల వాటిని నివారించుకోవచ్చన్నారు. ఈ మందును ప్రభుత వ్ం వ్యవసాయ శాఖ ద్వారా నూరు శాతం రాయితీపై సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులకు బ్రోమోడయోలిన్ ఎలుకల మందు, నూకలు, నూనెతో తయారు చేసిన విషపు ఎరను పంపిణీ చేశారు. వినుకొండ మండలంలోని పెదకంచర్ల గ్రామంలో మండల వ్యవసాయాధికారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార ్యక్రమం నిర్వహించారు.

# వేబ్రిడ్జి నిర్మాణం నిమిత్తం స్థలం స్వాధీనం

## : తహశీల్దార్ మధుబాబు

నూజెండ్ల, అక్టోబర్28, ప్రభాతవార్త: మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామంలో ప్రభుత్వ అవసరాల నిమిత్తమే రెవిన్యూ శాఖ ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలాలు ఆక్రమణలు తొలగించడం





**మాట్లాడుతున్న తహశీల్దార్ మధుబాబు, స్వాధీనం చేసుకున్న స్థలం**

జరగిందని మండల తహశీల్దార్ జెట్టి మధుబాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వం వేబ్రిడ్జి మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో అన్ని గ్రామాలకు అనుసంధానంగా ఉన్న పాత ఉప్పలపాడు గ్రామాన్ని ఎంపిక చేసి సివిల్‌సప్లయ్స్ అధికారులు, మార్కెటింగ్ శాఖాధికారులు ఈ స్థలాన్ని పరిశీలించి వేబ్రిడ్జి ఏర్పాటు నిమిత్తం ఈ స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించాలనే ఆదేశాల మేరకు ఆక్రమణలు ఖాళీ చేయించడం జరిగిందని వివరించారు. సుమారు 20 సెంట్లు వేబ్రిడ్జికి కేటాయించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ అసరాల నిమిత్తం ప్రభుత్వ భూములు, స్థలాలు స్వాధీనం చేసుకునే అధికారాలు రెవిన్యూశాఖకు ఉన్నాయని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అసత్యాలు ఆపకుంటే పరువునష్టం దావా

## : ఎమ్మెల్యే 'గోపిరెడ్డి' హెచ్చరిక

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ప్రతి నిత్యం అసత్యాలు, అబద్దాలతో విషం చిమ్ముతూ ప్రజలలో వ్యక్తిగతంగా, పార్టీపరంగా ఆరోపణలు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోబోమని, పరువునష్టం దావా వేయడంతో పాటు అదే స్థాయిలో తిరిగి సమాధానం చెప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. టిడిపి విమర్శలపై శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి ఖండించారు. మతితప్పి ఆర్టీసీ స్థలం వైకాపా నాయకులు ఆక్రమించుకున్నారని, గంజాయి, గుట్కాల వ్యాపారం చేస్తున్నారని, మట్టి అమ్ముకుంటున్నారని, ఇష్టానుసారంగా టిడిపి విమర్శలు చేయడం దారుణంగా ఉందన్నారు. పెట్లూరివారిపాలెంలో గుట్కాలు విక్రయిస్తూ పట్టుబడింది టిడిపికి చెందినవారని, ఇప్పటికే నాలుగు సార్లు వారిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఎంఐఎం మస్తాన్‌వలిపై 2020లో దుర్గి పోలీస్‌స్టేషన్‌లో గుట్కాలు, గంజాయికి సంబంధించి కేసు ఫైల్ అయ్యిందన్నారు. అప్పటి నుండి కనీసం ఆయన బెయిల్ కూడా తీసుకోకుండా బయట తిరుగుతున్నాడని, దీంతో అక్కడి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. దీని వెనుక కూడా తాను ఉన్నానని చెప్పడం అన్యాయమన్నారు. ఆర్టీసీ స్థలం వద్ద మసీదు నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది, నిర్మాణ పనులు ప్రారంభించింది తామని తెలిపారు. రాష్ట్రంలో 17 చోట్ల ఆర్టీసీ స్థలాలు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడ చిరు వ్యాపారులు నష్టపోకూడదని వారికి మరోచోట స్థలాలు చూపించామని తెలిపారు. దీనికి కూడా బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎముకల డాక్టర్లను ఎవరిని అడిగినా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హాస్పటల్‌లో చేసే మోసాలు చెప్తారన్నారు. కాలులో రాడ్డు తీయకుండా తీసినట్లు, వేయకుండా వేసినట్లు మోసం జరుగుతుందన్నారు. మందుల షాపులో అమ్మే మందులు, క్రీములు దేశంలో ఎక్కడా దొరకవన్నారు. అవన్నీ ప్రత్యేకంగా ఆయన కోసం తయారు చేస్తారన్నారు. నొప్పి అంటే మోకాళ్ళకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు అడ్డదిడ్డంగా చేసే జీవితం అతనిదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.



**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

# రక్తదానం ప్రాణదానంతో సమానం : జిల్లా ఎస్పీ

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఆయన సతీమణి ఉమాదేవి అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఆయన సతీమణి ఉమాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోలీస్ అధికారులు, విద్యార్థులు రక్తదానం చేశారు. 53వ సారి గ్రామీణ సి.ఐ.భక్తవత్సలరెడ్డి రక్తదానం చేయగా ఎస్పీతో పాటు అధికారులు సి.ఐ.భక్తవత్సలరెడ్డిని అభినందించారు. బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధులు డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో బత్తుల మురళీధరరావుతో పాటు శరత్‌బాబు, డాక్టర్ సృజన, రామాంజనేయులు, వీరారెడ్డి, అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీ చిన్నికృష్ణ పాల్గొన్నారు.




**కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఆయన సతీమణి ఉమాదేవి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు**

# మత్తుపదార్థాల కేంద్రంగా నరసరావుపేట

## -తెదేపా ఇన్‌చార్జి డాక్టర్ అరవింద్‌బాబు విమర్శ

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

నరసరావుపేట కేంద్రంగా గుట్కా, మత్తు పదార్థాలు ఎక్కువగా ఉంటున్నాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆరోపించారు. అధికారపార్టీ నాయకులు, పోలీసుల అండతోనే గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నాయన్నారు. స్థానిక పోలీసులు, ఉన్నతాధికారులు నెలనెల మాముళ్ళు తీసుకుంటున్నారని ఆరోపించారు. భూకబ్జాలు పెరిగాయన్నారు. గుట్కాలు నరసరావుపేట నుండి ఇతర నియోజకవర్గాలకు సరఫరా అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి శిక్షించాలన్నారు. కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని తెలిపారు. ఈ వ్యాపారానికి సంబంధం ఉన్న అధికారపార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# ఎలుకల నివారణ మందు పంపిణీ

**సత్తెనపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో వరి పండించే గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ కొరకు ప్రతి రైతు భరోసా కేంద్ర నందు బ్రోమోడయోలిన్ అనే ఎలుకల మందును ఉచితంగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భ్రుగుబండ గ్రామంలో ఏడిఏ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో ఎలుకల బెడద ఎక్కువగా ఉందన్నారు. బ్రోమోడయోలిన్ ఎలుకల మందు 20 గ్రాములు, నూనె 20 గ్రాములు, 960 గ్రాములు నూకలలో కలుపుకోవాలని రైతులకు సూచించారు. రైతులు తమ పంటలను ఎలుకల బెడద నుండి కాపాడుకోవాలన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎంపిడిఓ సత్యనారాయణ, డిసిసిబి ఆఫీసర్ నాగ శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వామ్మో.. ఇదేం రహదారి...! అధికారులూ.. ఆలకించండి సారూ..

**సత్తెనపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పట్టణంలోని 31వ వార్డు మెయిన్‌రోడ్డు నుండి అంబేద్కర్‌నగర్‌కు, వావిలాలనగర్‌కు నిరంతరం ప్రజలు, ద్విచక్ర వాహనదారులతో రాకపోకలు సాగుతాయి. రెండు వైపులా వెళ్ళే కూడలి వద్ద తరచూ ప్రమాదకర సంఘటనలు జరుగుతూ గత రెండు మూడు సంవత్సరాలలో పది సంవత్సరాల వయస్సు గల బాలుడు, 25 సంవత్సరాల వివాహిత ప్రాణాలు కోల్పోడమే కాక పలువురు తీవ్రంగా గాయపడిన పరిస్థితులు ఉన్నాయి. కనుక సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు, స్పీడ్ బ్రేకర్లు, నేమ్ ప్లేట్స్ లేదా రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



# నరసరావుపేటలో గ్రీనరీకి రూ.70 లక్షలు వ్యయం

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గ్రీనరీని అభివృద్ధి చేసేందుకు రూ.70 లక్షలు వ్యయం చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్, పురపాలక సంఘం సంయుక్తంగా గ్రీనరీ అభివృద్ధిని ప్రారంభించామన్నారు. తొలి విడతలో రూ.28 లక్షలతో పట్టణంలోని 12 ప్రధాన రహదారులలో అభివృద్ధి చేస్తున్నామని, మొక్కలు నాటి ఏడాది కాలం సంరక్షణ బాధ్యతలను టెండర్ ద్వారా కేటాయించామన్నారు. సెకండ్ ఫేస్‌లో రూ.38 లక్షలతో సెంట్రల్ డివైడర్ ఫెన్సింగ్, మొక్కల పెంపకం, పబ్లిక్ ప్రాంతాలలో గ్రీనరీ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మానందరెడ్డి పార్కులను చిన్నారుల కోసం, పెద్దల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.రవీంద్ర, ఎం.ఇ.శ్రీనివాసరావు, డి.ఇ.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



**కేబీఆర్ పార్కులో గ్రీనరీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు**

# గ్రామ సర్వేయర్లతో తహశీల్దార్ సమీక్ష

**నకరికల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

మండలంలోని గ్రామ సర్వేయర్లతో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షణ పథకంపై సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. తహశీల్దార్ సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ త్రిపురాపురం, నర్సింగపాడు గ్రామాలలో రీ సర్వే చివరి దశలో ఉందన్నారు. చాగల్లు, చీమలమర్రి, చల్లగుండ్ల, చేజర్ల గ్రామాలలో డ్రోన్ ద్వారా సర్వే జరుగుతుందన్నారు. ఈ నాలుగు గ్రామాలలో రీ సర్వే పూర్తవుతుందన్నారు. ఓఆర్ఐ షీట్ వచ్చేలోపు గ్రామస్థాయిలో సర్వే సిబ్బంది రెవిన్యూ రికార్డులను సిద్ధం చేసుకోవాలని తహశీల్దార్ సురేష్ తెలియజేశారు.



**సమీక్షలో మాట్లాడుతున్న తహశీల్దార్ సురేష్**

# పల్నాడు స్కూల్‌గేమ్స్ ప్రారంభం

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పలనాడు స్కూల్ గేమ్స్ అసెంబ్లీస్థాయి సెలక్షన్స్ స్థానిక స్టేడియంలో ప్రారంభమయ్యాయి. రాయలసీమ కాలేజ్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ మాజీ ప్రిన్సిపాల్ సూరా గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఆడి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశప్రగతిని పెంపొందించాలన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయాలని గోపాల్‌రెడ్డి సూచించారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. అసెంబ్లీ స్థాయిలో ఎన్నికైనవారు జిల్లా స్థాయి పోటీలకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు, తిరుమలబాయి, ఝాన్సీ, చిన్నరామయ్య, సురేష్, భారతీ, ప్రీత్‌కుమార్, గంగమ్మ, వెంకటరామయ్య, ఇజ్రాయిల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# 'జగనన్న ఇంటి స్థలాల అమ్మకాలు నిలిపివేయాలి'

**నకరికల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పేదలందరికీ ప్రభుత్వం జగనన్న ఇళ్ళ కాలనీకి సంబంధించి స్థలాలు ఇచ్చిందని, అయితే లబ్దిదారులు ఆ స్థలాలను విక్రయిస్తున్నారని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. పేదలకు ఇచ్చిన స్థలాలు పదేళ్ళ పాటు అమ్మడానికి, కొనుగోలు చేయడానికి అవకాశం లేదని ప్రభుత్వం చెప్తుందన్నారు. అయితే లబ్దిదారులు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎలాంటి రాతపత్రం లేకుండా మాట ఒప్పందం చేసుకొని నిర్మాణ సామాగ్రి ధరలు పెంచుతున్నారని తెలిపారు. సెంటు భూమి సరిపోదని స్థలాలు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఆర్థికస్థోమత లేకపోవడం, తప్పనిసరిగా ఇల్లు కట్టాలనే నిబంధన పెట్టడం వలన స్థలాలను అమ్మేసుకుంటున్నారని తెలిపారు. జగనన్న కాలనీపై రియల్‌ఎస్టేట్ వ్యాపారులు చౌకగా స్థలాన్ని కొనుగోలు చేసి లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వైదన వెంకట్, వెంకటేశ్వర్లు, సైదా తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

**నకరికల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పట్టణంలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. శాంతినగర్ ఫిల్టరేషన్ ప్లాంట్‌కు మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. ప్లాంట్‌ను 30వతేదీన షట్‌డౌన్ చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా 30వతేదీ ఆదివారం సాయంత్రం, 31వతేదీ సోమవారం ఉదయం మంచినీటి సరఫరా ఉండదన్నారు. 1వతేదీ మంగళవారం యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని పురపాలక సంఘానికి సహకరించాలని కమిషనర్ డి.రవీంద్ర కోరారు.

# ఎడ్వర్డుపేటలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

**రొంపిచర్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని ఎడ్వర్డుపేట గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ చిట్టి ఎర్రయ్య ప్రారంభించారు. పల్నాడు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి, మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్, డాక్టర్ రేవతిబాయి, డాక్టర్ నరసింహారెడ్డిలు వైద్యసేవలను అందించారు. బిపి, షుగర్, థైరాయిడ్ వంటి వ్యాధులకు, సాధారణ జబ్బులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# అగ్నిప్రమాద బాధితులకు రూ.30 వేల ఆర్థికసాయం

**నరసరావుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

అగ్ని ప్రమాద బాధితులకు రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్‌లు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో 12 దుకాణాలు దగ్ధం కావడం బాధాకరమన్నారు. దుకాణ యజమానులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.30 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్‌ల నుండి ముద్ర లోన్లు వారికి అందే విధంగా చూస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో బ్రిడ్జి డ్యామేజీకి సంబంధించి సంబంధితశాఖల ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని తెలిపారు. యజమానులు దుకాణాలను తీసుకొని యధావిధిగా వ్యాపారాలు చేసుకోవాలని, వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు.



# ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో సెంట్రల్ జోన్ పోటీలు

**నకరికల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌సెంట్రల్ జోన్ అంతర్‌జిల్లాల మూడు రోజుల క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. కృష్ణా జిల్లా - పశ్చిమ గోదావరి జిల్లాల జట్ల మధ్య జరుగుతున్న పోటీలలో ఓవర్‌నైట్ స్కోర్ ఎనిమిది వికెట్ల నష్టానికి 368 పరుగులతో కృష్ణా జట్టు ఆట ప్రారంభించి 389 పరుగులకు ఆలౌట్ అయ్యింది. పశ్చిమ గోదావరి జిల్లా జట్టు 309 పరుగులు చేసింది. ఆ జట్టులో ప్రణీత్ 112 పరుగులు, రేవంత్ 87 పరుగులు చేశారు. తొలుత గుంటూరు న్యూ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు పి.సునీల్‌రత్నకుమార్ మరణానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అధ్యక్షులు ఎంఎస్‌బివి రమణమూర్తి, కార్యదర్శి దాసరి రమేష్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు పాల్గొన్నారు.

# నేడు మెగా జాబ్ మేళా

**అచ్చంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

పెదకూరపాడు నియోజకవర్గస్థాయి క్రోసూరు మండలం నందు శనివారం క్రోసూరు జెడ్పీ హైస్కూల్ నందు మెగా జాబ్‌మేళా జరుగుతుందని ఏపిఎం సలీం శుక్రవారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువతీ యువకులు, 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు పదవ తరగతి నుండి పిజీ వరకు అందరూ అర్హులు. కావున అచ్చంపేట మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోగలరు. ఈ కార్యక్రమానికి 35 కంపెనీలు రానున్నాయి. నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావచ్చన్నారు. హాజరగు సమయంలో తమ వద్దనున్న అన్ని రకాల సర్టిఫికెట్స్ జిరాక్స్‌లు, బయోడేటాను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. అచ్చంపేట మండలంలోని యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని ఏపిఎం సలీం తెలియజేశారు.

# సీనియర్ జర్నలిస్టు రాఘవాచారి వర్ధంతి

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : జీవితాంతం నిబద్ధత కల కమ్యూనిస్టుగా జీవించిన చక్రవర్తుల రాఘవాచారి ప్రతిభలో సంపాదక చక్రవర్తి అని 28ఏళ్ళపాటు విశాలాంధ్ర పత్రికకు



సంపాదకులుగా ఉన్న రాఘవాచారి,ప్రజాపక్ష పాత్రికేయుడిగా అందరి అభిమానం పొందారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు రాఘవాచారి 3వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సాహిత్యం,సంగీతం,లలిత కళలు,సినిమా, సాంఘీక, పౌరాణిక, నాటకాలు, రాజకీయాలు, న్యాయశాస్త్రం తదితరాల్లో లోతైన పరిజ్ఞానం గల రాఘవాచారి బహుముఖ ప్రజ్ఞాశాలి,ఆయన ఓ నడుస్తున్న గ్రంధాలయంగా పేరొందరన్నారు. రైతు గ్రంధ రచయిత జొన్నలగడ్డ రామారావు మాట్లాడుతూ ఎడిటోరియల్,ఆయన చేసే ప్రసంగాలు చాలా విజ్ఞానదాయకంగా ఆలోచింపచేసే విధంగా ఉండేవన్నారు. విజయవాడలో రాఘవాచారి లేకుండా ఏ సంగీత,సాహిత్య సభ జరిగేది కాదన్నారు. కార్యక్రమంలో ఇందుశేఖర్,చంద్రయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బిసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల ద్రోహి సిఎం జగన్ : తెదేపా నేతల ఆరోపణ

మంగళగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త : మంగళగిరి పట్టణ 21వ వార్డు,రత్నాలచెరువు కట్ట,సూర్యనారాయణ నగర్,మాజీ కౌన్సిలర్ చిలక బసవమ్మ ఇంటి దగ్గర నుండి "బాదుడే బాదుడు" కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు రాష్ట్ర సాధికారిక సమితి కార్యవర్గ సభ్యుడు ఊట్ల శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో



తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యావసర సరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ,కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి ఎసీస్,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని జాతీయ ఎస్సీ కమీషన్ కూడా అభిప్రాయపడింది. అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మంగళగిరి నియోజకవర్గ వ్యవహారాల సమన్వకర్త నందం అబద్దయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పేరం ఏడుకొండలు,కార్యదర్శి సారమేకల మాధవి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాగకిషోర్‌కు మరో పేటెంట్



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు28, ప్రభాతవార్త: వర్సిటీలోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం కోఆర్డినేటర్ డా॥భవనం నాగకిషోర్‌కు మరొక పేటెంట్ లభించింది. 'డ్యూయల్ ఫ్రీక్వెన్సీ మల్టిపుల్ ఇన్‌పుట్ మల్టిపుల్ అవుట్‌పుట్ ప్యాచ్ యాంటెన్నా శ్రేణితోకూడిన కె యు బ్యాండ్ అప్లికేషన్‌ల కోసం కోసెకెంట్ స్క్వేర్డ్ ప్యాటర్న్' అనే అంశంపై పరిశోదనా పత్రం సమర్పించినందుకు పబ్లికేషన్ ఆఫ్ ద పేటెంట్ ఆఫీస్ నుంచి పేటెంట్ ఇచ్చారు. నాగకిషోర్‌తో పాటు అతని పరిశోధకుడు అయ్యదేవర మురళీధర విఠల నాగమారుతిలు సంయుక్తంగా ఈ పరిశోధనా పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పేటెంట్ గ్రహీతలు నాగకిషోర్, నాగమారుతిలను అభినందించారు. ఈసందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, పీజీ కోర్సుల పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబులు ఉన్నారు.

# వర్సిటీలో 'వికాస' ఎన్నికల సందడి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 28, ప్రభాతవార్త: వర్సిటీ ఉద్యోగ సంఘం (వికాస) ఎన్నికలకు రంగం సిద్ధమైంది. గత కార్యవర్గం పదవీకాలం జూన్/జూలైతో ముగిసింది. అనంతరం నూతన కార్యవర్గం ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించాలని ఉద్యోగులు కోరడంతో వర్సిటీ గత ఎన్నికల అధికారిగా పనిచేసిన ఆచార్య ఎస్.మురళీమోహన్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఈక్రమంలో రెండు ప్యానల్‌లుగా ఉద్యోగులు ఎన్నికలబరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ కోసం ప్యానల్ వారు ఎన్నికల అధికారితో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలో నవంబరు 5, 11తేదీలలో ఒక తేదీని నిర్ణయించనున్నారు. అయితే ఒక ప్యానల్ 5వ తేదీ అని, మరొక ప్యానల్ 11వ తేదీ అంటూ ముందుగానే ప్రచారాలు చేసుకోవడం గమనార్హం. రెండు ప్యానళ్ళ నుంచి పోటీలో నిలిచే ఉద్యోగులు గడిచిన 3నెలలుగా తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఉద్యోగులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని, తమ ప్యానల్‌ను గెలిపించాలని కోరుతున్నారు. కొందరు ఉద్యోగులు గత కార్యవర్గం ప్యానల్‌కు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు ఉద్యోగులు వారికి పోటీగా నిలిచిన మరొక ప్యానల్‌తో సహవాసం చేస్తున్నారు. గతంలో మాదిరిగానే కొందరు ఉద్యోగులు అన్ని అస్త్రాలను, బల ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. పోటీలో ఉంటామనుకున్న ఉద్యోగులు కొందరిలో మాత్రం గెలుపుధీమా వ్యక్తమౌతుంది. ఇదిలాఉంటే సీనియర్ ఉద్యోగులు ఎన్నికలు నిర్వహణ ఎందుకులే ఏకగ్రీవం చేసుకుందామా అంటూ తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇరు ప్యానల్ అభ్యర్థులను కలిపి ఒకే ప్యానల్‌గా మార్చి ఏకగ్రీవం చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనికి అధిక సంఖ్యలో ఉద్యోగులు మద్దతు తెలుపుతున్నారు. ఈ విధానం వల్ల ఉద్యోగులకు ఎన్నికల ఖర్చు మిగులుతుంది. వారిలో ఎటువంటి ద్వేషభావాలు లేకుండా, గెలుపుఓటములుల ప్రభావం తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఉద్యోగుల్లో స్నేహభావం పెరిగి అందరిలో సమానభావన కలుగుతుందనే ఆశాభావం వ్యక్తమౌతుంది. ఎన్నికల ఏకగ్రీవానికి రెండు ప్యానల్ అభ్యర్థులు అంగీకరిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న 'శిద్దా' దంపతులు

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్త**

విజయవాడ,శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గా అమ్మవారిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు,అర్చకులు,వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులను అందుకున్నారు. ఆలయ అర్చకులు,అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి తీర్థప్రసాదాలు అందచేసి శాలువలతో ఘనంగా సత్కరించారు.



# 30న మీడియా డైరెక్టరీ ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా ఆదివారం సాయంత్రం సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువకళావాహిని నిర్వహణలో వైకే గురుప్రసాద్ మీడియా డైరెక్టరీ-2023 ఆవిష్కరణ జరుగుతుందని ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో యువకళావాహిని అధ్యక్షులు కళా వాచస్పతి లంక లక్ష్మీనారాయణ తెలిపారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

**పెదకూరపాడు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి బాలునాయక్ మండలంలోని పలు గ్రామాల్లో పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయశాఖ ద్వారా బ్రోమోడయోలిన్ అనే ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేశారు.

మండలంలోని బలుసుపాడు, కాశిపాడు, కంభంపాడు, 75 తాళ్ళూరు, జలాలపురం గ్రామాలలో ఉచితంగా బ్రోమోడయోలిన్ అనే ఎలుకల మందును వ్యవసాయశాఖ ద్వారా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శాంతి, ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

# 'వేగేశన' ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు అభినందనీయం

బాపట్ల,అక్టోబర్28,ప్రభాతవార్త: పేదల పక్షాన పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ,బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశంపార్టీ జిల్లా పార్లమెంట్ పార్టీ అద్యక్షులు ఏలూరి సాంబశివరావు అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి

**బడుగు,బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే తెదేపా ఆవిర్భావం**
**-జిల్లా పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు**

సందర్భంగా బాపట్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యం లో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఏలూరి సాంబశివరావు,చీరాల పార్టీఇన్‌చార్జ్ ఎం.ఎం కొండయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పేదలకు కూడు,గుడ్డ అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే అదే స్పూర్తితో నారా చంద్రబాబు నాయుడు అన్నక్యాంటన్‌లు ఏర్పాటు చేసి రూ.5లకే నాణ్యమైన భోజనం పెట్టారన్నారు. పేదవాడికి అన్నం పెట్టె క్యాంటిన్లను వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే వాటినిపూర్తిగా తొలగించారన్నారు. ముఖ్యమంత్రి క్రూర మనసత్వానికి నిదర్శనమే అన్నకా ్యంటిన్ల తొలగింపు అని అన్నారు. అధికారం శాశ్వాతం కాదని నాయకులువస్తుంటారు పోతుంటారన్నారు. కాని ఎవ్వరూ వచ్చినా ప్రజలకు మంచిచేయాలేకాని జగన్ రాక్షసంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బ ంది పెట్టడం మంచి పద ్ధతి కాదన్నారు. పేదవాడు భోజనం చేసే కా ్యంటిన్లను గత మూడు సంవత్సరాల నుంచి ఎందుకు మూతవేశారన్నారు. అవి ఈ నాడు శిధిలావస్థకుచేరుకున్నాయన్నారు. పేద వాడు కడుపు నిండా భోజన చేయడం వైసిపి పార్టీకి ఇష్టంలేదా అని ప్రశ్నించారు. అధాయం వచ్చే ఏపనిని వైసిపి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగినబుద్ధి,గుణపాఠం చెబుతారన్నారు. చీరాల నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ ఎం..ఎం కొండయ్య మాట్లాడుతూ పార్టీ పిలుపుమేరకు అన్న కా ్యంటిన్ ఏర్పాటు చేస్తున్న వేగేశన నరేంద్రను అభినందించారు. వైసిపి ప్రభుత్వం టిడిపిని ఎంత తొక్కాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో తిరిగి వస్తామనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. రాబోయేరోజుల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి బాపట్ల జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేద్దామన్నారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్‌వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి గుర్తులనుచెరిపేయాలనే దురద్దేశ ంతో అన్నకా ంటిన్‌లను తొలగించారన్నారు .నాడు ఎన్టీఆర్ రూ.2లకే బియ్యం ఇస్తే తర్వాత నారా చ ంద్రబాబు నాయుడు రూ.5లకే నాణ్యమైన భోజనం పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మన బాపట్లలో ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్న కా ్యంటిన్ ఏర్పాటు చేశామన్నారు. వివిధ పనుల నిమిత్తం బాపట్ల వచ్చేవారు. చిరు ఉద్యోగులు,రోజువారి కూలీలకు అండగా ఉచితంగా ఉచితంగా భోజనం పెడుతుంటే వైసిపి నాయకులు వీటిని కూడా అడ్డుకోవాలని చూడటందారుణమన్నారు. అన్న కా ్యంటిన్ నిర్వహాణకు తోడ్పాటు నందిస్తున్న పార్టీ నాయకులకు,శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం అన్న కా ్యంటిన్‌ను ప్రారంబించి పేదలకు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతాజయప్రకాష్‌నారాయణ,సలగల రాజశేఖర్ బాబు,మాజి ఎంపిపి మానంవిజేత,పట్టణపార్టీ అద్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మండలపార్టీఅద్యక్షులు ముక్కామల శివ,పల్లంసరోజిని,కోలా ్ల వీరయ్య చౌదరి,దయా బాబు, రావిపూడి నాగమల్లెశ్వరరావు,పమిడి బాస్కరరావు,ఏపూరి భూపతిరావు,అబ్జుల్,టి.నారాయణ,నాయకులు,కార్యకర్తలు,తది తరులు పాల్గొన్నారు.





అన్నా క్యాంటిన్‌ను ప్రారంబిస్తున్న టిడిపి జిల్లా పార్లమెంట్ పార్టీ అద్యక్షులు ఏలూరి సాంబశివరావు,చీరాల పార్టీ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య,బాపట్ల ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ. అన్న క్యాంటిన్ ప్రారంభోత్సవసభలో మాట్లాడుతున్న ఏలూరిసాంబశివరావు

# అనుపాలెంలో ఎలుకల నివారణ కార్యక్రమం

**రాజుపాలెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని అనుపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వెంకటనరసయ్య అధ్యక్షతన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రత్యేక అధికారి సంజీవరావు మాట్లాడుతూ వరిసాగు చేసే ప్రతి రైతు బ్రోమోడయోలిన్ అనే విషపు ఎర్రను తీసుకెళ్ళి ఎలుకల గొయ్యలలో పెట్టి నివారించుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి వెంకటనరసయ్య మాట్లాడుతూ వరిపంటకు ఎలుకలు నష్టం కలిగిస్తాయని, విషపు ఎర్రను ప్యాకెట్లుగా తయారు చేసి ఎలుకల కన్నాలలో వేయాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారి టి.శ్రీనివాసరావు, సర్పంచ్ వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఉషారాణి, ఎంపిటిసి కోటేశ్వరమ్మ, విఆర్ఓ వేదాంతరావు, విఎఎ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో నిషేధిత గుట్కాల పట్టివేత

**పెదకూరపాడు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ప్రభుత్వాన్ని నిషేధించిన ఖైనీ, గుట్కా ప్యాకెట్లను సుమారు 31 బ్యాగులను పెదకూరపాడు ఎస్ఈబి



అధికారులు వలపన్ని పట్టుకున్నారు. పక్కా సమాచారంతో టాటా ఏసి వాహనంలో అమరావతికి చెందిన వ్యాపారి అప్పారావు అనుచరులపై నిఘా వేసి తరలిస్తున్న 31 సంచులను స్వాధీనం చేసుకున్నారు. పెదకూరపాడు సమీపంలో వాహనం తనిఖీ చేసి నిషేధిత ఖైనీ, గుట్కా సంచులను స్వాధీనపరుచుకొని ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.వెంకటేశ్వరరావు, సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి 'అంబటి'

**సత్తెనపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా మూడు బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చారు. నూతన బస్సులను రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాలు అధికంగా ఉన్నప్పటికీ ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు అందుబాటులో ఉంటూ నామమాత్రపు ఛార్జీలతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందన్నారు. టిడిపి హయాంలో ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తే వైకాపా ప్రభుత్వ హయాంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో తిరిగి విలీనం చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ లాభాల కోసం కాదని సామాన్యుడి సేవ కోసం అని మంత్రి రాంబాబు అన్నారు. అనంతరం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు

## : మంత్రి 'అంబటి'

**రాజుపాలెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేశామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. రాజుపాలెం మండలంలోని బీరవల్లిపాయ, రామిరెడ్డిపేట గ్రామాలలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు రూ.20 లక్షల నిధులను సచివాలయ పరిధిలో కేటాయించిందన్నారు. అభివృద్ధిని వేగవంతం చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. సి.సి.రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మౌలికవసతులు కల్పించాలన్నారు. గడపగడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను మంత్రి అంబటి వివరించారు.



సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, నాయకులు ఎం.సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ నూర్‌బాషా, ఎంపిటిసి సుభాని, బి.శ్రీనివాసరావు, అచ్యుత శివప్రసాద్, ఎంపిడిఓ టి.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పక్షవాతం...అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయం!

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా సంభవించే మరణాల్లో గుండెపోటు తర్వాత పక్షవాతం అతిపెద్ద మృత్యు కారకంగా పరిణమిస్తున్న అంశం. ప్రతి నలుగురిలో ఒకరు పక్షవాతం బారినపడుతున్నారు. ప్రతి ఆరు సెకన్లకు ఒకరు మరణిస్తున్నారంటే పరిస్థితి తీవ్రత ఆందోళన కలిగిస్తుంది. శరీరాన్ని నియంత్రించే మెదడు రిమోట్ కంట్రోల్ వంటిది. అలాంటి మెదడులో ఏమైనా సమస్య తలెత్తితే అది శరీరం మొత్తాం ప్రభావం చూపుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి ఏటా కోటి డెబ్బై లక్షల మందికి పైగా పక్షవాతం బారిన పడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో వయస్సు పైబడినవారిలో మాత్రమే కనిపించే పక్షవాతం నేడు తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా చిన్న వయస్సు వారిలో సంభవించడం గమనార్హం. మెదడుకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో పూడికలు ఏర్పడి రక్త సరఫరాలో అవాంతరాల కారణంగా పక్షవాతం వచ్చే ప్రమాదముంది ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పక్షవాతం పై ప్రత్యేక కథనం.

**--పక్షవాతానికి గల కారణాలు,లక్షణాలు :**

మెదడు రక్తనాళాల్లో సంభవించే విద్యుత్ తరంగాల ఆవేశకావేశాల కారణంగా పక్షవాతం సంభవిస్తుంది. ధూమపానం,మద ్యపానం వంటి చెడు వ్యసనాల కారణంగా రక్తనాళాలు చిట్లిపోయి పక్షవాతానికి దారి తీస్తోంది. హృద్రోగులు, స్థూలకాయులు,అధిక ఒత్తిడికి గురయ్యేవారు అధికంగా పక్షవాతానికి గురవ్వడం పక్షవాతానికి గల ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు,పక్షవాతం వచ్చిన



సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చక్కా శివరామకృష్ణ



న్యూరాలజిస్ట్ డాక్టర్ బాలకృష్ణ



సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్

వారిలో మాట తడబాటు,మూతి ఒంకరబోవడం,చూపు మందగించడం,కాళ్ళు చేతులు నిస్సత్తువగా మారి స్వాధీనం కోల్పోవడం వంటివి లక్షణాలుగా చెప్పవచ్చు.

**--తొలి నాలుగు గంటలు ఎంతో అమూల్యం : సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చక్కా శివరామకృష్ణ**

పక్షవాతానికి గురైన వారికి మొదటి నాలుగు గంటలు ఎంతోకీలకం,తొలి నాలుగు గంటల్లోపు రోగిని ఆస్పత్రికి తరలించి తక్షణ వైద్యం అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి రక్షించి వైకల్యం బారిన పడకుండా కాపాడవచ్చు,స్ట్రోక్ లక్షణాలు కనిపించిన కొందరిలో గంటలోపు రికవర్ అయ్యే అవకాశాలున్నాయి. అలాంటి వారికి మరోమారు పక్షవాతం బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో పక్షవాతం వస్తే మంచానికే పరిమితమవ్వాలనే అపోహలుండేవి. అభివృద్ధి చెందిన వైద్యరంగంలో అధునాతన మందులతో పాటు రోగికి తక్షణ ఉపశమనానికి టిపిఏ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి.

**--మూఢ నమ్మకాలతో శాశ్వత వైకల్యం : న్యూరాలజిస్ట్ డాక్టర్ ఆర్.బాలకృష్ణ**

పక్షవాతం పట్ల ప్రజల్లో సరైన అవగాహన లేక చాలామంది బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు మూఢ నమ్మకాలతో నాటువైద్యుడ్ని ఆశ్రయిస్తూ శాశ్వత అంగవైకల్యం బారిన పడటం దురదృష్టకరం, మధుమేహం, రక్తపోటును నియంత్రణలో ఉంచుకుంటూ ధూమపానం,మద్యపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. అనుదిన వ్యాయామం, ఒత్తిడిని అధిగమించేలా జీవనశైలి ప్రమాణాల్లో మార్పులు చేసుకోవడంతోపాటు 40ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరూ ఏడాదికోసారి పూర్తి శారీరక వైద్య పరీక్షలు చేసుకోవడం ఉంతో ఉపయుక్తం.

**--అందుబాటులో ఆధునిక శస్త్రచికిత్సలు : న్యూరోసర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్**

పక్షవాతం బారిన పడినవారికి అధునాతన మందులతో పాటు ఆధునిక శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. పక్షవాతానికి గురై మెదడు రక్తనాళల్లో కొవ్వు వలన పూడికలు ఏర్పడి ఇస్కిమిక్,హెమరేజ్ స్ట్రోక్‌కు గురైన వారికి ఆధునిక శస్త్రచికిత ్సలు అందుబాటులో ఉన్నాయి. పక్షవాతానికి గురైన ప్రతి వందమందిలో తీవ్రత అధికంగా ఉన్న ఐదు శాతం మందికి మాత్రమే సర్జరీలు అవసరమవుతాయని. పక్షవాతం నివారణకు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

# వీనుల విందుగా కార్తికేయశర్మ గానలహరి

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ క్రరా



సూర్యనారాయణ దాసు,డాక్టర్ ఉపాధ్యాయుల రాజరాజేశ్వరీల ఆధ్వర్యంలో శ్రీ నారాయణ దాస 158వ జయంతి ఉత్సవాల ముగింపు గా శుక్రవారం హెచ్ఎస్ కార్తికేయ చే నిర్వహించిన శ్రీ నారాయణ దాస గానలహరి వీనుల విందుగా సాగింది. మృదంగంపై బి.సురేష్, వయోలిన్‌పై పి.నందకుమార్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. కళాకారులను సంస్థ వారు ఘనంగా సత్కరించారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు .మస్తానయ్య మాట్లాడుతూ అన్ని కళల్లోను అత్యంత ప్రతిభావంతుడైన శ్రీ నారాయణదాసు చరిత్ర భావితరాలకు తెలియజేయడానికి సంస్థవారు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు

# వైకాపా ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన: నరేంద్ర విమర్శ

పెదకాకాని, అక్టోబర్28,ప్రభాతవార్త: పెదకాకాని మండల పరిధిలోని వెంకటకృష్ణపురం గ్రామం డిబి పాలెం నందు గ్రామ తెలుగుదేశంపార్టీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమములో ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్ళి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న జగన్ ప్రభుత్వం మీద టి.డి.పి చేస్తున్న పోరాటాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పాలవుతున్న ప్రతి ఒక్కరూ మదమతు పలకాలని కోరుతూ .గ్రామల్లో ప్రజలు



ఎదుర్కోంటున్న ప్రధాన సమస్య మంచినీటి సమస్య మనప్రభుత్వలో ఉప్పాలపాడు,వెంకటకృష్ణపురం గ్రామం వరకు మంచినీటిపైపులైనువేయటం జరిగింది. కాని ఇంతవరకు గుంటూరు కార్పొరేషన్ వాళ్ళు దగ్గర నుంచి పైపులైను కు కలెక్షన్ ఇప్పుడువరకు పరిపాలనదారాలు తీయకపోవాటం చాల దుర్మార్గం అని టిడిపి సీనియర్ నేత, టిడిపి ఇంఛార్జి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర,పార్లమెంట్,నియోజకవర్గం,మండల నాయకులు,అనుబంధ కమిటీ నాయకులు,గ్రామ సర్పంచ్,ప్రజాప్రతినిధులుగ్రామపార్టి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# 'సమాజంలో వివక్షకు గురవుతున్న రెల్లి కులస్తులు'

గుంటూరు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : తరాలు మారుతున్నా రెల్లి కులస్తుల జీవితాలు మాత్రం మారడం లేదని...నేటికి దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ సమాజానికి,అభివృద్ధికి దూరంగా బతుకుతున్నారని రెల్లి సంక్షేమ సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ యలమంచిలి సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరులోని ఎంసిపిఐయు



కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుద్ధ్య విధులను నిర్వర్తిస్తూ రాష్ట్రం మొత్తాన్ని పరిశు భ్రంగా ఉంచుతున్న తమ పట్ల ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వివక్షను చూపుతున్నాయని అన్నారు. రెల్లి కులస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,నగరపాలక సంస్థల పరిధిలోని పారిశుద్ధ్యానికి సంబంధించిన ప్రభుత్వ...కాంట్రాక్టు ఉద్యోగాలు మొత్తం రెల్లి కులస్తులకే కేటాయించాలని,20లక్షల జనాభా ఉన్న రెల్లి కులస్తులకు నామినెటేడ్ పదవులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రెల్లి కులస్తుల సమస్యలపై ఎంసిపిపిఐయు పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని,వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి వెన్నంటే నడుస్తుందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి అమర్తలూరి వెంకటేశ్వరరావు స్పష్టంచేశారు.

# మంత్రిగారూ ఇక ఆపండి.. చింతన్ శివిర్‌లో హర్యానా 'హోం'పై అమిత్‌షా అసహనం

**చండీగర్, అక్టోబర్28:** పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో హరియాణా హోంమంత్రి అనిల్ విజ్ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నారు. మీ ప్రసంగం ఇక ఆపండి అని స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయను హెచ్చరించాల్సి




వచ్చింది. విజన్ 2047కి సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేయడమే ప్రధాన అజెండాగా హరియాణాలోని సూరజ్‌కుండ్‌లో కేంద్ర హోంశాఖ నేతృత్వంలో చింతన్ శివిర్‌ను నిర్వహిస్తున్నారు. దీనికి పలు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు, హోంమంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రం తరపున మంత్రి అనిల్ విజ్ ప్రసంగించారు. ఆయనకు ఇచ్చిన సమయం అయిదు నిమిషాలు. అయితే ప్రసంగం ప్రారంభమైన కొద్దిసేపటికే అది కాస్త దారి మళ్లింది. హరియాణా చరిత్ర, హరిత విప్లవం, ఆటల్లో ఆ రాష్ట్రం సాధించిన విజయాలు, ఆయన ప్రతివారం నిర్వహించే గ్రీవెన్స్ డే గురించి మాట్లాడుకుంటూ పోయారు. ఆయనకు కొంచెం దూరంలో కూర్చున్న అమిత్ షా ఆయన మాటలను జాగ్రత్తగా విన్నారు. కానీ అప్పటికే గడువు ముగిసి పోయింది. దాంతో ఇక ముగించాలని ఆయనకు సూచించారు. కానీ అనిల్ మాత్రం మాట్లాడుతూనే ఉన్నారు. తర్వాత షా మైక్ తట్టి శబ్దం చేశారు. అయినా లాభం లేకపోయింది. అనిల్ జీ మీకిచ్చిన అయిదు నిమిషాలు పూర్తయింది. మీరు ఇప్పటికే ఎనిమిదిన్నర నిమిషాలు మాట్లాడారు. మీ ప్రసంగాన్ని ముగించండి. సుదీర్ఘంగా మాట్లాడేందుకు ఇది వేదిక కాదు అని కాస్త గట్టిగానే చెప్పారు. అయితే రాష్ట్ర మంత్రి మరికొంచెం సమయం అడిగారు. అందుకు అనుమతివ్వగానే విజయాల చిట్టా మొదలుపెట్టారు. దీంతో కేంద్ర మంత్రి అసహనానికి గురయ్యారు. అనిల్‌జీ నన్ను క్షమించండి. ఇది సరికాదు. ముగించండి అని చెప్పారు. అయినా ప్రసంగాన్ని కొనసాగించారు. దీంతో ఇకచాలు ఇక ముందుకెళ్దాం అని మరో అవకాశం ఇవ్వకుండా అమిత్ షా ఆయన ప్రసంగాన్ని కట్ చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని హరియాణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అప్రమత్తమయ్యారు. ఆయనకిచ్చిన సమయంలో కేవలం మూడు నిమిషాలు మాత్రమే వినియోగించుకున్నారు.

# వన్‌నేషన్ వన్ పోలీస్ యూనిఫాం

## రాష్ట్రాలపై ఏకపక్షంగా రుద్దబోం చింతన్‌శిబిర్‌లో ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశవ్యాప్తంగా పోలీస్ శాఖకు ఒకే యూనిఫామ్ ఉండాలన్న లక్ష్యంతో వన్ నేషన్ వన్ యూనిఫాం విధానం అమలుకు తీసుకురావాలని ప్రధానిమోడీ సూచించారు. విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఫరీదాబాద్‌లో జరుగుతున్న చింతన్‌శివిర్ సమావేశాల్లో వర్చువల్‌గా ప్రసంగించిన మోడీ నక్సలిజం ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని, నక్సల్స్ తుపాకులు, అవసరమైతే పెన్నులు కూడా పట్టుకోవచ్చన్నారు. యువతను నక్సలైట్లు తప్పుదారిపట్టిస్తున్నారన్నారు. దేశ సమైక్యతకు భంగం వాటిల్లచేసే శక్తులను సమైక్యంగా మట్టుబెట్టాల్సిన అవసరం ఉందని, యువత భావజాలాన్ని తప్పుదోవ పట్టించేశక్తులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రాలు ఎక్కడ ఏ సంఘటన జరిగినా తక్షణమే పరిశీలించాలని సూచించారు. న్యాయం, రాజ్యాంగం, చట్టం వంటి వాటిపై పూర్తి అవగాహనను పెంపొందించాలన్నారు. సెక్యూరిటీ దళాలు అలాంటిశక్తులను గుర్తించి తక్షణమే ఏరిపారేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇకపై వన్‌నేషన్ వన్ పోలీస్ యూనిఫాం ఉండాలని సూచించారు. రాష్ట్రాలు ఇందుకు సంబంధించి కసరత్తులుచేయాలని, అయితే కేంద్రం భావాలను రాష్ట్రాలపై రుద్దలేమని ఆయన అన్నారు. పోస్ట్‌బాక్స్ తరహాలో ఒకే గుర్తింపు ఉండాలన్న లక్ష్యంతోనే పోలీస్ యూనిఫాంలు కూడా అంతర్జాతీయంగా గుర్తింపుపొందాలని అన్నారు. సోషల్ మీడియాను తక్కువ అంచనా వేయవద్దని మోడీ తెలిపారు. బోగస్ వార్తలవల్ల అలజడి పెరుగుతుందని అన్నారు. రిజర్వేషన్ల సమస్యల్లో ఇలాంటి బోగస్ వార్తలు హింసను ప్రేరేపించిన అంశాన్ని గుర్తుచేసారు. పదివనరులనుంచి వార్తాసేకరణ జరిపేముందు పరిశీలనచేయాలని కోరారు. బోగస్ వార్తల సమాజాన్ని కట్టడిచేసేందుకు సాంకేతిక విజ్ఞాన వ్యవస్థను పెంపొందించాలనికోరారు. ఉగ్రవాదంపై పోరుపరంగా మోడీ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడిచట్టం మంచి ఫలితాలిచ్చిందని, ఉగ్రవాదంపై పోరునకు దర్యాప్తు సంస్థలకు ఎంతోమేలు జరుగుతోందన్నారు. అభివృద్ధిపరంగా దేశంలో ఎన్నోసవాళ్లను ఎదుర్కొంటున్నదని, కొన్ని శక్తులు ముందు నిన్ను పరిహసిస్తాయని, అయినా కూడా మీరు ప్రగతిపథంలో వెళితే వారంతా నిన్ను శతృవులా చూడటం ప్రారంభిస్తారన్నారు. వీరంతా కూడా ఉత్పత్తిరంగంలోకాని, మరే ఇంతర రంగంలోకానీ భారత్ అభివృద్ధిచెందడం ఓర్వలేరని అన్నారు. ఇపుడు వారంతా ఆలోచించుకోవాలని, భారత్ ఒక ఉత్పత్తిరంగ హబ్‌గా మారుతున్నదని గుర్తుచేసారు. ఇపుడు మన ఉత్పత్తులు అన్నీ కూడా ఎక్కడకు వెళుతున్నాయి? ఇలాంటి శతృవుల వల్ల ప్రగతికి ఎట్టిపరిస్థితుల్లోను ఆటంకాలు రాకూడదని అన్నారు.

## ప్రపంచదేశాల్లో ఆగని కరోనా వ్యాప్తి 63.47 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

### 65.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ విస్తరిస్తోంది. రోజురోజుకూ కొత్తకేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 63.47 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.89 లక్షలమంది చనిపోయారు. మరో 36,157 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.39 లక్షలమంది చనిపోయారు. మరో 7732 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.66 కోట్లమందివరకూ కోలుకోగా మరో 55.12 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.51 లక్షలమంది చనిపోయారు. మరో 7762 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.31 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 30.25 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9515 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.66 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.32 లక్షలమందిచనిపోయారు. మరో 10,147 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,27,974 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో ఇప్పటివరకూ 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,560 మందిచనిపోయారు. మరో 1.23 కోట్లమందిరికవరీకాగా 2,44,055 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.

## మోడీ గొప్ప దేశభక్తుడు ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, అక్టోబరు 28:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ప్రశంసల జల్లు కురిపించారు. నరేంద్ర మోడీ దేశభక్తుడని, ఆయన నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. భారత ప్రధాని మేకిన్ ఇండియా ఆలోచన ఆర్థికంగా, నైతికంగా ఎంతో గర్వించదగినదని, మోడీ గొప్ప విజన్ ఉన్న నాయకుడు అంటూనే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ప్రశంసించారు. నరేంద్రమోడీ ప్రధాని అయినప్పటి నుంచి భారత్ అన్ని రంగాల్లో శక్తివంతం అవుతుందన్నారు. మాస్కోలో జరిగిన ఒక కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, అనేక అంశాలపై స్పందించారు. ప్రపంచ రాజకీయాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బ్రిటీష్ కాలం నుంచి ఆధునిక రాజ్యంగా మారడంలో విపరీతమైన పురోగతిని సాధించిందని అన్నారు. భారత్‌లో రష్యాకు ఎలాంటి సమస్య లేదని, అన్ని విషయాల్లో పరస్పరం సహకరించుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరినట్లుగా ఎరువుల సరఫరాను పెంచామని, ఇది భారత్‌లో వ్యవసాయ రంగ ప్రగతికి ఎంతోఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం భారత్‌కు 7.6 రెట్లు అదనంగా ఎరువులు అందిస్తున్నామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్‌ఎంతో గర్విస్తోందని, ఆ దేశ భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. భారత్‌తో రష్యాకు ప్రత్యేకమైన బంధాలున్నామని పుతిన్ పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య బలమైన స్నేహం ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య ఎప్పుడూ ఏ సమస్య కూడా రాలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఇరు దేశాలు సహకరించు కుంటున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా రెండు దేశా లు ఇదే అనుబంధాన్ని కొనసాగిస్తాయని పుతిన్ అన్నారు. ఉక్రెయిన్‌పై అణ్వాస్త్రలను ప్రయోగించాలన్న ఉద్దేశం తమకు లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. ప్రపంచంపై ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు పశ్చిమ దేశాలు సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఉక్రెయిన్ సంక్షోభం తలెత్తిందన్నారు. ఇతర దేశాలపై తమ పెత్తనం సాగించేందుకు ప్రమాదకరమైన, క్రూరమైన ఆట ఆడుతున్నాయంటూ అమెరికా సహా దాని మిత్రపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జి 20 సదస్సు సైడ్‌లైన్స్‌లో మోడీ, రిషి సునాక్ ప్రత్యేక భేటీ ఖరారు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రధాని నరేంద్రమోడీతో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ భేటీ ఖరారైంది. ఇండోనేషియాలోని బాలిలో నవంబర్‌లో జరగనున్న జి 20 లీడర్‌షిప్ సదస్సు సందర్భంగా



సైడ్‌లైన్స్‌లో ప్రత్యేకంగా భేటీ కావాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. దీనిపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. గొప్ప ప్రజాస్వామ్య దేశాలైన భారత్, బ్రిటన్‌లు ప్రపంచ ఆర్థిక శక్తులుగా బలోపేతమయ్యేందుకు కలిసికట్టుగా పని చేయాలని అధినేతలు అంగీకరించారు. ఇండోనేషియాలో జరిగే జి 20 సదస్సులో వీరిరువురూ చర్చలు జరుపుతార్ను అని ఆ ప్రకటన పేర్కొన్నది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రధాని మోడీ గురువారం ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఫోన్ సంభాషణలో ఇరువురు నేతలు ఇరు దేశాల వ్యూహాత్మక సంబంధాలపై చర్చించుకున్నారు. ఇరు దేశాల మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్స్(ఎఫ్‌టిఎ) విషయంలో విధి, విధానాల ఖరారుపై త్వరగా ఓ తుది నిర్ణయానికి రావాల్సి ఉందని ఇరువురు నేతలు అంగీకరించారు. ఈ ఒప్పందం దీపావళికి ముందే జరగాల్సి ఉండగా, బ్రిటన్‌లో రాజకీయ నాయకత్వం విషయంలో అస్థిరత నెలకొనడంతో ఆ దిశగా జరగాల్సిన కసరత్తు నిలిచిపోయింది.

## భిల్వారాలో ఆడపిల్లల వేలంపై మహిళా కమిషన్ ఫైర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అప్పుల చెల్లింపులకు ఆడపిల్లలను వేలం వేసిన ఉదంతం రాజస్థాన్ భిలావర్ జిల్లాలో వెలుగు చూసింది. ఈ ఉదంతంపై వచ్చిన ఆరోపణలతో రంగంలోకి దిగిన జాతీయ మహిళా కమిషన్ చెల్లింపుల పేరుతో నిర్భంధంలో ఉన్నవారిని విడుదల చేయించింది. భిల్వారాలో చాలా చోట్ల రుణాల చెల్లింపుకు ఆడపిల్లలను వేలం వేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని మీడియా వెల్లడించిందని మహిళా కమిషన్ పేర్కొంది. అమ్మాయిల అమ్మకాలు స్టాంప్ పేపర్ల ద్వారా జరుగుతున్నాయని వివిధ రకాల నివేదికలు వెల్లడించాయన్నారు. కొన్ని కేసుల్లో అయితే కులపంచాయతీల్లో వారి తల్లులపై అత్యాచారం చేసేందుకు కూడా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నారు. ఇంతటి భయంకరమైన వివాదంపై మహిళా కమిషన్ రెండు బృందాలు పరిశీలన చేపట్టాయని, దారుణమైన ఈ నేరంపై తక్షణమే స్పందించాలని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ రాజస్థాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాసారు. ఈ దారుణ సంఘటనపై పూర్తి వివరాలతో పాటు ఈ ఉదంతాలపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారో పూర్తి వివరాలతో నాలుగు వారాలతో లోపు నివేదిక ఇవ్వాలని రాజస్థాన్ ప్రభుత్వ కార్యదర్శిని జాతీయ మానవహక్కుల కమిషన్ ఆదేశించింది. గ్రామపంచాయతీలు, పంచాయతీరాజ్ చట్టాలు మహిళలు, బాలికల హక్కులకు ఎటువంటి భరోసా కల్పిస్తున్నాయో రాష్ట్ర ప్రభుత్వం తెలపాలని కమిషన్ పేర్కొంది. ఈ వివాదాలకు పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్‌ల ప్రకారం తక్షణమే అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కమిషన్ రాజస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను ఆదేశించింది. అదేవిధంగా ఈ వివరాలతో ఒక కాపీని భిల్వారా సూపరింటెండెంట్ పోలీస్‌కు కూడా పంపించినట్లు చెప్పారు. బాలల హక్కుల రక్షణ, బాలల హక్కుల జాతీయ కమిషన్ చైర్‌పర్సన్ ప్రియాంక కనూంగో ఈ వివాదాలపై పూర్తి స్థాయి సమీక్షకు నవంబర్ 7న భిలావర్‌లో పర్యటిస్తారన్నారు. ఈ వివాదాలతో ఎన్నో గ్రామాలు, అనేక మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనుంగో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లల అమ్మకాల వివాదాన్ని రాజస్థాన్ మంత్రి ప్రతాప్ ఖచారియావాస్ ఖండించారు. ఆడపిల్లలను వేలం వేసి అమ్మటం రాష్ట్రంలో జరగలేదని, ఈ విషయంపై నిజాలు తేలాల్సి ఉందని ఖచారియా అన్నారు. ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ మొదట పోలీసులతో విచారించాలన్నారు. అప్పుల చెల్లింపు లావాదేవీలకు సం బంధించి 8 నుండి 18 ఏళ్ల వయసు ఆడపిల్లలను వేలం వేసి అమ్ముతున్నారన్న ఉదంతాన్ని ఒక హిందీ దినపత్రిక అక్టోబర్ 25 న వెల్లడించింది.



## దీపావళి బాణసంచాతో పెరిగిన కాలుష్యం

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దీపావళిరోజున దేశంలో వాతావరణ కాలుష్యం అంచనాలు దాటేసింది. పిఎం.2.5 కాలుష్యం వల్ల సిఒ, ఎన్‌హెచ్3, ఎన్ఒ, ఎన్ఒ2, ఎస్ఒ2 స్థాయిలు మరింతగాపెరిగాయని కాలుష్య నివారణ మండలి అంచనావేసింది. ఇప్పటికే దీపావళిరోజున వివిధ బాణాసంచాల కాల్పులపై నిషేధం, కొన్ని రాష్ట్రాల్లో కఠిన అంక్షలు కూడా అమలుచేసారు. భారత్‌లోని ఉత్తర ప్రాంతాల్లోని నగరాలు, దక్షిణ,పశ్చిమ రాష్ట్రాల్లోరికార్డుస్థాయిలో వాతావరణ కాలుష్యం పెరిగిందని అంచనాలునానయి. 2016లోనే చెస్ట్ రీసెర్చి ఫౌండేషన్ దీపావళి సామగ్రి కాల్చడంపై వచ్చే వాతావరణ కాలుష్యంపై పరిశోధనలుచేసి హెచ్చరికలు కూడా చేసింది.

వీటివల్ల ఛాతి, ఊపిరి తిత్తులసమస్యలు కూడా పెరుగుతాయని తేల్చింది. అంతేకాకుండా ఇప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో జైలుశిక్షలు వంటి కఠిన శిక్షలు అమలవుతున్నా, 25వేలవరకూ జరిమానాలు విధిస్తున్నా సాంప్రదాయ వేడుకల్లో ఈ బాణాసంచాల కాల్పులు ఇప్పటికీ ఆగడంలేదు. జరిమానావేస్తే చెల్లిస్తాం అన్నట్లుగా వారి భావన పెరిగింది. మతసాంప్రదాయాలకు అనుగుణంగా కాలుస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నట్లు పరిశోధనల్లో తేలింది. మరింత కఠిన కార్యాచరణ అవసరమని వివిధ రాష్ట్రాల కాలుష్యనివారణ మండళ్లకు కేంద్రం సూచనలు జారీచేసింది.

## యుపిలో విషాదం.. టీ తయారీలో పొరపాటు వల్ల ఐదుగురి మృతి

**మెయిన్‌పురి, అక్టోబరు28:** ఉత్తర్‌ప్రదేశ్ మెయిన్ పురిలోని ఓ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. టీ తయారు చేయడంలో జరిగిన ఓ పొరపాటు వల్ల ఐదుగురు చనిపోయారు. ఇంట్లో టీ తాగిన తర్వాత తీవ్ర అస్వస్థకు గురై ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందిన ఘటన నాగ్లాకన్హయి గ్రామంలో జరిగింది.

జిల్లా ఎస్‌పి కమలేశ్ దీక్షిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటనలో శివానందన్(35), ఆయన కుమా రులు శివంగ్(6), దివ్యాన్ష్(5), మామ రవీంద్ర సింగ్(55), పొరుగింటి వ్యక్తి సోబ్రాన్(42) చని పోయారు. టీ తాగిన అనంతరం వీరు ఐదుగురు అస్వస్థకు గురి కాగా, వీరందరినీ ఆస్పత్రికి తరలించారు.

అప్పటికే రవీంద్రసింగ్, శివాంగ్, దివ్యాన్ష్ ప్రాణాలు విడిచారు. సోబ్రాన్, శివానందన్‌లు చికిత్స పొందుతూ చనిపోయారు. శివానందన్ భార్య రమామూర్తి ఇంట్లో టీ చేస్తుండగా, ఆమెకు సహాయకుడిగా వెళ్లిన ఆమె కుమారుల్లో ఒకరు పొరపాటున టీ పొడికి బదులు పొలంలో పిచికారీ చేసే క్రిమిసంహారకాన్ని అందు లో వేశాడు. దాంతో, టీ విషపూరితమై ఈ విషా దానికి కారణమైనట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిం దని ఎస్‌పి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2199, మృతులు 3 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,49,088

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2199 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,49,088కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,00,691 మంది కోలుకోగా 19,398మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,999కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,30,866కి చేరగా,79,80,696మంది వరకు కోలుకున్నారు.1,48,382మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,906కి చేరింది.అందులో 67,46,082మంది కోలుకున్నారు.71,370మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,388కి చేరింది.అందులో 40,26,177మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.

## గిల్గిట్ బాల్టిస్టాన్, పిఒకెలు భారత్ పరిధిలోకి రావాల్సిందే

**జమ్ము, అక్టోబరు 28:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు గిల్గిట్ బాల్టిస్టాన్‌లు భారత్ పరిధిలోకి వచ్చినతర్వాతనే 1994 ఫిబ్రవరి 22వ తేదీన భారతపార్లమెంటులో చేసిన తీర్మానానికి సార్థకత చేకూరుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఇపుడు ఈసాహసయాత్రను చేపట్టామని, ఈ ప్రాంతాలన్నీ భారత భూభాగంలోకి వచ్చినతర్వాతనే వీటన్నింటినీ భారత్ తమభాగాలుగా ప్రకటిం చినప్పుడే ఆనాటి తీర్మానానికి సార్థకత చే కూరుతుందని తెలిపారు. పిఒకెతోపాటు గిల్గిట్‌బాల్టిస్టాన్ ఇతర ప్రాంతాలు ఆనాటి పాక్ గిరిజన దాడుల్లో హస్తగతంచేసుకుని అక్కడి భార తీయులపై హింసాకాండను నేటికీ కొన సాగి స్తున్నాయని, జమ్ముకాశ్మీర్‌పై మొసలి కన్నీరు కారుస్తూ, మానవహక్కుల ఉల్లంఘన అంటూ ప్రసంగిస్తున్న పాకిస్తాన్ వాస్తవానికి ఈ ప్రాంతంలోనే హక్కుల ఖననంచేస్తోందని రాజ్‌నాథ్ విమర్శించారు.


DhanlaxmiBank established 1927

డోర్ నెం.23-4-39, KVR భవనం, R అగ్రహారం, ఏలూరు బజారు, గుంటూరు-522003, ఆం.ప్ర
ఇ-మెయిల్ ఐడి: dlb.guntur@dhanbank.co.in వెబ్‌సైట్: www.dhanbank.com
ప్రాంతీయ కార్యాలయం: హైదరాబాద్, తెలంగాణ కార్పొరేట్ కార్యాలయం: త్రిస్సూరు, కేరళ

**అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమం చూడగలరు) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 నియమము 8(6) ద్వారా చదువదగు స్థిరాస్తుల అమ్మకమునకుగాను ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొనబడిన తనఖాపెట్టబడిన/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్ చేయబడిన ఆస్తులను, ధనలక్ష్మి బ్యాంకు యొక్క అధీకృత అధికారి ద్వారా "ఏది ఎక్కడ ఉందో అక్కడే", "ఏదైతే ఉందో అదే", మరియు "ఏది ఎలాగుందో అలాగే" ప్రాతిపదికన తేదీ 30.11.2022 అమ్మడం జరుగుతుంది. తేది 30.09.2022 నాటికి మొత్తం బకాయి: రూ.3,93,69,030.49 (రూపాయలు మూడు కోట్ల తొంభై మూడు లక్షల అరవై తొమ్మిది వేల ముప్పది మరియు నలభై తొమ్మిది పైసలు మాత్రమే)ల బకాయి వసూలు నిమిత్తం నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినది. ధనలక్ష్మి బ్యాంకునకు బకాయిపడిన పై మొత్తానికి సెక్యూర్డ్ రుణగ్రహీతలుగా **M/s. దేవా సీడ్స్, ప్రొప్రయిటర్, Mrs. కొండవీటి శివకుమారి,** డోర్ నెం.6-21-19/1, మొదటి అంతస్థు, PVSR కాంప్లెక్సు, నెం.8/2, అరండాల్‌పేట, గుంటూరు, ఆం.ప్ర., పిన్- 522002 మరియు ప్లాట్ నెం.23, ఆటోనగర్, III ఫేజ్, గుంటూరు, ఆం.ప్ర. మరియు జీనత్ మంజిల్ హౌస్ # 3-29-7/31, NTR స్టేడియం వెనక, ఉడ్‌ల్యాండ్ ఫంక్షన్ ప్లాజా ప్రక్కన, కృష్ణానగర్ మెయిన్ రోడ్డు, పట్టాభిపురం, గుంటూరు-522006, మరియు ఫ్లాట్ నెం.401, SVR మ్యాసోనెట్, 1/2, చంద్రమౌళినగర్, గుంటూరు-ఆం.ప్ర., పిన్-522007, Mr. కొండవీటి శ్రీనివాస రావు, నివాసి ఫ్లాట్ నెం.401, SVR మ్యాసోనెట్, 1/2, చంద్రమౌళినగర్, గుంటూరు-ఆం.ప్ర., పిన్-522007 మరియు Mrs. మోదేపల్లి హైమావతి, 9-96, పెదపరిమి, తుళ్లూరు మండలం, తాడికొండ, గుంటూరు-పిన్-522236లో ఉన్నారు.

రిజర్వ్ మొత్తం ఈ క్రింది విధంగా గలదు:

| వ.నం. | అమ్మకమునకు ప్రతిపాదించబడిన ఆస్తి వివరములు | రిజర్వు మొత్తం (రూ.) |
|---|---|---|
| 1. | గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, ముట్లూరు గ్రామం, ఇం.నం.14-169, ఇం.నం. 185/A వద్ద 2128.60 చ.గ. విస్తీర్ణం గల శ్రీనివాసరావు పేరిట కమర్షియల్ భవనం | రిజర్వు మొత్తం: రూ.1,78,00,000/- బయానా ధరావత్తు: రూ.17,80,000/- |
| 2. | గుంటూరు పట్టణం, గుంటూరు వారి తోట 7వ లైన్, ఇం.నం.13-8-30 TS నం.3 వద్ద 145.50 చ.గ. విస్తీర్ణం ఉన్న ఇంటి యొక్క EM | రిజర్వు మొత్తం: రూ.1,29,00,000/- బయానా ధరావత్తు: రూ.12,90,000/- |
| 3. | గుంటూరు జిల్లా, చిన్నపలకలూరు గ్రామం, రైల్వే గేటుకు దగ్గర R.S.నం.191/A, ప్లాట్ నం.5 వద్ద గల 726.81 చ.గ. విస్తీర్ణం ఉన్న నివాస ఖాళీ స్థలం | రిజర్వు మొత్తం: రూ.60,00,000/- బయానా ధరావత్తు: రూ.6,00,000/- |

అమ్మకమునకు సంబంధించి సవివరమైన నియమ నిబంధనల కోసం ధనలక్ష్మి బ్యాంకు యొక్క వెబ్‌సైటు www.dhanbank.com లింకును చూడగలరు.

ప్రదేశము: హైదరాబాదు
తేది: 18.10.22

ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

DhanlaxmiBank established 1927

డోర్ నెం.23-4-39, KVR భవనం, R అగ్రహారం, ఏలూరు బజారు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003
ఇ-మెయిల్ ఐడి: dlb.guntur@dhanbank.co.in వెబ్‌సైట్: www.dhanbank.com
ప్రాంతీయ కార్యాలయం: హైదరాబాద్, తెలంగాణ కార్పొరేట్ కార్యాలయం: త్రిస్సూరు, కేరళ

**అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమం చూడగలరు) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 నియమముల 8(6) ద్వారా చదువదగు స్థిరాస్తుల అమ్మకమునకుగాను ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొనబడిన తనఖాపెట్టబడిన/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్ చేయబడిన ఆస్తులను, ధనలక్ష్మి బ్యాంకు యొక్క అధీకృత అధికారి ద్వారా "ఏది ఎక్కడ ఉందో అక్కడే", "ఏదైతే ఉందో అదే", మరియు "ఏది ఎలాగుందో అలాగే" ప్రాతిపదికన తేదీ 30.11.2022 అమ్మడం జరుగుతుంది. తేది 30.09.2022 నాటికి మొత్తం బకాయి: రూ.3,82,51,776.40 (రూపాయలు మూడు కోట్ల ఎనభై రెండు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల డెభై ఆరు మరియు పైసలు నలభై మాత్రమే)ల బకాయి వసూలు నిమిత్తం నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినది. ధనలక్ష్మి బ్యాంకునకు బకాయిపడిన పై మొత్తానికి సెక్యూర్డ్ రుణగ్రహీతలుగా **M/s. భవానీ సీడ్స్, ప్రొప్రయిటర్, Mr. మోదేపల్లి నరసింహారావు,** డోర్ నెం.8-56, పంచాయతీ కార్యాలయ రోడ్డు, తాడికొండ (గ్రా.&మం.) గుంటూరు జిల్లా-ఆం.ప్ర.522236 మరియు ప్లాట్ నెం.23, ఆటోనగర్, III ఫేజ్, గుంటూరు, ఆం.ప్ర. మరియు జీనత్ మంజిల్ హౌస్ # 3-29-7/31, NTR స్టేడియం వెనక, ఉడ్‌ల్యాండ్ ఫంక్షన్ ప్లాజా ప్రక్కన, కృష్ణానగర్ మెయిన్ రోడ్డు, పట్టాభిపురం, గుంటూరు-522006, # 9-96, పెదపరిమి, తుళ్లూరు మండలం, తాడికొండ, గుంటూరు- ఆం.ప్ర., పిన్-522236 మరియు Mr. కొండవీటి శ్రీనివాస రావు, నివాసి ఫ్లాట్ నెం.401, SVR మ్యాసోనెట్, 1/2, చంద్రమౌళినగర్, గుంటూరు-ఆం.ప్ర., పిన్-522007లో ఉన్నారు.

రిజర్వ్ మొత్తం ఈ క్రింది విధంగా గలదు:

| వ.నం. | అమ్మకమునకు ప్రతిపాదించబడిన ఆస్తి వివరములు | రిజర్వు మొత్తం (రూ.) |
|---|---|---|
| 1. | నరసింహారావు పేరిట గల గుంటూరు జిల్లా, పాలకలూరు, చిన్న పాలకలూరు గ్రామము, రైల్వే గేటు సమీపంలో గల ఆర్.ఎస్.నెం.191/A, ప్లాట్ నెం.1గా కల్గిన 776.39 చ.గజముల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. | రిజర్వు మొత్తం: రూ.64,00,000/- బయానా ధరావత్తు: రూ.6,40,000/- |
| 2. | నరసింహారావు పేరిట గల గుంటూరు జిల్లా పాలకలూరు, చిన్నపాలకలూరు గ్రామము, రైల్వే గేటు సమీపంలో గల ఆర్.ఎస్.నెం.191/A, ప్లాట్ నెం.2గా కల్గిన 1311.91 చ.గజముల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. | రిజర్వు మొత్తం: రూ.1,07,00,000/- బయానా ధరావత్తు: రూ.10,70,000/- |
| 3. | నరసింహారావు పేరిట గల గుంటూరు జిల్లా పాలకలూరు, చిన్నపాలకలూరు గ్రామము, రైల్వే గేటు సమీపంలో గల ఆర్.ఎస్.నెం.191/A, ప్లాట్ నెం.3గా కల్గిన 1243.27 చ.గజముల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. | రిజర్వు మొత్తం: రూ.1,02,00,000/- బయానా ధరావత్తు: రూ.10,20,000/- |
| 4. | నరసింహారావు పేరిట గల గుంటూరు జిల్లా పాలకలూరు, చిన్నపాలకలూరు గ్రామము, రైల్వే గేటు సమీపంలో గల ఆర్.ఎస్.నెం.191/A, ప్లాట్ నెం.4గా కల్గిన 669.09 చ.గజముల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. | రిజర్వు మొత్తం: రూ.55,00,000/- బయానా ధరావత్తు: రూ.5,50,000/- |
| 5. | M. శ్రీనివాస రావు పేరిట గల గుంటూరు జిల్లా అమరావతి మండలం, అమరావతి గ్రా. మరియు గ్రామ పంచాయతీ ఏరియా, అమరావతి మండలం, డోర్ నెం.5-127, అసెస్‌మెంట్ నెం.902లో గల డోర్ నెం.251/A1, 251/A3 & 253/E, వార్డు నెం.5, పాత సినిమా హాలు దగ్గర గల 266 చ.గజముల విస్తీర్ణం గల నివాస గ్రౌండ్ ఫ్లోర్ భవనం. | రిజర్వు మొత్తం: రూ.77,00,000/- బయానా ధరావత్తు: రూ.7,70,000/- |

అమ్మకమునకు సంబంధించి సవివరమైన నియమ నిబంధనల కోసం ధనలక్ష్మి బ్యాంకు యొక్క వెబ్‌సైటు www.dhanbank.com లింకును చూడగలరు.

ప్రదేశము: హైదరాబాదు
తేది: 18.10.22

ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

## గిరిజన భూముల్లో గిరిజనేతరులు కడుతున్న ఇళ్లపై
# హైకోర్టు స్టేటస్‌కో

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనులకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేటలో గిరిజనేతరులు నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలంటూ ఏపీ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు విచారణను ఆరువారాల పాటు వాయిదా వేసింది.గిరిజనులకు చెందిన భూమి ఆక్రమించారంటూ గౌరిదేవిపేట సర్పంచి శివ కనకరాజ్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.శుక్రవారం ఈ కేసును విచారించే సందర్భంలో ఫిర్యాది తరఫు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదిస్తూ గ్రామంలో 15 ఎకరాల 23 సెంట్ల భూమిని ఆక్రమించారని హైకోర్టుకు తెలిపారు. గిరిజనుల చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులు ప్రభుత్వ భూమిని ఆక్రమించటం చట్టరీత్యా నేరమని శ్రావణ్‌కుమార్ కోర్టులో వాదించారు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారని ఆయన కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.దీంతో తక్షణమే కట్టడాలను నిలిపివేయాలంటూ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వు జారీ చేసింది.



# తండ్రి కర్మకాండలకు వెళ్లి కుమారుడు మృతి

**హిరమండలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబర్ 28 ప్రభాతవార్త:** విధి ఆ కుటుంబంతో ఆటలాడుకుంది. ఇంట్లో తండ్రి చనిపోయిన నాలుగు రోజులకే కుమారుడిని బలి తీసుకుంది. వివరాల్లోకి వెళితే హిరమండలం మేజర్‌పంచాయతీలోని సుభలయ మేజర్ పంచాయతీలోని సుభలయ ఆర్ఆర్ కాలనీకి చెందిన దువ్వారపు సూర్యారావు ఆర్ఎంపి వైద్యులు. ఈయన గుండెపోటుతో సోమవారం చనిపోయారు. అయితే ఆయన కుమారుడు లలిత్‌సాగర్ (30) శుక్రవారం ఉదయం పితృకర్మకాండల్లో భాగంగా నిత్యనిధి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వంశధార నది గొట్టాబ్యారేజ్ క్రింద స్నానం చేస్తూ గల్లంతై మృతి చెందాడు. గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగి వెదకగా గంట తర్వాత మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పాతపట్నం పోస్టుమార్టంకు తరలించారు. మృతునికి భార్య సుమ, పది నెలల కుమార్తె ఉన్నారు. వీరికి రెండేళ్ల క్రితమే వివాహం జరిగింది. లలిత్ సాగర్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. తండ్రి చనిపోయిన కొద్ది రోజులకే ఒక్కగాన కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగకుండా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.విజయవాడలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సెమినార్ ముగింపు కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేస్తూ మానవాళి మనుగడకు అడవులు అత్యంత కీలకమన్నారు.ఇతర దేశాల్లో ప్రభుత్వాలు అడవుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అటవీ ప్రాంత పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.మన రాష్ట్రంలో అటవీశాఖ విస్తీర్ణం పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో 23శాతం ఉన్న అడవుల విస్తీర్ణం 33శాతం పెంచాలి గత ఏడాది ఆగస్టు 5వ తేదీన జగనన్న పచ్చతోరణం ప్రారంభం సందర్భంగా సీఎం జగన్ ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా అడవులను పెంచుతున్నామన్నారు. మన రాష్ట్రంలో అపురూపమైన ఎర్రచందనం వృక్షాలు విస్తారంగా ఉన్నాయన్నారు,స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో అటవీశాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంలో ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టేందుకు కీలకచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎర్రచందనం విస్తరించిన 24 డివిజన్లకు 1+4 పోలీస్ ఫోర్సును నియమించడం,నూతనంగా 300వాహనాలను అటవీ సిబ్బందికి సమకూర్చామన్నారు.దాని వల్ల ఎర్రచందనంపై నిఘా పెరగడం ప్రారంభమైందన్నారు. ఎర్రచందనాన్ని ఆదాయవనరుగా మార్చుకుని స్మగ్లర్లు ఎంతకైనా తెగించి మరీ అక్రమ రవాణా చేస్తున్నారన్నారు.దీనిని ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు. ఎర్రచందనం రాష్ట్ర సరిహద్దులు దాటి విదేశాలకు అయ్యే పరిస్థితిని పూర్తి అరికట్టాలని అన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన బయోట్రిమ్ ద్వారా పచ్చభూముల్లో ఎర్రచందనం మొక్కల పెంపకం ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ నిషేధంపై సీఎం జగన్ సీరియస్‌గా ఉన్నారన్నారు.అటవీశాఖను బలోపేతం చేసేందుకు 32 ప్రాదేశిక,12సామాజిక అటవీవిభాగాలను, 14ఫ్లయింగ్ స్క్వాడ్ విభాగాలుగా పునర్ వ్యవస్థీకరించామన్నారు. పిసిసి ఎఫ్.హెచ్ఒఎఫ్ఎఫ్ మధుసూదన్ రెడ్డి, అటవీశాఖప్రత్యేక ప్రధానకార్యదర్శి నీరబ్‌కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.



అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి



# నవంబర్ 1నుంచి తిరుపతిలో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

### నాలుగురోజులు రోజుకు 25వేల టోకెన్లు! ఏరోజు దర్శనం టోకెన్లు అదేరోజు

**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులు సులభంగా ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సత్వరం,సాఫీగా దర్శనం చేసుకునేందుకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు నవంబర్ 1వతేదీ నుంచి జారీకి టిటిడి చర్యలు తీసుకుంది. ఈ టోకెన్ల జారీని గతంలోలాగా రోజువారీగా కేటాయించడం గాక ఏ రోజు సర్వదర్శనానికి అదే రోజు టోకెన్లు మంజూరుచేస్తారు. కోటా పూర్తయితే కౌంటర్లు మూసివేస్తారు. వారంలో రెండు రకాల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి అమలుచేసేందుకు నిర్ణయించింది. వారాంతం శని, ఆదివారాలతోబాటు సోమ, బుధవారాల్లో రోజుకు 20వేల నుంచి 25వేల వరకు టోకెన్లు, మంగళ, గురు, శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేయనున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు 2లోని కౌంటర్లలో టోకెన్ల జారీకి అన్ని ఏర్పాట్లుచేసినట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. టోకెన్ల జారీచేసే కౌంటర్లలో కంప్యూటర్లు, కెమెరాలు, ఆధార్‌మోడు వ్యవస్థ, తాగునీరు,క్యూలైన్లు తదితర ఏర్పాట్లుకు సిద్దమయ్యారు. టోకెన్లు లేని, దొరకని భక్తులు ఇప్పటిలాగే నేరుగా తిరుమల చేరుకుని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 2 ద్వారా ఆలయంలోనికి చేరుకుని గోవిందుని దర్శనం చేసుకోవచ్చున్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి వద్ద టిటిడి ఉద్యోగుల వాహనాల పార్కింగ్ షెడ్డును ప్రారంభించిన అనంతరం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోని పలు ప్రాంతాలనుంచి తిరుమలకు వచ్చే భక్తుల రోజువారీగా సుమారుగా 90వేలమంది వరకు ఉంటుంది. ఇంతమంది కొండపైకి చేరుకుంటే సర్వదర్శనం సమయం కూడా 12గంటలు పైగానే పడుతుంది. ఈ నేపథ్యంలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ విధానాన్ని అమలుచేసేందుకు నిర్ణయించామన్నారు. నవంబర్ 1నుంచి తిరుపతిలో టోకెన్ల జారీ మొదలవుతుందని తెలిపారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సాఫీగా, సంతృప్తిగా తక్కువ సమయంలో ఇష్టదైవమ్ దర్శనం చేయించేలా దినవ్య దోహదపడుతుందన్నారు. టోకెన్లు పొందిన భక్తులు అదే రోజు ఆ సమయానికి కొండకు చేరుకుంటే వసతి ఇబ్బందులు తగ్గుతాయని టిటిడి అభిప్రాయం. సామాన్యభక్తులు సులభంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. సామాన్యభక్తులకు సత్వరదర్శనం చేయించేందుకు వీలుగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ జరుగుతుందన్నారు. భక్తులు తమకు సంబంధించి ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు అందుకునేలా చూస్తారు.


విద్యుత్‌ఘాతగానికి మృతి చెందిన అన్నదమ్ములు, సంఘటన వివరాలను తెలుసుకుంటున్న డిఎస్పీ వంశీధర్ గౌడ్, మృతికి కారణమైన విద్యుత్ వైర్లు


# విద్యుదాఘాతంతో ముగ్గురు దుర్మరణం

**చాపాడు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ జిల్లా చాపాడు మండలం చియ్యపాడు గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు వరి పొలంలో విద్యుత్ వైర్లు తగిలి ముగ్గురు మృతి చెందారు. వివరాలలోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి, పెద్దిరెడ్డి బాల ఓబుల్ రెడ్డిలు కౌలు రైతులు మీరు ఇరువురు అదే గ్రామం సమీపంలోని కొంత వరిపొలం కౌలుకు, చేసుకుంటూ ఉండేవారు శుక్రవారం అదే గ్రామానికి మల్లికార్జున రెడ్డి అనే యువకుడ్ని వరి పొలానికి తెగులు నివారణ కోసమూ మందులు పిచికారి చేసేందుకు ముగ్గురు కలిసి వెళ్ళారు. తమ వరి పంట పొలంలో విద్యుత్ స్తంబం దగ్గర విద్యుత్ తీగ తగిలి మొదట మల్లికార్జున రెడ్డి మృతిచెందగా అది గమనించిన ఓబుల్ రెడ్డి బాల ఓబుల్ రెడ్డిలు రక్షించేందుకు వెళ్లి చూడగా ముగ్గురు విగత జీవులై పడి ఉన్నారు. సంఘటన స్థలానికి మైదుకూరు డిఎస్పీ వంశీధర్ గౌడ్, చాపాడు ఎస్.ఐ డాక్టర్ నాయక్‌లు చేరుకొని ఘన పూర్వపరాలు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాలను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చాపాడు పోలీసులు తెలిపారు. **వీడని అనుబంధం :**చియ్యపాడు గ్రామంలో విద్యుత్‌ఘాతంతో మృతిచెందిన పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి, బాల ఓబుల్‌రెడ్డి స్వయాన అన్న దమ్ములు కావడంతో ఇరువురు ఏ పనిచేసినా కలసి చేసే వారని విద్యుత్‌ఘాతంతో ఒకేసారి మృతి చెందడంతో అన్నదమ్ముల బంధం మరణంలో కూడా వీడనిబంధమని గ్రామస్తులుచర్చించుకుంటున్నారు. మల్లికార్జున రెడ్డి అవివాహితుడు కాగా, పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డికి ఇరువురు కుమార్తెలు ఒకే గ్రామంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా గ్రామం శోక సముద్రంలో మునిగిపోయింది.


కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న కేంద్ర మంత్రి ఇరాని

# శివయ్య సేవలో కేంద్రమంత్రి స్మృతి ఇరాని

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని సన్నిధిలో శుక్రవారం కేంద్ర స్త్రీశిశు సంక్షేమ, మైనారిటి వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి స్మృతి ఇరాని కుటుంబసభ్యులతో మహిమాన్వితమైన కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆమెకు శ్రీకాళహస్తి నియోజకవర్గంతో ఎనలేని బంధం ఉంది.ఏర్పేడు వద్ద ఐఐటి,ఐసర్ ఏర్పాటుతో పాటు భవనాల నిర్మాణానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసారు.ఆమె ఎప్పుడు తిరుమలేశుని దర్శనానికి వచ్చినా శాంతి సౌఖ్యాలను అందించే ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శించుకోవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శుక్రవారం ఆమె కుటుంబసభ్యులతో శివయ్యసేవకు వచ్చారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరాని కుటుం బసభ్యులతో వచ్చిన సందర్భంగా రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున స్వాగతం బోర్డులను ఏర్పాటు చేసారు. ఆలయంలోని పరిపాలనా భవనాల వద్ద ఆనంద్‌కుమార్ వారికి పూల బోకేలతో స్వాగతం పలికారు. ఆలయం దక్షిణగోపురం వద్ద ఆమెకు ఆల యాధికారులు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ, కాలస ర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వెం టనే ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఏర్పాట్లను చేసారు. విఐ పిలకు పూజలు నిర్వహించే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు పూజలు జరిపించారు. పూజల అనం తరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు. ఆమెకు స్వాగతం చెప్పిన వారిలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్,భానుప్రకాష్‌రెడ్డి,సామంచి శ్రీనివాస్,వజ్రం కిషోర్,తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైరెన్ అంజూరు తారక శ్రీనివాసులు శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి తనయ పవిత్ర ఉన్నారు.



# ప్రాణదాన ట్రస్ట్‌కు కోటి విరాళం

**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పేదరోగులకు మెరుగైన వైద్య సేవల్లో భాగంగా శస్త్రచికిత్సలు, ఇతరత్రా వైద్యసేవలందించేందుకు వీలుగా అమలు చేస్తున్న ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాకు చెందిన పారట్ హోసియార్ సంస్థ అధినేత సంజయ్‌రాఠి కోటి రూపాయలు విరాళాలను అందించారు.టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఈ చెక్కును రాఠికుటుంబంతోకలసి అందజేశారు. దాతకు శ్రీవారి దర్శనంలో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు.

# శ్రీవారి బూందీపోటు యాంత్రీకరణ!
## సాధ్యాసాధ్యాలపై సుదీర్ఘచర్చ



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్నదర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం తయారీలో వినియోగించే బూందీతయారీకి యాంత్రీకరణ అవసరంపై తిరుమలలో శుక్రవారం సమీక్షించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి నేతృత్వంలో ముగ్గురు సభ్యులు కమిటీ నరసింహమూర్తి. జగన్నాధరావు, శేషశైలేంద్ర, బాంబినో ఎండి సుబ్రమణ్యం, హీట్ కంట్రోల్ ఇండస్ట్రియల్ ఎక్విప్‌మెంట్ ,వేదిక్ ప్యాక్ సిస్టమ్స్ ప్రతినిధులతో తిరుమల అన్నమయ్యభవనంలో సుదీర్ఘంగా చర్చించారు. బూందీ తయారీలో యాంత్రీకరణకు గల అవకాశాలు, ఆపరేటింగ్ మెకానిజంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ జగన్మోహన్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, పోటు ఎఇఒ పార్థసారధి పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభం

**రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఐ.పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల మీదుగా రూపుదిద్దుకోనున్న 516 ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రారంభమైనాయి. ఈజాతీయ రహదారి నిర్మాణ పనులను రంపచోడవరం డివిజన్‌లో మొదటిగా కాంట్రాక్టరు శుక్రవారం జెడ్డంగి గ్రామంలో పూజలను చేసి ప్రారంభించారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున మడేరు సమీప ప్రాంతంలో పాతరోడ్డు ప్రక్కన ప్రొక్లయిన్‌తో పనులను చేపట్టారు. రహదారి కుడిప్రక్కన ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. గ్రామశివారున కొలతలు ప్రకారం రోడ్డు వెడల్పుకు


జెడ్డంగి గ్రామశివారున రోడ్డు పనులను చేస్తున్న దృశ్యం

అవసరమైన పనులను చేస్తున్నారు. ఈసందర్భంగా హైవే ఏఇ చక్రవర్తి మాట్లాడుతూ అనంతపూర్‌కు చెందిన ఎస్.ఆర్.సి వారికి హైవే రహదారి నిర్మాణానికి టెండరు ఖరారు అయ్యిందన్నారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి పాత విశాఖజిల్లా కాకరపాడు వరకూ 71.12 కి.మీ. జాతీయ రహదారి నిర్మాణంలో పొలాలు, చెట్లు, ఇళ్ళు తొలగింపునకు ఇచ్చే నష్టపరిహారాల చెల్లింపులు అన్నీ కలిపి రూ.568.12 కోట్లు వెచ్చించడం జరుగుతుందన్నారు. ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండల శివారు వరకూ 164 ఎకరాల ప్రవేటు భూములు, 350 ఎకరాల ప్రభుత్వ భూములు, 7 కి.మీ,అటవీప్రాంతం, 2,700 చెట్లు తొలగించాల్సి ఉంటుందని అధికారులు ఇప్పటికే ధ్రువీకరించారు. సుమారు 100 సం. చరిత్ర గల ఆర్అండ్‌బి రోడ్డు జాతీయ రహదారి రూపాంతరం చెందనుంది.

# రైల్వేజోన్ పరిధిలో కీలక సెక్షన్లలో తుది స్థితి సర్వేలు

- పడమటి గుంతకల్లు-మల్లప్పగేట్ మధ్య ఫ్లైఓవర్ సర్వేకై రూ.24 లక్షలు
- గుంతకల్లు-బళ్లారి నంచెర్ల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.42 లక్షలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్‌పరిధిలో ఇప్పటికే రూ.29.011 కోట్లరూపాయల వ్యయంతో రైలుమార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణకై తుది సర్వే పనులను చేపట్టేందుకు రైల్వే శాఖ నిర్ణయించిన విషయం విధితమే. రైల్వేజోన్‌పరిధిలోని సికింద్రాబాద్, నాందేడ్, గుంతకల్లు డివిజన్ల పరిధిలో కీలకమైన సెక్షన్లను గుర్తించి, వీటిలో చేపట్టనున్న తుది స్థితి సర్వే పనుల వివరాలను రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల మేరకు.. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లోని సనత్ నగర్-లింగంపల్లిల మధ్య 14.12 కిలోమీటర్ల 3వ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు భూ సేకరణ తుది సర్వే పనులకై రూ.28.24 లక్షలు, ధరూల్-తాండూరుల మధ్య 20.64 కి.మీ.ల 3వ రైల్వే లైన్ సర్వేకై రూ.41.28 లక్షలు, చిట్‌గిడ్డ, వికారాబాద్‌ల మధ్య 9.93 కి.మీల 3వ రైల్వే లైన్ సర్వేకై రూ.19.86 లక్షలు, నవాన్డిగీ-మల్‌ఖైడ్‌రోడ్‌ల మధ్య 29.50 కి.మీల 3వరైల్వేలైన్ సర్వేకై రూ.59 లక్షలు, సికింద్రాబాద్-సనత్‌నగర్‌ల మధ్య 19.18 కి.మీ.ల 3వ రైల్వే లైన్‌సర్వేకై రూ.38.36లక్షల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది. వెరసి మొత్తం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ముఖ్యమైన 05 రైల్వే సెక్షన్లకు సంబంధించి మొత్తం 93.37 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాలకు తగిన ప్రాధాన్యత నిచ్చి రూ.01,86,74000లను రైల్వే బోర్డుమంజూరు చేసింది. అలాగే సికింద్రాబాద్-ఖాజీపేట సెక్షన్‌లో రఘునాథపల్లె-ఆలేర్‌లమధ్య 28 కి.మీ.ల 3వ రైల్వే లైన్ సర్వే పనులకై రూ.56లక్షలు, భువనగిరి-బీబీనగర్‌లమధ్య 15కిమీ.ల డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించిన సర్వే పనులకై రూ.38 లక్షలు, పోకనరసింహ-గంగాఖేర్‌ల మధ్య 19 కి.మీ.ల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.38 లక్షలు, గంగాఖేడ్-వడ్డావన్నిల మధ్య 15 కి.మీల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.30 లక్షలు, వడ్డావున్నిల-పర్లీలమధ్య 17 కి.మీల డబ్లింగ్ రైలు మార్గం సర్వేకై రూ.34 లక్షలు, వికారాబాద్ రైల్వే స్టేషన్లలో 03 కి.మీ బైపాస్ రైల్వేలైన్ సర్వేకై రూ.06 లక్షలు, గుంతకల్లు-బళ్లారి రైలు మార్గాన్ని అనుసంధానం చేసే నంచెర్ల 21 కి.మీ.ల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.42 లక్షలు, పడమటి గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య నూతనంగా నిర్మించనున్న 12 కి.మీల ఫ్లైఓవర్ సర్వేకై రూ.24 లక్షలు, పర్లీ వైద్యనాథ్‌లో 3 కి.మీల బైపాస్ రైల్వే లైన్ సర్వేకై రూ.6లక్షల చొప్పున మొత్తం 10 పనులకు సంబంధించి 152 కిలోమీటర్ల సర్వే పనులకై 03.04 కోట్ల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది. ఈ సర్వే పనులు తగిన ప్రాధాన్యతనిచ్చి త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా రైల్వే బోర్డు ఈ మేరకు ఆదేశించింది.

### మన్మాడ్-ముద్ఖేడ్-డోన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా
## కామారెడ్డి-మనోహరబాద్ మధ్య విద్యుత్ రైలు మార్గాన్ని పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** దక్షిణమధ్య రైల్వేలోని మున్మాడ్-ముద్ఖేడ్6డోన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ డివిజన్‌లోని కామారెడ్డి-మనోహరబాద్‌ల మధ్య 67 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గం పనులు పూర్తయ్యాయి. మిషన్ విద్యుదీకరణలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జోన్‌పరిధిలో విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మన్మాడ్-ముద్ఖేడ్-డోన్‌ల మధ్య 783 కిలోమీటర్ల రైలు మార్గాన్ని విద్యుదీకరించేందుకు 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.865 కోట్ల రూపాయలతో మంజూరు చేసింది. ఇందులో భాగంగా, ఇప్పటికే సికింద్రాబాద్-ఉందానగర్, ఉందానగర్-మహబూబ్‌నగర్, డోన్-కర్నూలుల మధ్య విద్యుత్ రైలు మార్గంపనులు పూర్తయ్యాయి. కాగా ప్రస్తుంక ఆమారెడ్డి మనోహరబాద్‌ల మధ్య 67 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గంపనులను దక్షిణ మధ్య రైల్వేపూర్తి చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో భాగంగా నిజామాబాద్- జనకంపేట-బోధన్లమధ్య 26 కిలోమీటర్లను ఈఏడాదిమార్చిలో పూర్తి చేసిన విషయం విధితమే.

# బంగారు విభూదిపట్టీ మాయం ఘటనపై సమగ్ర విచారణ

- దోషులపై చర్యలు తప్పవు
- రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి కొట్టు సత్యనారాయణ

**కాణిపాకం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి భక్తులు సమర్పించిన బంగారు విభూది పట్టీ మాయం ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొంటామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. కాణిపాకం ప్రధాన ఆలయ మహా కుంభాభిషేకం సందర్భంగా ఆగస్టు 21వ తేదీ తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన బంగారు గుడి స్వామిజీ శ్రీ నారాయణి అమ్మన్ సుమారు 18 లక్షల రూపాయల విలువైన 320 గ్రాముల బంగారు విభూది పట్టీని స్వయంగా స్వామి వారికి కానుకగా సమర్పించారు. కుంభాభిషేకం రోజున స్వామి వారు కుంభాభిషేక ఉత్సవాల్లో పాల్గొని ఈ విభూది పట్టీని స్వామి వారికి అలంకరించడానికి ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ నిబంధనల ప్రకారం భక్తులు సమర్పించిన కానుకలు, విరాళాలకు సంబంధించి అప్పటికప్పుడే రసీదులను అందజేయాల్సివుంది. అయితే ఆగస్టు 21వ తేదీ ప్రముఖ స్వామి నారాయణి అమ్మన్ అందించిన భారీ కానుక బంగారు విభూది పట్టీకి ఎటువంటి రసీదు ఇవ్వకుండా ఆలయ అర్చకుడు తన వద్ద వుంచుకొన్నాడు. నెల రోజులైనా తమ కానుకలకు రసీదు ఇవ్వకపోవడంతో వేలూరు శ్రీపురం బంగారుగుడి నిర్వాహకులు దీనిపై ఆరా తీశారు. దీంతో అప్పటికప్పుడు ఆలయ అధికారులు ఈ విభూది పట్టీ ఎక్కడ వుందనే విషయంపై అర్చకులను ప్రశ్నించడంతో విభూది పట్టీని తన వద్ద వుంచుకొన్న అర్చకుడు ఆలయ అధికారులకు అప్పగించాడు. దీంతో సెప్టెంబర్ 21వ తేదీ బంగారు విభూది పట్టీకి సంబంధించి ఆలయ అధికారులు రసీదు అందజేశారు. ఈ విషయంను మీడియాకు తెలియకుండా ఆలయ అధికారులు సైతం గోప్యంగా వుంచారు. ఎట్టకేలకు గత నాలుగు రోజుల క్రితం ఈ విషయం బయటికి పొక్కడంతో కాణిపాకం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను పత్రికా విలేకరులు విభూది పట్టీ మాయం ఘటనను ఆయన దృష్టికి తీసుకువచ్చి వివరణ కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ కానుకకు సంబంధించి రసీదు ఇవ్వడానికి ఎందుకు ఆలస్యం అయ్యిందనే విషయంపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకొంటామన్నారు. బాధ్యులపై తీసుకున్న చర్యలను మీడియాకు వెల్లడిస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం ఆలయంలో స్వామి వారి ప్రత్యేక అభిషేకం టిక్కెట్టు ధరలను రూ.700 నుండి రూ.5 వేలకు పెంచడానికి ప్రజాఅభిప్రాయ సేకరణ పేరిట నోటీసులు విడుదల చేసిన ఆలయ ఇఓను వెంటనే బదిలీ చేసి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆలయంలో ఆర్జిత సేవా టిక్కెట్టు ధరలను మంత్రి, కమీషనర్ అనుమతి లేకుండా పెంచరాదని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అలాగే అన్నదాన భవన్‌లో భక్తులకు ఆకుల్లో అన్నప్రసాద వితరణ చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ రోజు నుండి ఈ కార్యక్రమం అమలులోకి రావాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే స్వామి వారికి సంబంధించిన ఆస్తులు, సొత్తులు వంటి వాటిని స్వామి వారికే చెందాలనేది తన అభిప్రాయమని ఆ మేరకే చర్యలు వుంటాయని మంత్రి సత్యనారాయణ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు ఎంఎస్ బాబు, ఆరణి శ్రీనివాసులు, ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఓ రాణాప్రతాప్‌పాల్గొన్నారు.

# రాయలసీమ ఆత్మగౌరవ ప్రదర్శన కాదు.. రాజకీయ ప్రదర్శన

### - ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి నేతలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** నేడు నగరంలో స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో జరిగే రాయలసీమ ఆత్మగౌరవ మహా ప్రదర్శన కేవలం రాజకీయ ప్రదర్శన తప్ప ఇందులో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు జి.భానుప్రకాష్‌రెడ్డి,సామంచి శ్రీనివాస్‌లు స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు బిజెపి జిల్లా కార్యదర్శి వరప్రసాద్,లీగల్ సెల్ కన్వీనర్ అజయ్‌కుమార్‌లతో కలిసి మాట్లాడుతూ తిరుపతిలో జరగబోయేది రాయలసీమ ఆత్మగౌరవ ప్రదర్శన కాదని రాయలసీమకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన నయవంచన ప్రదర్శన అని మండిపడ్డారు.ఎన్నిలకు ముందు అమరావతే ఏకైక రాజధాని అని ప్రజలను నమ్మించి గద్దెనెక్కి అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానులంటూ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.ఈ మూడున్నరేళ్లలో రాయల సీమలో ఎన్ని ప్రాజెక్టులను పూర్తి చేశారు?వాటికి మీరు విదిల్చిన నిధులెంత అని ప్రశ్నించారు.2019లో కడప స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన చేసి మూడున్నరేళ్లు దాటినా ఎందుకు దానిని పూర్తి చేయలేకపోయారన్నారు.కృష్ణా యాజమాన్య బోర్డును రాయలసీమకు రానీయకుండా విశాఖకు ఎందుకు తరలించారో చెప్పాలన్నారు.రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు గతంలో రాష్ట్రాన్ని పాలించారు.ఇక్కడ ఏం అభివృద్ధి జరిగింది?వారి కోవలోనే నేడు జగన్ పాలన సాగుతోంది.సకాలంలో కాలువల నిర్మాణం చేసి ఉంటే 6 నుండి 7 టిఎంసిల వరదనీరు సముద్రం పాలయ్యేవా,వేల ఎకరాల భూములు ఎండిపోయేవా అని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వనందునే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు నిలిచిపోవడం వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం చేసే ర్యాలీలు,సభలకు ప్రజలను బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి రప్పించుకుంటున్నారు తప్ప ప్రజలు స్వచ్ఛందంగా రావడానికి ఇష్టపడటంలేదన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులకు సాగు,తాగునీరు అందించాలని ఏమాత్రం సోయిలేదని అన్నారు. అమరావతిలో ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ, అమరావతిని కమ్మరావతి అని గేలి చేస్తూ, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ధ్వజమెత్తారు.



# పేద,మధ్యతరగతి ప్రజలకు అండగా సిఎం జగన్

**చిలకలూరిపేట, అక్టోబరు28, ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా సియం జగన్ ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని 26వ వార్డులో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాల బుక్‌లెట్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు ఈ రోజున సంతోషంగా ఉన్నారంటే దానికి కారణం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలేనని అన్నారు. సంక్షేమ పథకాల లబ్దిని నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో వేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా సియం జగనన్న పనిచేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, 26,27 వార్డు కౌన్సిలర్లు చెంబేటి పార్వతి, అన్నపరెడ్డి శ్రీలక్ష్మీ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు భక్షుమేస్రి_త్, వైయస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, బండారు కోటేశ్వరమ్మ, గుంజి పద్మావతి, తన్నీరు కోటేశ్వరరావు, కుంచాల ఎడుకొండలు, కుంచాల ఆంజనేయులు, అన్నపరెడ్డి వాసు, చల్లా శ్రీను, గుంజి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



26వ వార్డులో గడప గడప కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# జడ్పీ పాఠశాలలో నూతన ల్యాబ్ ప్రారంభం

**నాదెండ్ల, అక్టోబరు28, ప్రభాతవార_త్:** మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లాపరిషత్ హైస్కూల్‌నందు అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను శుక్రవారం చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం విధ్యార్ధులకు అందుబాటులో ఉండాలనే ఉదే_ద్శ్యంతో రూ12 లక్షల వ్యయంతో ప్రభుత్వం ఈ ల్యాబ్‌ను విధ్యార్ధులకు ఏర్పాటుచేసిందని, విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, ఆర్జెడి సుబ్బారావు, విద్యాకమిటి ఛైర్మన్ సూరా శంకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి సత యనారాయణ పాల్గ్గొన్నారు.



# సచివాలయంలో తహశీల్దార్ సుజాత ఆకస్మిక తనిఖీ

**చిలకలూరిపేట, అక్టోబరు28, ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న సచివాలయంను చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత శుక్రవారం ఆకసి_ృకంగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగా మురికిపూడి-1 సచివాలయంలో అన్ని రికార్డులను ఆమె పరిశీలించారు. సకాలంలో వచ్చిన ఆరి_జ్జలను విచారణచేసి కార్యాలయానికి అందచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్నాడుజిల్లా గౌడసంఘం ప్రధాన కార్యదర్శిగా నాయుడు శ్రీనివాసరావు నియామకం

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు28, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా గౌడ్‌సంఘం ప్రధాన కార్యదర్శిగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాయుడు శ్రీనివాస రావు(వాసు)నియమితు లయ్యారు. శుక్రవారం పట_ణంలోని గౌడసంఘం కళ్యాణమండపంలో పల్నాడు జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ సైదులు. వర్కింగ్ ప్రెసిడెంట్ యరగాని నరసింహరావుల ఆద్వర్యంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో పల్నాడు జిల్లా గౌడ్‌సంఘం ప్రధాన కార్యదర్శిగా నాయుడు శ్రీనివాసరావు నియమితులయ్యారు. అదేవిధంగా జిల్లా గౌడసంఘం న్యాయ సలహదారుగా విశ్రాంత న్యాయమూర్తి కంచర్ల విజయకుమార్, గౌరవ సలహదారునిగా నాయుడు శివకుమార్, ఉప్పలపు మునేశ్వరరావులు, జిల్లా కార్యవర్గసభ్యులుగా దేవరకొండ పుల్లారావు, జిల్లా గౌడ్ యూత్ కార్యదర్శిగా కె శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్‌గా దేవరకొండ గోపాలకృష్ణ, జిల్లా గౌడ్‌యూత్ కార్యవర్గ సభ్యులుగా బెల్లంకొండ రూపేష్‌కుమార్, తెల్లబాటి మనోహర్‌లను జిల్లా అధ్యక్షులు సైదులు నియమించారు. ఈ కార్యక్రమంలో వుప్పాల భాస్కరరావు, వేములకొండ వీరాస్వామి, గుడిపల్లి నాగభూషణం, మేకపోతుల వెంకటేశ్వర్లు, వేములకొండ వెంకటేశ్వర్లు, పేరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.



# విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**నాదెండ్ల, అక్టోబరు28, ప్రభాతవార్త:** ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కనపర్రు గ్రామంలో ఉన్న నైస్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 170మంది విధ్యార్ధులకు రక్తహీనత, మరియు దంతవైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా



మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ గట్టు రంగారావు, డాక్టర్ లావు ఆరుణ, డాక్_టర్ పేర్ని కృష్ణమోహన్‌లు మానసిన వికాసం, రక్తహీనత, ఋతుస్రావం, దంత సంరక్షణ గురించి విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు యన్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ విధ్యార్దులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యులు చెప్పినట్లుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం డాక్_టర్ రెడ్డి ల్యాబ్స్ వారి సహకారంతో విద్యార్ధులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి జయలక్ష్మీ, ఫాస్ట్ ప్రెసిడెంట్ గట్టు సరోజని, నైస్ స్కూల్ డైరక్టర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లిఖార్జున ఖర్గేకు గడ్డం పాల్ విజయకుమార్ అభినందన

**చిలకలూరిపేట, అక్టోబరు28, ప్రభాతవార్త:** సామాజిక కార్యకర్త గడ్డం పాల్ విజయకుమార్ శుక్రవారం ఎఐసిసి నూతన అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 52 సంవత్సరాల తరువాత దళిత వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖర్గే ఎఐసిసి నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కావటం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా ఎఐసిసి కార్యదర్శి శ్రీ మెయ్యప్పను, శ్రీ క్రిష్టాఫర్ తిలక్, జిల్లా అధ్యక్షురాలు తార తదితరులను కలిసి బొకె అందించి అభినందనలు తెలిపారు.



# అయ్యప్పస్వామి ఆలయ నూతన అధ్యక్షునిగా వెల్లంపల్లి రవిశంకర్

**చిలకలూరిపేట, అక్టోబరు28, ప్రభాతవార్త:**

మండలంలోని చిన పసుమర్రు గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవస్ధానానికి నూతన అధ్యక్షుడిగా వీ.జె.యల్ పెరల్స్ అధినేత వెల్లంపల్లి రవిశంకర్ ఎన్నికయ్యారు. శుక్రవారం దేవాలయంలో జరిగిన కమిటి సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా రవిశంకర్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న బింగి రామ్మూర్తిని గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటి సభ్యులు పాల్గొని రవిశంకర్‌ను అభినందించారు.

# నేడు పేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు28, ప్రభాతవార్త:** పట్టణంలో టౌన్1 పరిధిలో ఉన్న విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా పట్టణంలోని యంవి నారాయణపురం, స్పెన్సర్స్ షాపింగ్‌మాల్ రోడ్, కృష్ణ మహల్‌రోడ్, గుర్రాలచావిడి, రూరల్ పోలీస్ స్టేషన్‌రోడ్, కొల్లా రామారావు హస్పటల్ రోడ్, సూర్యటీ స్టాల్ రోడ్ ఈ ప్రాంతాలలో ఉదయం 10గంటలనుండి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని డిఇఇ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు.

# మిర్చి తోటలల్లో అకస్మిక తనిఖీ

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ పరిధిలోని మిర్చి తోటలను శుక్రవారం రాష్ట్ర ఉద్యానవన శాఖా కమీషనర్ ఎస్ఎస్ శ్రీధర్ అకస్మిక తనిఖీ నిర్వహించారు. మిర్చి పంటల ప్రాంతములో నిర్వహిస్తున్న ఈ క్రాపు, ఈ కేవైసీ మొదలగు పనులను పరిశీలించారు. ఐటీసీ మరియు ఉద్యానవన శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ తోటబడి కార్యక్రమాన్ని పరిశీలించి తగుసూచనలు సలహాలు అందజేశారు. రాబోయే రోజులలో మిర్చి పంటకు నల్ల తామర తెగులు రాకుండా నివారించేందుకు ఉద్యానవన శాఖ అధ్వర్యంలో ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం యడ్లపాడులో నిర్వహిస్తున్నస్పైసెస్ పార్కును నిశితంగా పరిశీలించి అక్కడ అటోమేటిక్ మిషన్ల ద్వారా పసుపు మరియు మెంతాల్ పొడి ప్యాకింగ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన పల్నాడు జిల్లాలో ఉద్యానవన శాఖ పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉద్యానవన శాఖా అధికారి జాన్ బెన్నీ, ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పొన్నపల్లిలో ప్రత్యేక ఆధార్ క్యాంప్

**చెరుకుపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజల కోసం పొన్నపల్లిలో ఈనెల 29న ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ బి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ, వాలంటీర్లు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేసుకునే అవకాశం, మార్పుల కోసం, అప్డేట్ కోసం, అడ్రస్ మార్పు, వయస్సు మార్పు కోసం, పేర్లు మార్పుకోరే వారు, చిన్నపిల్లలకు కొత్త ఆధార్‌కార్డు కొరకు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లో చేస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ప్రతి ఒక్క కార్యకర్త విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**చెరుకుపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెదెపా కార్యకర్తలు, నాయకులు రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఐకమత్యంగా పని చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని గూడవల్లి, రాజవోలు గ్రామాల తెదేపా కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఐక్యంగా పోరాడదామని చెప్పారు. కార్యక్రమంలో జివి నాగేశ్వరరావు, మండలపార్టీ నాయకులు రాష్ట్ర బిసి సంఘాల ఉపాధ్యక్షుడు దివి రాంబాబు, ఎంఆర్‌కె మూర్తి, పూషడపు కుమారస్వామి, సుబ్బారావు, మాజీ జడ్‌పిటిసి పిట్టు శ్రీనివాసరెడ్డి, ఉప్పాల సాంబశివరావు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాలలో వైఎస్సార్ హెల్త్ క్లిన్‌క్యాంపులు

**కొల్లూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త:** వైఎస్సార్ హెల్త్ క్లినిక్ క్యాంపులో ప్రజలకు పరీక్షలు చేసి మందులు అందిస్తున్నామని డాక్టర్లు ఎన్ కృపాసుమతి, ఎస్‌కె జాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కిష్కింద పాలెం గ్రామంలో వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ ను సర్పంచ్ గుంటూరు నీలాంబరం, ఎంపిటిసి ఆనంద్ కిషోర్, తోకలవారిపాలెం సర్పంచ్ తురిమెళ్ళ కృష్ణమోహన్‌లు ప్రారంభించారు. గ్రామంఆలో అందరికి బిపి, టిబి, కుష్టు, పొడి దగ్గు, జలుబు, ఆయాసం వంటి దీర్ఘకాల రోగాలకుపరీక్షలు చేసి మందులు అందజేశారు. గర్భిణీలు, బాలింతలు, ఆపరేషన్‌లు చేయించుకున్న క్యాంపుకురాలేని వారికి ఇండ్లకు వెళ్ళి మందులు అందజేశారు. ఈ క్యాంప్‌లో వైద్య సిబ్బంది ఎం ప్రసాదరావు, బుల్లెమ్మ, కేజియా, నళిని, కమలమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ పరిధిలోకి కొత్తగా 809 చికిత్సలు

**తాడేపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఆరోగ్య శ్రీ పరిధిలోకి మరో 809 చికిత్సలను చేరుస్తున్నట్లు సిఎం జగన్ ప్రకటించారు. శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ రివ్యూలో సిఎం జగన్ నూతన చికిత్సలను ఆరోగ్య శ్రీ పథకం క్రింద అమలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తాజాగా పెంచిన చికిత్సలతో ఆరోగ్య శ్రీ పథకం క్రింద 3255 రోగాలకు చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే వైకాపా ప్రభుత్వం అదనంగా 2196 రోగాలను వైద్యచికిత్సలకు అదనంగా చేర్చినట్లు ఆయన తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 1059 రోగాలకు చికిత్సలు అందించేవారని, తమ ప్రభుత్వం 3255కు పెంచినట్లు వివరించారు. వైద్యం ఖర్చు రూ.1000లకుపైగా అయ్యే ప్రతి చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చామన్నారు. చంద్రబాబు 104, 108లపై పెట్టన ఖర్చు 2018-19 నాటికి రూ.1299కోట్లు ప్రస్తుతం ఏడాదికయ్యే ఖర్చు రూ.2894.87కోట్లు ఉందని వివరించారు.

# రైతాంగ వ్యతిరేక విధానాన్ని తిప్పికొట్టాలి

**తాడేపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాన్ని తిప్పికొట్టాలని ఆం ధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య పిలుపునిచ్చారు. వడ్డేశ్వరం సుందరయ్య స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని దేశ వ్యాప్తంగా తీసుకురావాలని, రైతాంగ సమస్యలపై నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రైతు సోదరులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




# స్మశానవాటికలను శుభ్రపరచాలి

**తాడేపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త:** సమాధుల పండుగ సందర్భంగా స్మశాణవాటికల్లోని ముళ్ళచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాలని తాడేపల్లి పట్టణ ఎస్‌టి మైనార్టీ జిల్లా నాయకులు బాలసాని అనిల్, సయ్యద్ రసూల్, మేడిపండు, జె అజయ్ తదితరులు కోరారు. ఈ విషయమై తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు, క్రిస్టియన్‌పేట, యానాదుల కాలనీ, నులకపేట, బ్రహ్మానందపురం, డోలాస్‌నగర్‌లలోని క్రైస్తవ స్మశాన వాటికల్లోని ముళ్ళచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచాలన్నారు.

# 30 నుంచి మాలాధారులకు అన్నప్రసాద వితరణ

**నిజాంపట్నం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** స్వామి అయ్యప్ప మాలాధారులకు ఈనెల 30వ తేదీ నుంచి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ గోకర్ణేశ్వరస్వామి దేవస్థాన అర్చకులు చావలి త్రిలోచనశర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. మాలాధారణస్వాములు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# సోషల్ అడిట్ బృందానికి అధికారులు సహకరించండి

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించిన 2020-21 మరియు 2021-22 అర్ధిక సంవత్సరానికి సంబంధించిన సోషల్ అడిట్ బృందానికి మండల స్ధాయి అధికారులు వారికి కావలసిన సహాయ సహకారాలను అందజేయాలని ఎంపీపి పిడతల ఝాన్సీసాగర్ పెర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల స్ధాయి వివిధ శాఖల అధికారులు మరియు సోషల్ అడిట్ బృందం సభ్యుల సమన్వయ సమావేశ కార్యక్రమం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అమె ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో హనుమారెడ్డి, వివిధ శాఖల మండల స్ధాయి అధికారులు, గ్రామ స్ధాయి అధికారులు ు పాల్గొన్నారు.

# కొండవీడు కోట అందాలను తిలకించిన పల్నాడు జిల్లా ఎస్పీ

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చరిత్ర కలిగిన కొండవీడు కోట అందాలను శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి తిలకించారు. రెడ్డి రాజుల వారసత్వ ప్రదర్శన కేంద్రంలోని అ ని ౨ విభాగాలను పరిశీలించారు. కొత్తపాలెంలోని ఘాట్ రోడ్డు మీదుగా కొండపై ఉన్న పురాతన కట్టడాల్ని వీక్షించారు. ఈ సందర్భంగా కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కె శివారెడ్డి కొండవీడు చారిత్రక అంశాలను వివరించి అయా వివరాలతో ఉన్న పుస్తకాన్ని ఎస్పీకి అందించారు. అనంతరం చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని శ్రీ వెన్న ముద్దల బాలకృష్ణున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన వెంట నర్సరావుపేట డీఎస్పీ విజయభాస్కర్, చిలకలూరిపేట రూరల్ సీఐ వై అచ్చియ్య, యడ్లపాడు, నాదెండ్ల ఎస్సైలు పైడి రాంబాబు, భాస్కర్ పాల్గొన్నారు.



# వర్మికంపోస్టు దిగుబడులు పెంపొందించండి : డిపిఓ

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** చెత్తనుండి సంపద కేంద్రాలలో వర్మీకంపోస్టు దిగుబడులు పెంపొందించాలని, అదేవిధంగా పరిసరాలు పరిశ్రుభంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని నర్సరావుపేట డివిజనల్ పంచాయితీ అధికారి విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని అయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంపద కేంద్రాలలో వర్మీకంపోస్టు అధికంగా పెంపొందించాలని, అదేవిధంగా కేంద్రాల పరిసరాలలో వివిధ రకాల ఫలసాయం అందించే మొక్కలను నాటాలన్నారు. పంచాయితీ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు డిపిఓను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఅర్‌డి వరూధిని, పంచాయితీ కార్యదర్శి కె సాంబశివరావు, గ్రామస్తులు సాంబశివరావు పాల్గొన్నారు.



# పురాతన శివాలయాన్ని పున:నిర్మించాలని వినతి

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవర్తా :** మండల పరిధిలోని చరిత్ర కలిగిన కొండవీడు కోట ప్రాంతములో ఉన్న పురాతన శివాలయాన్ని పున:నిరి_ృంచాలని రాష్ట్ర పర్యాటక, పురావస్తు శాఖా మాత్యులు అర్‌కె రోజాని కలసి వినతి పత్రం అందజేయటం జరిగిందని కొండవీడు కోట అభివృద్ధి కమిటి కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ గతంలో శ్రీ లక్ష్మీ నరసింహ మరియు శివాలయాలను పురావస్తు శాఖ వారు పున:నిర్మాణం నిమిత్తం ఊడదీసి పక్కన పెట్టారని, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని పున:నిర్మించారు. అయితే శివాలయం గర్భగుడిలో బౌద్ధ మతానికి సంబంధించిన కొన్ని అనవాళ్లు ఉన్నాయని దేవాలయ పున:నిర్మాణాన్ని అపివేశారని, ఊడదీసిన స_త్ంభాల మీద నంబర్లు వేసి పక్కన పెట్టారన్నారు. ఇది జరిగి సుమారు అయిదు సంవత్సరాలు అవుతుందని, వేసిన నంబర్లు కాస్త చెరిగిపోతున్నాయని, పురావస్తుశాఖ వారు బౌద్దాన్ని అభివృద్ధి చేయకుండా లేదా శివాలయాన్ని నిరి_ృంచకుండా వదిలివేశారన్నారు. దీని కారణంగా అపునాదులు పూడిపోతునా_న్నయని, స్తంభాల మీద వేసిన నంబర్లు చెరిగిపోతున్నాయని, కొంతకాలానికి అ నంబర్లు ఏమీ కనపడకపోతే దేవాలయ నిర్మాణం కష్టతరంగా మారుతుందని తెలపటం జరిగిందన్నారు. కావున శివాలయం ఉన్న చోటనే పున:నిర్మాణం గావించాలని కోరటమైందన్నారు. సంబంధిత విషయంపై మంత్రి స్పందించి పరిశీలించి తగు చర్యలు చేపట్టటం జరుగుతుందని తెలపటం జరిగిందన్నారు.



# ఎలుకల నివారణకు మందులు అందజేత

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో మాగాణి రైతులకు ఎలుకల నివాణకు మందులు అందజేస్తుందని, దీనిని మాగాణి రైతులు వినియోగించుకొని పంటలను కాపాడుకోవాలని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మైదవోలు గ్రామంలో వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన సమావేశంలో అమె పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ శాఖ వారి ఎలుక నిర్మూలన గోడ కరపత్రాలను ఎంపీపీ, మండల ప్రత్యేకాధికారి సూర్యప్రకాష్‌తో కలసి అవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ఎవో సిహెచ్ సరిత వివరిస్తూ ఎలుక నిర్మూలనకు వివిధరకాల సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించటం జరిగిందని, అందులో భాగంగా రసాయనిక పద్దతుల ద్వారా ఎలుకల నివాణకు సంబంధించి బ్రోమోడైలిన్ మందును రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నూరు శాతం రాయితీ పై సరఫరా చేయుచున్నదని తెలిపారు. పి సాగర్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

**యడ్లపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని సెయింట్ అన్స్ పాఠశాలలో మండల పరిధిలోని ప్రాధమిక 3,4,5 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు నాలుగు రోజుల టీచింగ్ ఎట్ రైట్ లెవల్ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమమునకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారి ఎ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ కరోనా మహమ్మారి కారణంగా పాఠశాలలు కొంతకాలం మూతపడటంతో కొంతమంది విద్యార్ధులు తరగతి వారి సామర్ధ్యాలను సాధించడంలో వెనకబడి ఉన్నారని, అటువంటి విద్యార్ధులకు అటలతో, పాటలతో వ్యక్తిగత భోధన చేసి విద్యార్ధుల సామర్ధ్యాలను మెరుగుపరచి వారి తరగతి లక్ష్యాలను సాధించుటకు ఈ శిక్షణ తరగతులు ఉపాయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాల సహాయంతో విద్యార్ధులకు బోదించి వారి సామర్ధ్యాలను మెరుగు పరచవలసినదిగా ఉపాధ్యాయులను కోరటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం శారద, మండల రిసోర్స్ పర్సన్‌లుగా గౌరీనాధ్, ఎస్ శ్రీనివాసరావు, సరిత, పద్మజ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## --తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, అక్టోబరు 28 ప్రభాతవార్త:** రాజకీయాలకు..కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకురావాలన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించి వారి జీవణ ప్రమాణాలను మెరుగుపర్చినట్లు చెప్పారు. హనుమాన్ పాలెంలో పేద ప్రజలకు రూ.4 కోట్ల 48 లక్షల సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్ధార్ నాంచారయ్య, వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి, మండల వైసీపీ కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తుమాటి భీమారాణి, ఏమినేని శ్రీలత, మర్రెడ్డి మాధవి, నాయకులు వంగా సుధాకరరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, మొవ్వా వెంకయ్య, బొమ్ము నాగ వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# టి20 ప్రపంచకప్‌కు వరుణుడి శాపం



GROUP 1

| POS | TEAM | NET RR | POINTS |
|---|---|---|---|
| 1 | NEW ZEALAND | +4.450 | 3 |
| 2 | ENGLAND | +0.239 | 3 |
| 3 | IRELAND | -1.169 | 3 |
| 4 | AUSTRALIA | -1.555 | 3 |
| 5 | SRI LANKA | +0.450 | 2 |
| 6 | AFGHANISTAN | -0.620 | 2 |

## ఒకేరోజు రెండు మ్యాచ్‌ల రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో వర్షం ఆధిపత్యం కొనసాగుతోంది. వరుణుడి ఆటంకంతో దిగ్విజయంగా నాలుగోమ్యాచ్ కూడా మిగిలిపోయింది ఒక్కరోజే రెండు మ్యాచ్‌లు రద్దుచేయించాడు. ఆస్ట్రేలియా ఇంగ్లండ్ జట్ల మ్యాచ్ ఒకటి అయితే ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ జట్లమధ్య జరగాల్సి న మ్యాచ్‌లు వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి. మెల్‌బోర్న్ వేదికగానే జరగాల్సి న ఈరెండు మ్యాచ్‌లు వర్షానికి తోడు నిర్వాహకులు అలసత్వం కారణంగా జరగలేకపోయాయని క్రికెట్ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఈప్రపంచ కప్‌ను వర్షం శాసిస్తోందని, ఇలా వర్షం కారణంగా ఇన్ని మ్యాచ్‌లు రద్దవడం ఇదే తొలిసారని అభిమానులు కామెంట్‌చేస్తున్నారు. ఒక్కగ్రూప్‌వన్‌లోనే మూడు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దవడంతో గందరగోళం నెలకొంది.
ముఖ్యంగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు సెమీస్ అంచుకు చేరుకోలేని పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఐర్లాండ్ వంటి చిన్నదేశాలకు మార్గం సులువయింది. మూడుమ ్యాచ్‌లు రద్దవడంతో గ్రూప్‌వన్‌లో మూడు జట్లు ఏడేసి పాయింట్లతో సూపర్12ను ముగించే అవకాశం ఉంది. దాంతో సెమీస్ చేరేజట్లు మెరుగైన రన్‌రేట్‌సాధించడం కీలకమైంది. ప్రస్తుతం గ్రూప్‌వన్‌లో కివీస్ మూడు పాయింట్లతో టాప్‌లో ఉంటే ఇంగ్లండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ నాలుగు జట్లు ఒక్కో విజయం సాధించడంతోపాటు రద్దయిన మ్యాచ్‌లుకారణంగామరోపాయింట్ సాధించాయి. రెండుపాయింట్లతో శ్రీలంక ఐదోస్థానంలో ఉండగా ఆఫ్ఘన్ రెండుమ్యాచ్‌లు రద్దవడంతో చివరిస్థానంలో ఉంది. వర్షం కారణంగా మూడు మ్యాచ్‌లు రద్దవడం కారణంగా సెమీస్ ఛాన్స్‌లు న్యూజిలాండ్ ఆసీస్‌లకే ఎక్కువ ఉన్నాయి. కివీస్‌కు 61శాతం, ఆసీస్‌కు 37శాతం శ్రీలంకకు 34శాతం ఉంది. కివీస్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో శ్రీలంక, ఇంగ్లండ్, ఐర్లాండ్‌లతో ఆడుతుంది. ఈమూడుజట్లలో ఇంగ్లండ్‌తో కివీస్‌కు గట్టిపోటీ ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో మెరుగైన రన్‌రేట్‌తో రెండు గెలిచినా కివీస్‌కు ఛాన్స్ ఉంటుంది. ఒకటికంటే ఎక్కువ ఓడినా రద్దయినా ఇంటిదారిపడుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంకతో ఆడుతుండగా ఈరెండు మ్యాచ్‌లను భారీ తేడాతో గెలవాల్సి ఉంది. వర్షంకారణంగా కివీస్‌తో మ్యాచ్‌రద్దవడంతో ఆసీస్ అన్యాహ్యంగారేసులోకి వచ్చింది. కీలక ఇంగ్లండ్‌తో ఆడాల్సి న మ్యాచ్ వర్షంతో రద్దయింది. ఇకపై మ్యాచ్‌లు ఐర్లాండ్, ఆఫ్ఘన్‌లతో తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలుసాధిస్తే ఆసీస్‌కు తిరుగుండదు. గ్రూప్‌వన్‌లో సేఫ్‌గా ఉన్న జట్టు కివీస్ అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియాకు ఛాన్స్ ఉంది. ఎలంక అనూహ్య విజయాలుసాధిస్తే రేసులోకి వస్తుంది.



## ఇలాగే ఉంటే సెమీస్‌కు కూడా చేరలేం
### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ నిర్వేదం

**పెర్త్:** టి20 ప్రపంచకసప్ 2022 రసవత్తరంగా సాగుతోంది. మద్యమద్యలో వర్షం అడ్డుపడుతున్నప్పటికీ ఆజోష్ మాత్రం తగ్గట్లేదు. ప్రత్యేకించి చిన్నజట్లు తడాఖా చూపుతున్నాయి. గతంలో ఐర్లాండ్ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించగా ఇప్పుడిక జింబాబ్వే వంతువచ్చింది. టైటిల్ హాట్‌ఫేవరేట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిన పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. ఈ రెండు విజయాలు టి20 ప్రపంచకప్ 2022 దశదిశను మార్చేసాయి. వర్షం కూడా దీనికి తోడు కావడంతో పాయింట్ల పట్టిక తలకిందులైంది. పాకిస్థాన్‌కు జింబాబ్వే ఇచ్చిన షాక్ మామూలుస్థాయిలో లేదు. తేరుకోలేకపోతోంది బాబర్ ఆజమ్‌సేన.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ప్రభావం జట్టుపై తీవ్రంగాపడింది. భారత్ చేతిలో పరాజయాన్ని చవిచూడటం ఒక ఎత్తయితే జింబాబ్వేను గెలవలేకపోవడం మరోఎత్తుగా ఉంది. ఓటమిని జీర్ణించుకోలేకపోతోంది. జట్టు మొత్తాన్ని నిరుత్సాహానికి గురిచేసింది ఈ పరాజయం. ఓటమి మిగిల్చిన నిరాశ ఆవరించింది ఆజట్టుకు డ్రెస్సింగ్‌రూమ్‌లో. ఈస్థితిలో పాక్ తన తదుపరిమ్యాచ్‌ను 30వ తేదీ ఆడుతోంది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆరంభం అవుతుంది. పెర్త్‌స్టేడియంలో నెదర్లాండ్స్‌ను ఢీకొడుతోంది. టి20 ప్రపంచకప్‌లో తనజట్టు ప్రస్థానంపై బాబర్ మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌కు వెళ్లలేమని అది కష్టం అని తేల్చిచెప్పేసాడు. నిజాయితీగా ఒప్పుకుంటున్నట్లు తెలిపాడు. సెమీస్ చేరే అవకాశాలు లేవన్నాడు. టోర్నమెంట్‌లో ముందడుగు వేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి ఉందని దానికోసం కష్టపడుతున్నామని వరుస ఓటములు తమను నిరాశకు గురిచేశాయనే విషయం అంగీకరిస్తున్నట్లు బాబర్ చెప్పాడు.

## చీటింగ్ చేసినా గెలవలేకపోయిన పాక్




**మెల్‌బోర్న్:** భారత్‌తోజరిగిన ఉత్కంఠపోరులో చివరి బంతికి ఓడిన పాకిస్థాన్ జింబాబ్వేపైనా చివరి బంతికి ఓటమి పాలయింది. తొలిమ్యాచ్‌లో టార్గెట్‌ను కాపాడుకోలేకపోయిన పాక్ రెండోమ్యాచ్‌లో లక్ష్యాన్ని ఛేదించడంలో తడబడింది. జింబాబ్వేపై ఆరుబంతుల్లో పాక్ విజయానికి 11 పరుగులు అవసరం కాగా తొలి బంతికి మూడు రెండో బంతికి నాలుగు మూడో బంతికి ఒకపరుగు వచ్చాయి. మూడు బంతుల్లో 3 పరుగులుచేస్తే పాక్‌దే విజయం. నాలుగో బంతి డాట్‌బాల్‌కావడంతో ఐదో బంతికి మిడాఫ్ మీదుగా భారీ షాట్ ఆడేందుకుయత్నించి నవాజ్ క్యాచౌట్ అయ్యాడు. ఒత్తిడికి లోనయిన పాక్ చివరి బంతి విజయానికి మూడు పరుగులు అవసరం అయ్యాయి. ఎలాగైనా రెండుపరుగులుతీసి మ్యాచ్‌ను టైగా ముగించాలని పాక్ బ్యాటర్లు భావించారు. షాహీద్ అఫ్రదీకి బౌలర్ బంతిని వేయడానికిముందే నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న మహ్మద్ వసీం జూనియర్ క్రీజ్‌వదిలి రెండుగజాల దూరం ముందుకువెళ్లాడు. షాహీన్ షాట్ ఆడగానే వసీం వేగంగాపరుగుపూర్తిచేసి మరో రన్‌కోసం వెనుదిరిగాడు. ఫీల్డర్ బంతిని స్ట్రైకర్ ఎండ్‌కు విసరడంతో షాహీన్ రనౌట్ అయ్యాడు. ఒక్కపరుగు తేడాతో మ్యాచ్ జింబాబ్వే సొంతం అయింది. గతంలో ఇంగ్లీష్ బ్యాటర్‌ను భారత క్రికెటర్ దీప్తిశర్మ మన్కడింగ్‌ద్వారా రనౌట్‌చేస్తే పాక్‌మాజీలు అభిమానులు ఆమెను తప్పుపట్టారు. ఇపుడు మాత్రం విజయం కోసం పాక్‌బ్యాటర్‌క్రీజ్‌వదిలి ముందుకు వెళ్లినా ఎవరూ నోరుమెదపడంలేదు. అదే మన అశ్విన్‌చేసి ఉంటే ఎన్ని విమర్శలు చేసేవారో చెప్పలేమని భారతఫాన్స్ ధ్వజమెత్తుతున్నారు.




## పాక్ బ్యాడ్ కెప్టెన్ బాబర్
### షోయబ్ అక్తర్ ధ్వజం

**మెల్‌బోర్న్:** జింబాబ్వేచేతిలో ఒకే ఒక్క పరుగుతేడాతో ఓటమి చవిచూసిన పాక్‌జట్టుపై ఆదేశ అభిమానులు మాజీ క్రికెటర్లు ధ్వజమెత్తుతున్నారు. కెప్టెన్ బాబర్‌ఆజమ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. బాబర్ తీరు వల్లేతమ జట్టు ఓడిందని ఆరోపిస్తున్నారు. జింబాబ్వే చేతిలో ఓటమి తనను తీవ్రంగా బాధించిందన్నాడు. పాకిస్థాన్ సెమీస్ చేరే అవకాశాలు మూసుకుపోయాయయని అక్తర్ అభిప్రాయపడ్డాడు. జట్టులో యావరేజ్ ఆటగాళ్లు ఉన్నందువల్లే ఇలాంటి ఫలితం వచ్చిందన్నాడు. అలాంటి వాళ్లను పక్కనపెట్టాలని తాను రెండునెలలముందే సూచించినప్పటికీ మేనేజ్‌మెంట్ వినిపించుకోలేదన్నాడు. పాకిస్థాన్‌కు ఓ బ్యాడ్‌కెప్టెన్ ఉన్నాడు. ఆతడి సారథ్యంలో నిలకడగా విజయాలు సాధించలేమని అక్తర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. ఫకర్‌జమాన్‌లాంటి ఆటగాడిని ఓపెనర్‌గా రానీయకుండా బాబర్ పక్కనపెట్టాడని అక్తర్ ఆరోపించాడు. నవాజ్‌చివరిబౌలింగ్ వేసిన మూడు మ్యాచ్‌ల్లోను పాక్ ఓడిందని అక్తర్ గుర్తుచేసాడు.

## రెండుదేశాల జట్లలో ఆడిన రిప్పన్ రికార్డ్

**మెల్‌బోర్న్:** న్యూజిలాండ్‌క్రికెటర్ మైకేల్ రిప్పన్ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. రెండుదేశాలు అంటే న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన తొలి క్రికెటర్‌గా రికార్డుల కెక్కాడు. మైకెల్ రిప్పన్ దక్షిణాఫ్రికాలోజన్మించాడు. చిన్నతనంలోనే కటుంబం నెదర్లాండ్స్‌కు వలసవెళ్లింది. ఇక రిప్పన్ నెదర్లాండ్స్‌లోక్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. 2012లో తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడిన మైకెల్‌రిప్పన్ 2013లో నెదర్లాండ్స్‌తరపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. డచ్ జట్టుతరపున తొమ్మిది వన్డేలు, 18 టి20 మ్యాచ్‌ల్లోప్రాతినిధ్యం వహించాడు. అయితే ఇటీవలే కుటుంబంతో న్యూజిలాండ్‌లో స్థిరపడిన మైకెల్ రిప్పన్ స్కాట్లాండ్‌తో మ్యాచ్ సందర్భంగా కివీస్ తరపున డెబ్యూమ్యాచ్ ఆడాడు.

## జింబాబ్వే వికెట్ల కింగ్ సికిందర్ రజా



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే ఎవరూ ఊహించని టాలెంట్‌చూపిస్తోంది. క్వాలిఫయర్ మ్యాచ్‌ల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్‌లపై గెలిచి సూపర్12కు అర్హత సాధించిన జింబాబ్వే పెద్దజట్లకు షాకిచ్చే ఆటతీరు కనబరుస్తోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా పాకిస్థాన్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపొంది సంచలనం సృష్టించింది. జింబాబ్వే విజయాల్లో కీలకపాత్ర ఆజట్టు స్పిన్ ఆల్‌రౌండర్ సికందర్‌రజాది. టి20 ప్రపంచకప్‌లో జింబాబ్వే గెలిచిన మూడు మ్యాచ్‌ల్లో సికందర్ రజానే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో 48బంతుల్లో 82 పరుగులుచేసిన సికందర్ జింబాబ్వే 174/7 చేయడంలో కీలకపాత్రపోసించాడు. ఆమ్యాచ్‌లో మూడు ఓవర్లు బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చిన రజా ఒక వికెట్ తీసాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినప్పటికీ రజా మూడు వికెట్లు తీసాడు. బ్యాటర్లు వైఫల్యంతో మ్యాచ్‌చేజారింది. స్కాట్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో నాలుగుఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసిన రజా బ్యాటింగ్‌లోనూ అదరగొట్టాడు. 23 బంతుల్లో 40 పరుగులుచేసి జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. రజా దూకుడుగా ఆడటంతో 133 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే 18.3 ఓవర్లలో ఛేదించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రజా డకౌట్‌కాగా ఆమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ విఫలం అయినా వరుస బంతుల్లో షాదాబ్, హైదర్ ఆలీని పెవిలియన్‌చేర్చిన సికిందర్ మరుసటి ఓవర్‌లో తొలిబంతికి షాన్‌మసూద్‌ను ఔట్‌చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

# మారుతి సుజుకి నికర లాభం రూ.2,062 కోట్లు

**ముంబై, అక్టోబరు 28:** భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి బంపర్ లాభాలను సాధించింది. ఈ యేడాది రెండవ త్రైమాసికంలో నికర లాభం నాలుగు రెట్లు పెరిగి రూ.2,062 కోట్లకు చేరుకుంది. రూ.1,935 కోట్ల అంచనాలను అధిగమించింది. త్రైమాసికంలో ఆదాయం దాదాపు 46శాతం పెరిగి రూ.29,931 కోట్లకు చేరుకుంది. అనుకున్న అంచనాల కంటే రూ.29,558 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. త్రైమాసికంలో మొత్తం అమ్మకాల పరిమాణం మునుపటి సంవత్సరం కంటే 36శాతం ఎక్కువగా ఉంది. అంటే నికరంగా 5,17,395 యూనిట్లు పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచన కంటే ముందు ఆదాయాలు మూడు రెట్లు పెరిగి 2,770 కోట్ల రూపాయలకు చేరుకోవడంతో కార్యాచరణ పనితీరు పూర్తిగా మెరుగుపడింది. అయితే ఈ యేడాది సమీక్షిస్తున్న త్రైమాసికంలో




ఆపరేటింగ్ మార్జిన్ 509 బేసిస్ పాయింట్లు 9.25 శాతానికి పెరిగింది. త్రైమాసికంలో కంపెనీ నిర్వహణ పనితీరులో కూడా మంచి మెరుగుదల కనిపించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ మార్జిన్లు మంచి జంప్‌ను నమోదు చేశాయి. త్రైమా సిక ఫలితాల తర్వాత స్టాక్‌లో కూడా కొనుగోళ్లు కనిపించాయి. చివరి గంట ట్రేడింగ్‌లో ఈ షేరు 3శాతానికి పైగా పెరిగింది. అమ్మకాల శాతం ప్రకారం ముడిసరుకు ధర సంవత్సరానికి 390 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇతర ఖర్చులు 190 బిపిఎస్ తగ్గాయని కంపెనీ తెలిపింది. మెరుగైన వినియోగం, లాభదాయకత మెరుగుపడిన డిమాండ్ కారణంగా పెరిగిన విక్రయాలతో మంచి లాభాలను అందుకున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్ర వారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,746.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివ రికి 203.01 పాయింట్లు పెరిగి 59,959.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 49.85 పాయింట్లు లాభపడి 17,786.80 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్ర బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తుపై సానుకూల వృద్ధి అంచనాల నేపథ్యంలో నారాయణ హృదయాలను




షేరు ఇంట్రాడేలో 9శాతానికి పైగా పెరిగింది. చివరకు 4.77 శాతం లాభపడి 766 రూపాయల వద్ద నిలిచింది. ఇన్ఫీబీమ్‌కు పేమెంట్స్ లైసెన్స్ ఇవ్వడానికి ఆర్‌బిఐ అంగీకరించింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 19.72 శాతం పెరిగి 17.30 రూపాయలకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన టాటా కెమికల్స్ షేరు 4.73 శాతం క్షీణించి 1,132 రూపాయల వద్ద స్థిరపడింది.

## నిరాశపరచిన అమెజాన్ ఫలితాలు

**ముంబై, అక్టోబరు 28:** అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. అలాగే నాలుగో త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని అంచనా వేసింది. దీంతో మార్కెట్ అనంతర ట్రేడింగ్‌లో ఆ కంపెనీ షేరు విలువ 13 శాతం మేర పడింది. ఈ క్రమంలో నియామకాలను కూడా తగ్గించుకోవాలని ఆ కంపెనీ చూస్తోంది. అమ్మకాల్లో క్షీణత, మాంద్యం భయాల




నేపథ్యంలో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా సంస్థలు నియామకాలను తగ్గించుకుంటామని ప్రకటించడం విశేషం. మూడ త్రైమాసిక ఫలితాల్లో అమెజాన్ 127.10 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ప్రకటించింది. ఆదాయం 19శాతం వృద్ధిని నమోదు చేసినప్పటికీ, వాల్‌స్ట్రీట్ అంచనాలు అందుకోలేకపోయింది. దీనికి తోడు నాలుగవ త్రైమాసికంలో రెవెన్యూ 140 బిలియన్ డాలర్ల నుంచి 148 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని కంపెనీ అంచనా వేసింది. అనలిస్టుల 155.15 బిలియన్ డాలర్లు అంచనాలకు ఇది దూరంగా ఉండడం నిరాశపరిచింది. దీంతో షేరు విలువ కుంగింది. ఈ క్రమంలోనే కొన్ని వ్యాపారాల్లో నియామకాలను నిలిపివేయాలని అమెజాన్ నిర్ణయించింది. మూడు త్రైమాసికంలో మధ్యస్థాయి అమ్మకాలు నమోదు కావడం, విదేశీ కరెన్సీ ద్వారా ఎదురవుతున్న సవాళ్లు నాలుగో త్రైమాసికంపై ప్రభావం చూపనున్నాయని అమెజాన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రెయిన్ ఒల్సావ్స్కీ చెప్పారు.

# వాణిజ్యం

## ట్విట్టర్ మాజీ సిఇఒకు రూ.3.37 లక్షల కోట్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రపంచ బిలియనీర్, ఎలాన్ మస్క్ మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్నారు. అయితే ఈ డీల్‌ను పూర్తి చేసిన వెంటనే కీలక ఎగ్జిక్యూటివ్ లపై వేటు వేయడం సంచలనం సృష్టించింది. 44 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3.37 లక్షల కోట్లు టేకోవర్ డీల్ తర్వాత ట్విట్టర్ మాజీ సిఇఒ పరాగ్ అగర్వాల్, సిఎఫ్‌వో నెడ్ సెగల్, చీఫ్ లీగల్ ఆఫీసర్ విజయ గద్దె తొలగింపు తర్వాత భారీ మొత్తం అందుకోబోతున్నారు. ముఖ్యంగా భారత సంతతికి చెందిన పరాగ్ అగర్వాల్‌కు సుమారు 42 మిలియన్ డాలర్ల అత్యధిక చెల్లింపును అందుకోబోతోన్నారు. మొత్తంగా తొలగించిన టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 88 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఐఐటి బాంబే, స్టాన్‌ఫోర్డ్ పూర్వ విద్యార్థి పరాగ్ అగర్వాల్ 2011లో ట్విట్టర్‌లో చేరారు. 2017 నుంచి ట్విట్టర్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసరుగా ఉన్న ఆయనకు గత యేడాది నవంబర్‌లో సిఇఒ నియమించింది కంపెనీ. 2021 నాటికి పరాగ్ మొత్తం పరిహారం 30.4 మిలియన్ డాలర్లు. కాగా ట్విట్టం స్వాధీనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ట్విట్టర్ సిబ్బందిలో 75శాతం లేదా 5,600 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గతంలో నివేదికలు పేర్కొన్నాయి. ట్విట్టర్ పునర్వ్యవస్థీకరణతో పాటు, ఉద్యోగులపై వేటు తప్పదనే అంచనాలొచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని ఇటీవల ట్విట్టర్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మస్క్ ట్విట్టర్ ఉద్యోగులతో హామీ ఇచ్చారు. అయితే మస్క్ టేకోవర్, కీలక ఉద్యోగులపై వేటు తర్వాత ఉద్యోగులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు.



## 65% మెటా షేర్ల పతనం

**వాషింగ్టన్, అక్టోబరు 29:** సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. కంపెనీ వరుసగా రెండో త్రైమాసికంలోనూ తక్కువ ఆదాయాలను నమోదు చేయడంతో కంపెనీకి కష్టాలు మరింత పెరిగాయి. పైగా కంపెనీ ఆదాయం గతంతో పోలిస్తే 4 శాతం మేర తగ్గింది. ప్రస్తుతం ఇది 27.71 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో మెటా షేర్లు వాల్‌స్ట్రీట్‌లో భారీగా పతనం అవుతున్నాయి. ఒక్కరోజే మెటా షేర్ ఏకంగా 25 శాతం పతనమైంది. దీంతో ఈ యేడాది కంపెనీ షేర్లు ఏకంగా 65 శాతం వరకు పతనం అయ్యాయి. కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా ఆవిరై 67 బిలియన్ డాలర్లకుపైగా విలువ హరించుకుపోయింది. ఈ క్రమంలో మెటావర్స్‌పై కంపెనీ వృథా ఖర్చు చేస్తోందంటూ ఆల్టిమీటర్ కేపిటల్ సిఇఒ బ్రాడ్ గర్ట్నెర్ మార్క్ జుకర్‌బర్గ్‌కు లేఖ రాశారు. దేశంలోని ప్రఖ్యాత ప్రైవేట్ రంగం బ్యాంకు కోటక్ మహీంద్రా హెడ్ ఉదయ్ కోటక్ ఫేస్ బుక్‌పై తొలిసారిగా ట్విట్టర్‌లో స్పందించారు. కేవలం ఒక్కరోజు షేర్లు 25శాతం పతనమయ్యాయని, అమెజాన్ షేర్లు కూడా ఇదే దారిలో పయనిస్తాయన్నారు.



## ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం స్పందించింది. యజమానులు ఎవరైనా సరే, దేశ చట్టాలను అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది. యజమానులతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమ సంస్థలు అనుసరించాల్సిన నిబంధనలు, చట్టాలు అలాగే కొనసాగుతాయి అని ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించినట్లు తెలిసింది. అలాగే ట్విట్టర్‌లో నిషేధం ఎదుర్కొంటోన్న వారి గురించి ప్రభుత్వం ఏం ఆలోచిస్తుందని అడగ్గా, మంత్రి పరోక్షంగా స్పందించారు. కొన్ని నెలల సంప్రదింపులు తర్వాత అతిత్వరలో సవరణ చేసిన కొత్త ఐటి నిబంధనలు విడుదల కానున్నాయని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ వార్తలను ప్రసారం చేసేలా ఉన్న కొన్ని కంటెంట్లను, ఖాతాలను సామాజిక మాధ్యమం నుంచి తొలగించాలని ట్విట్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ రెండేళ్లలో పలుమార్లు ఆదేశించింది. అయితే వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమం అంగీకరించడం లేదని కేంద్రం ఆరోపిస్తోంది. ఇది ప్రభుత్వం, సామాజిక మాధ్యమ సంస్థ మధ్య విభేదాలకు దారితీసింది. కాగా వివిధ పరిణామాల మధ్య ఎట్టకేలకు ఆ సంస్థ కొనుగోలు ప్రక్రియను మస్క్ పూర్తి చేశారు.



## సెంచరీ టెక్స్‌టైల్స్ నికర లాభం రూ.70కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ సెంచరీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 59శాతం పెరిగి రూ.70కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో కేవలం 44 కోట్ల రూపాయలు ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా 1,034 కోట్ల రూపాయలు నుంచి 1,242 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే మొత్తం వ్యయాలు 972 కోట్ల రూపాయల నుంచి రూ.1125 కోట్లకు చేరాయి. కంపెనీ టెక్స్‌టైల్స్, పల్ప్, పేపర్, రియాల్టీ బిజినెస్‌లను నిర్వహిస్తున్న విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14